20 పేజీలు సంపుటి 2 సంచిక 3 (16వ సం॥రం ప్రచురణ) (పక్ష పత్రిక) 20 మే '71 50 పైసలు

కాగడా

రివాల్వర్ రాణి విడుదలకు నిర్మాత పడ్డ కష్టాలు: కథలు: వినదగిన కొత్త సంగతులు

6 పేజీల జవాబులు...అవీ యివీ:



ఆ కళ్ళల్లోనే వుంది గమ్మత్తంతా! కార్లూ బంగళాలూ మరో దశాబ్దంపాటు రగలగల వెలుగూ అన్నీ కనిపిస్తాయి వాటిలో. పి. ఎన్. ఆర్. వారి "రౌడీలకు రౌడీలు"లో విజయలలిత!

THE LARGEST CIRCULATED TELUGU FILM FORTNIGHTLY

20 పేజీలు సంపుటి 2 సంచిక 3 (16వ సం॥రం ప్రచురణ) (పక్ష పత్రిక) 20 మే '71 50 పైసలు

కాగడా

రివాల్వర్ రాణి విడుదలకు
నిర్మాత పడ్డ కష్టాలు: కథలు:
వినదగిన కొత్త సంగతులు
6 పేజీల జవాబులు...అవీ యివీ:



ఆ కళ్ళల్లోనే వుంది గమ్మత్తంతా! కార్లూ బంగళాలూ మరో దశాబ్దంపాటు రగలగల వెలుగూ అన్నీ కనిపిస్తాయి వాటిలో. పి. ఎన్. ఆర్. వారి "రౌడీలకు రౌడీలు"లో విజయలలిత!

THE LARGEST CIRCULATED TELUGU FILM FORTNIGHTLY

రివ్యూ

ఈనాటి కొత్త పిల్లల కన్న అంజలి ఎంతో మెరుగు: మాధవీ వారి "సుపుత్రుడు"



విడదీసిన పనస తొనలా నోరు బాగుంది. ఆ మధ్యలో వేలు ఏమేమిటో గుర్తుకు తెస్తోంది. మనసెటువంటిదో తెలియక పోయినా ఒక్కసారైనా యిలాటిచోట పడకుండా వుండలేడు మగవాడు. ఎవరికో యీ ఎర "రౌడీలకు రౌడీలు" లో తెలుస్తుంది!— జ్యోతిలక్ష్మి!!

ఒకే తరహా కుటుంబ కథా చిత్రాలు చూసి చూసి విసుగు చెందుతున్న ప్రేక్షకులకు 'సుపుత్రుడు' చిత్రం చక్కటి రిలీఫ్. కథలలో వెరైటీ చూపించలేక తీసిన కథలనే కాళ్ళూ చేతులూ మార్చి తీస్తున్న మన నిర్మాతల్లో వైవిధ్యం కోసం ప్రయత్నం చేసే నిర్మాతలు చాలా కొద్దిమంది మాత్రమే వున్నారు. ఈ చిత్ర నిర్మాతలు అలాటి కొద్ది మందిలో ఒకరు.

అసభ్య శృంగారం అనవసరమైన "జ్యోతి లక్ష్మి" మార్కు 'జర్క్' డాన్సులూ వెకిలి హాస్యం లేకుండా ఎక్కడా విసుగు అనిపించకుండా కథ చక చకా నడిచిపోయే ఈ చిత్రానికి శ్రీ తాతినేని రామారావు దర్శకుడు. బిగువైన 'స్క్రీన్ ప్లే' అందించటంలో కూడా తన నేర్పును చూపిన 'ముళ్ళపూడి' కూడా అభినందనీయుడు.

సంఘంలో ఒక స్త్రీకి నిజంగా అన్యాయమంటూ జరిగితే అది ఎప్పటికైనా బయటపడి ఆమె నిర్దోషిత్వాన్ని సౌశీల్యాన్నీ కాలమే ఋజువు చేస్తుంది అన్న నీతిని బోధిస్తుందీ చిత్రం! నిజానికి ఇది 'నీతి' కాదు. సాంఘిక విలువలనూ సమాజంలో స్త్రీకి యివ్వవలసిన స్థానాన్ని గుర్తించటమే. మన సమాజంలో మొదటినుంచీ స్త్రీని పురుషుడు ఎంతగా ఆరాధిస్తున్నాడో అంతగానూ అవమానించడం అనుమానించడం చేస్తున్నాడు. ఇది రెండు విభిన్న దృక్పధాల కలయిక! పరిస్థితుల ప్రాబల్యం వల్ల కావచ్చు, లేదా స్వార్థపు టాలోచనల వల్ల కావచ్చు; సామాన్యంగా మొదట నష్టపోతున్న దీ, అవమానింపబడుతున్నదీ స్త్రీయే. మరి యిలా జీవితంలో మోసపోయిన స్త్రీలకు విముక్తి అనేది ఉంటుందా అంటే ఉండవచ్చు! లేకపోవచ్చు! కాని ఉండాలని అనుకోవడం కనీస మానవతా వాదానికి నిదర్శనం! మంచిని భవిష్యత్తులో అయినా ఆశించడం సాటి మనిషిగా ఉండవలసిన మానవధర్మం!

లక్ష్మి (అంజలి) అనే పల్లెటూరి పిల్లను ధర్మరాజు (జగ్గయ్య) అనే కుర్రవాడు ప్రేమించి చివరకు డబ్బుకు ఆశపడి మరో పిల్లను పెళ్ళి చేసుకోవటమే గాక; లక్ష్మిపై తన స్నేహితుడు నాగభూషణం (రాజనాల) వేసిన ప్లానుతో కులటగా నింద వేస్తాడు. అప్పటికి లక్ష్మి గర్భవతి! ఈ నింద నిజమనుకొని చిన్నప్పటినుంచీ తనను పెంచినవారే తన కళ్ళ ముందే ఉరి పోసుకుని చనిపోవటం చూసి లక్ష్మికి ఏం చెయ్యాలో తోచక గమ్యం లేని పయనం సాగిస్తుంటే డాక్టరు దయానిధి (గుమ్మడి) ఆమెను రక్షించి తన యింట్లో ఆశ్రయం యిస్తాడు. లక్ష్మికి మగబిడ్డ పుడతాడు. అతడే గోపీ (నాగేశ్వరరావు) అయితే లక్ష్మి తను తల్లి ననే విషయాన్ని గోపీకి చెప్పవద్దని డాక్టరు వద్ద మాట తీసుకున్నా దయానిధి తను చనిపోయే ముందు గోపీకి ఈ విషయం వెల్లడి చేస్తాడు. గోపీ నాగభూషణం కుమార్తె మాధవిని (లక్ష్మి) ప్రేమించి పెళ్ళి చేసుకుందామనుకునే తరుణంలో తన తల్లిని అవమానించి కులట అని నింద వేసిన నాగభూషణం కూతురే మాధవి అని తెలుసుకుని నాగభూషణం ధర్మరాజులకు తగిన బుద్ధి చెప్పాలని తన స్నేహితుడు పాపి (పద్మనాభం) మాధవిలతో కలపి ఒక పథకం వేస్తాడు. గోపీ ఎత్తు ఫలించి ధర్మరాజు నాగభూషణంలకు బుద్ధి వస్తుంది. లక్ష్మిని తన భార్యగా పదిమంది పెద్దల ముందూ అంగీకరిస్తాడు ధర్మరాజు. మాధవి గోపీల పెళ్ళి జరుగుతుంది. సంక్షిప్తంగా ఇదీ కథ!

బొల్లిముంత చెరువుఆంజనేయశాస్త్రి గార్లు వ్రాసిన మాటలు మంచి బిగువుగా ఉన్నాయి. ద్వంద్వార్థాల మాటలతో 'ఛీప్' శృంగారాన్ని కావాలని జొప్పించే డైలాగులు మచ్చుకి ఒకటి కూడా లేకపోవడం గమనార్హం! పోతే పాటలే అంత బాగా లేవు! మహదేవన్ సంగీతం అంతంత మాత్రంగానే ఉందీ విషయంలో! మ్యూజిక్‌లో కూడా తగినంత శ్రద్ధ తీసుకుంటే చిత్రం మరింతగా ప్రజాదరణ పొంది ఉండేది. సెల్వరాజ్ ఫోటోగ్రఫీ చక్కగా ఉంది. ముఖ్యంగా ఔట్‌డోర్ లొకేషన్సులో.

చిత్రానికి అంజలిపాత్ర జీవం. మళ్ళీ చాలాకాలానికి (రంగుల రాట్నం తరవాత) ఆవిడ నటన యింతగా చూసే అవకాశం కలిగించారు యీచిత్ర నిర్మాతలు!

గుమ్మడి పద్మనాభంల నటనలలో ప్రత్యేకత ఏమీ లేదు.

(మా విజయవాడ విలేఖరి)



తమిళులకూ తెలుగు వాళ్ళకీ తేడా చూడచ్చు యీ ఫొటోలో! యీమె జ్యోతి లక్ష్మి అంటే నమ్మలేరు! కాని నిజంగా జ్యోతిలక్ష్మే! పొడుగైన అందాల సుందరి నిండు దుస్తుల్లో వున్నప్పుడు ఎంతగా కవ్విస్తుందో తమిళులకే బాగా తెలుసు. కాదంటే "మేమే మొనగాళ్ళం" డబ్బింగ్ చిత్రంలో చూడచ్చు ప్రేక్షకులు!

రివ్యూ

ఈనాటి కొత్త పిల్లల కన్న అంజలి ఎంతో మెరుగు: మాధవీ వారి "సుపుత్రుడు"

ఒకే తరహా కుటుంబ కథా చిత్రాలు చూసి చూసి విసుగు చెందుతున్న ప్రేక్షకులకు 'సుపుత్రుడు' చిత్రం చక్కటి రిలీఫ్. కథలలో వెరైటీ చూపించలేక తీసిన కథ అనే కాళ్ళూ చేతులూ మార్చి తీస్తున్న మన నిర్మాతల్లో వైవిధ్యం కోసం ప్రయత్నం చేసే నిర్మాతలు చాలా కొద్దిమంది మాత్రమే వున్నారు. ఈ చిత్ర నిర్మాతలు అలాటి కొద్ది మందిలో ఒకరు.

అసభ్య శృంగారం అనవసరమైన "జ్యోతి లక్ష్మి" మార్కు 'జర్కు' డాన్సులూ వెకిలి హాస్యం లేకుండా ఎక్కడా విసుగు అనిపించకుండా కథ చక చకా నడిచిపోయే ఈ చిత్రానికి శ్రీ తాతినేని రామారావు దర్శకుడు. బిగువైన 'స్క్రీన్ ప్లే' అందించటంలో కూడా తన నేర్పును చూపిన 'ముళ్ళపూడి' కూడా అభినందనీయుడు.

సంఘంలో ఒక స్త్రీకి నిజంగా అన్యాయమంటూ జరిగితే అది ఎప్పటికైనా బయటపడి ఆమె నిర్దోషిత్వాన్ని సౌశీల్యాన్నీ కాలమే ఋజువు చేస్తుంది అన్న నీతిని బోధిస్తుందీ చిత్రం! నిజానికి ఇది 'నీతి' కాదు. సాంఘిక విలువలనూ సమాజంలో స్త్రీకి యివ్వవలసిన స్థానాన్ని గుర్తించటమే. మన సమాజంలో మొదటినుంచీ స్త్రీని పురుషుడు ఎంతగా ఆరాధిస్తున్నాడో అంతగానూ అవమానించడం అనుమానించడం చేస్తున్నాడు. ఇది రెండు విభిన్న దృక్పథాల కలయిక! పరిస్థితుల ప్రాబల్యం



విడదీసిన పనస తొనలా నోరు బాగుంది. ఆ మధ్యలో వేలు ఏమేమిటో గుర్తుకు తెస్తోంది. మనసెటువంటిదో తెలియక పోయినా ఒక్కసారైనా యిలాటిచోట పడకుండా వుండలేడు మగవాడు. ఎవరికో యీ ఎర "రౌడీలకు రౌడీలు" లో తెలుస్తుంది!— జ్యోతిలక్ష్మి!!



తమిళులకూ తెలుగు వాళ్ళకీ తేడా చూడచ్చు యీ ఫొటోలో! యీమె జ్యోతి లక్ష్మి అంటే నమ్మలేరు! కాని నిజంగా జ్యోతిలక్ష్మే! పొడుగైన అందాల సుందరి నిండు దుస్తుల్లో వున్నప్పుడు ఎంతగా కవ్విస్తుందో తమిళులకే బాగా తెలుసు. కాదంటే "మేమే మొనగాళ్ళం" డబ్బింగ్ చిత్రంలో చూడచ్చు ప్రేక్షకులు!

వల్ల కావచ్చు, లేదా స్వార్థపు టాలోచనల వల్ల కావచ్చు; సామాన్యంగా మొదట నష్టపోతున్నదీ, అవమానింపబడుతున్నదీ స్త్రీయే. మరి యిలా జీవితంలో మోసపోయిన స్త్రీలకు విముక్తి అనేది ఉంటుందా అంటే ఉండవచ్చు! లేకపోవచ్చు! కాని ఉండాలని అనుకోవడం కనీస మానవతా వాదానికి నిదర్శనం! మంచిని భవిష్యత్తులో అయినా ఆశించడం సాటి మనిషిగా ఉండవలసిన మానవధర్మం!

లక్ష్మి (అంజలి) అనే పల్లెటూరి పిల్లను ధర్మరాజు (జగ్గయ్య) అనే కుర్రవాడు ప్రేమించి చివరకు డబ్బుకు ఆశపడి మరో పిల్లను పెళ్ళి చేసుకోవటమే గాక; లక్ష్మిపై తన స్నేహితుడు నాగభూషణం (రాజనాల) వేసిన ప్లానుతో కులటగా నింద వేస్తాడు. అప్పటికి లక్ష్మి గర్భవతి! ఈ నింద నిజమనుకొని చిన్నప్పటినుంచీ తనను పెంచినవారే తన కళ్ళ ముందే ఉరి పోసుకుని చనిపోవటం చూసి లక్ష్మికి ఏం చెయ్యాలో తోచక గమ్యం లేని పయనం సాగిస్తుంటే డాక్టరు దయానిధి (గుమ్మడి) ఆమెను రక్షించి తన యింట్లో ఆశ్రయం యిస్తాడు. లక్ష్మికి మగబిడ్డ పుడతాడు. అతడే గోపీ (నాగేశ్వరరావు) అయితే లక్ష్మి తను తల్లి ననే విషయాన్ని గోపీకి చెప్పవద్దని డాక్టరు వద్ద మాట తీసుకున్నా దయానిధి తను చనిపోయే ముందు గోపీకి ఈ విషయం వెల్లడి చేస్తాడు. గోపీ నాగభూషణం కుమార్తె మాధవిని (లక్ష్మి) ప్రేమించి పెళ్ళి చేసుకుందామనుకునే తరుణంలో తన తల్లిని అవమానించి కులట అని నింద వేసిన నాగభూషణం కూతురే మాధవి అని తెలుసుకుని నాగభూషణం ధర్మరాజులకు తగిన బుద్ధి చెప్పాలని తన స్నేహితుడు పాపి (పద్మనాభం) మాధవిలతో కలసి ఒక పథకం వేస్తాడు. గోపీ ఎత్తు ఫలించి ధర్మరాజు నాగభూషణంలకు బుద్ధి వస్తుంది. లక్ష్మిని తన భార్యగా పదిమంది పెద్దల ముందూ అంగీకరిస్తాడు ధర్మరాజు. మాధవి గోపీల పెళ్ళి జరుగుతుంది. సంక్షిప్తంగా ఇదీ కథ!

బొల్లి ముంత చెరువుఆంజనేయశాస్త్రి గార్లు వ్రాసిన మాటలు మంచి బిగువుగా ఉన్నాయి. ద్వంద్వార్థాల మాటలతో 'ఛీప్' శృంగారాన్ని కావాలని జొప్పించే డైలాగులు మచ్చుకి ఒకటి కూడా లేకపోవడం గమనార్హం! పోతే పాటలే అంత బాగా లేవు! మహాదేవన్ సంగీతం అంతంత మాత్రంగానే ఉందీ విషయంలో! మ్యూజిక్‌లో కూడా తగినంత శ్రద్ధ తీసుకుంటే చిత్రం మరింతగా ప్రజాదరణ పొంది ఉండేది. సెల్వరాజ్ ఫోటోగ్రఫీ చక్కగా ఉంది. ముఖ్యంగా ఔట్‌డోర్ లొకేషన్సులో.

చిత్రానికి అంజలిపాత్ర జీవం. మళ్ళీ చాలాకాలానికి (రంగుల రాట్నం తరవాత) ఆవిడ నటన యింతగా చూసే అవకాశం కలిగించారు యీచిత్ర నిర్మాతలు!

గుమ్మడి పద్మనాభంల నటనలలో ప్రత్యేకత ఏమీ లేదు.

(మా విజయవాడ విలేఖరి)

అవీ-ఇవీ-అన్నీ

—శ్రీ మాగాపు రామన్

రామారావు కుమారుని వివాహం అత్యంత వైభవంగా జరిగింది. రాజేశ్వరి కళ్యాణ మండపంలో ఉదయం మంగళ సూత్రధారణ జరిగింది. ఫిలిం పరిశ్రమకు చెందిన ప్రముఖు లనేకులు ఈ వివాహానికి హాజరయారు! ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీమతి రాఘవమ్మ ఈ వివాహానికి హాజరయారు. కాగడా శర్మ కూడా ఈ వివాహానికి హాజరయారు! (రామారావు మెప్పుకోసం ఆయనపై కత్తులు దూసిన వారంతా తలలు ఎక్కడ పెట్టుకోవాలో!) రిసెప్షన్‌లో బాణసంచా కాల్చిన వారు ప్రశంసనీయంగా ఆ వేడుక జరిపారు!

* * *

శ్రీ జగ్గయ్య ప్రథమ కుమార్తె సంధ్యా రాణికి శ్రీ అచ్యుతరామయ్యకు రాజేశ్వరీ కళ్యాణ మండపంలో వివాహం వైభవంగా జరిగింది. తెల్లవారుఝామున 4-10 నిముషాలకు మంగళసూత్రధారణ జరిగింది. జగ్గయ్య యందు ఎనలేని వాత్సల్యం, అభిమానం గల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాసుబ్రహ్మానందరెడ్డి, శ్రీమతి రాఘవమ్మ, రుద్రరాజు రామలింగరాజు, శ్రీ తిమ్మారెడ్డి, నారపరెడ్డి, పురుషోత్తమరెడ్డి, సిద్దారెడ్డి, కొమ్మారెడ్డి, సూర్యనారాయణ, వంటి ప్రముఖులంతా ఈ వివాహాని కేతెంచారు? సినిమా పరిశ్రమలో చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా అంతా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీ నాగేశ్వరరావు హైదరాబాద్ నుండి ఈ వివాహానికి విచ్చేశారు!

సాయంకాలం రిసెప్షన్‌కు ముందుగా ఎన్. టి. రామారావు విచ్చేసారు. ఆయనే అందర్నీ ఆహ్వానించి లోనకు తోడ్కొని పోవడం సాగించారు. మంగళసూత్రధారణ సమయానికి ఆయన మద్రాసులో లేరు. వైజ్ఞానిక కార్యక్రమాలు కుమారి కళ్యాణి కూచిపూడి నృత్యాలతో ప్రారంభమయాయి. ఆమె బాలగోపాల తరంగం. సత్యభామా స్వాంతనం నృత్యాలు చేసింది. కుమారి కల్పన మొక్కజొన్న తోటలో నృత్యం చేసింది.తరువాత కవి సమ్మేళనం జరిగింది. ప్రసిద్ధ కవులు పిలకా గణపతి శాస్త్రి, కృష్ణశాస్త్రి తిరుమల రామచంద్ర ఆరుద్ర, ఆత్రేయ, దాశరథి, సి. నారాయణ రెడ్డి, కొసరాజు, సముద్రాల జూ॥ అనిసెట్టి, విద్వాన్ విశ్వం పాల్గొన్నారు. శ్రీ జగ్గయ్య తమ కృతజ్ఞతను పద్యరూపంలో తెలియచేసుకున్నారు. రాగిణి తరువాత తన బృందంతో నృత్యం చేసింది. చిట్టిబాబు ప్రజ్ఞ అనన్యమైనది. తన వీణానాదంతో పరధ్యానంలో యున్న మనిషి మనస్సును సైతం తన వైపుకు మళ్ళించుకోగల శక్తిమంతు డయాడంటే అతడు అద్యతన భవిష్యత్తులో యింకా ఎంతటి ఔన్నత్యాన్ని సాధించగలడో అంచనా వేయుటయేకష్టం. నిరంతర కృషి లక్ష్యశుద్ధి కల చిట్టిబాబులో ఆ వున్నత సంస్కారానికి కారకుడు అతడి తండ్రి. ఇంతటి మహా ప్రజ్ఞావంతుడు తరాని కొకడూ యుగాని కొకడు జన్మిస్తాడు. అట్టి వాడికి సకల అవకాశాలు లభ్యపరచి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు జన్మసార్థకమయేట్టు చేసుకునేందుకు దోహదం చేయాలి:



అతడు "మోసగాళ్ళకు మోసగాడు" ఆ కథలో ఆమె అతని శిష్యురాలు. ప్రేక్షకలోకానికి ఛాలెంజీగా నిలబడ్డ చెప్పుకోదగ్గ ప్రేమ జంట యిదొక్కటే అంటే అతిశయోక్తి కాదు!



రమాప్రభ కూర్చుంటే చాలు ఫెళఫెళలాడిస్తుంది మగవాడి గుండెలు. నటించ నక్కర్లేదు! పాపం రాజుబాబు అలా కాదు—నటించాలి కష్టపడి! "రౌడీలకు రౌడీలు" లో ఆ చెంబు కింద వైశాల్యాలు చూడచ్చు!

* * *

కృష్ణకుమారిని పి. ఎ. పి. వారు భార్యాభర్తలు చిత్రంలో నియోగించుకోవడానికి కారణం కృష్ణకుమారి అసాధారణ ప్రజ్ఞావంతురాలవడం కాదు. జమున, నాగేశ్వరరావు అప్పట్లో వివాదగ్రస్తులై యుండటం హీరోలు నటించిన చిత్రాలలో ఆమె నటించననడమూను! "మనుషులు మమతలు" చిత్రంలో జయలలిత ధరించిన వేషాన్ని మొదట్లో కృష్ణకుమారి కిద్దామనుకున్నారు. వేషం చిన్నదని ఆమె వద్దన్నది. నాగేశ్వరరావు ప్రక్క నటించే అవకాశం లభింప చేసిన మొదటి సంస్థ యని కృష్ణకుమారి ఆ రోజున ఈ సంస్థను మన్నించ లేదు. ఆనుమోలు సుబ్బారావుగారిని గౌరవించనూ లేదు! ఈ రోజున కృష్ణకుమారికి నాగేశ్వరరావు నటించే చిత్రాలలో నటించగల అవకాశం సంభవిస్తే అవసరం కొద్దీ చిత్ర నిర్మాణ సంస్థలు ఆ పని చేసినా ఒక వర్గంవారు కాదన్నందున వీరు అభిమానిస్తున్నారని ప్రేక్షకులు భావించుట సహజం.

సినిమా నిర్మాతలు ఆర్టిస్టులను నియోగించుకోవడంలో ఎంతమాత్రం దాక్షిణ్యం కనబర్చరు. అవసరమై, ఆ పాత్రకు సరిగా సప్పగలదన్న నమ్మిక ఏర్పడితేనే ఎంత దిగజారేందుకు ఒడంబడే ఆడదన్నయినా వారు నియోగించుకునేది! లేకుంటే దురద తీరిన తరువాత ముఖం చాటేస్తారు!

* * *

కృష్ణకుమారి గాలికోడి వంటిది. తన పరిస్థితి శోచనీయంగా వున్నప్పుడు బేలవలె నటించి అందరి సానుభూతిని పొందేందుకు నటక మాడుతుంది. ఆమె విశాలాచారిని, ఎన్. టి. రామారావును నాగేశ్వరరావును శృంగభంగం చేసింది. ఇపుడు ఆమె వివాహిత అయింది కనుక ఆమె యిదివరకువలె ప్రవర్తించవలసిన అవసరం లేదు. ఆర్జించినంత ఆర్జించింది కనుక కృష్ణకుమారి ఈ కశ్మలంలోకి తిరిగి ప్రవేశించి కలత పడకుండా యుండటం ఎందుకైనా మంచిది.

ఇక్కడ స్థాన భ్రష్టత్వం చెందకుండా యుండేందుకు చాలా అవస్థ పడాలి! వాటిలో కృష్ణకుమారి ఆరితేరినదే! ఆమె వివాహిత అయిపోయింది కనుక యిప్పుడు యింకెవరూ పెళ్ళి చేసుకుంటాననే అవకాశము లేదు. అవుసరమూ లేదు. తాను కూడా ఎవరినీ వివాహం చేసుకునే దృష్టిలో యుండదు కనుక ఏ యిబ్బందీ లేనిదవుతుంది. పెళ్లైన దాన్ని, దిగ్బంధాలలో యున్నదానివి అందరాని అందకత్తెను ఎలాగైనా సాధించాలని పురుషులు నానా అవస్థా పడతారు. కృష్ణకుమారి వివాహిత కనుక వలపించుకునే అర్హతలు ఆమెకు వృద్ధి అయాయి, పి, ఎ. పి. వారి చిత్రంలో కృష్ణకుమారిని నియోగించుకున్నది ఎందుకు? దీనికి సమాధానం యీ కాలంలో జూనియర్ శ్రీరంజని వేసిన వేషాలు వేసేవారు మార్కెట్‌లో లేకపోవడమేనని సుబ్బారావుగారు అంటారు. అంతే నంటారా? అనాలి మనం!

* * *

"జరిగిన కథ" "తల్లి దండ్రులు" చిత్రాలు నిర్మించిన రామ విజేతా వారు "రామాలయం" చిత్ర నిర్మాణం ప్రారంభించారు. ఏప్రిల్ 30 వ తేదీన తెల్లవారుఝామున 3-30 నిముషములకు ముహూర్తం. షాట్ సీతారామలక్ష్మణులపై తీసారు. కెమెరా జ్యోతిపిక్చర్సు అధినేత శ్రీ కంచర్ల నారాయణరావు స్విచ్ ఆన్

అవీ-ఇవీ-అన్నీ

—శ్రీ మాగాపు రామన్

రామారావు కుమారుని వివాహం అత్యంత వైభవంగా జరిగింది. రాజేశ్వరి కళ్యాణ మండపంలో ఉదయం మంగళ సూత్రధారణ జరిగింది. ఫిలిం పరిశ్రమకు చెందిన ప్రముఖు లనేకులు ఈ వివాహానికి హాజరయారు! ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీమతి రాఘవమ్మ ఈ వివాహానికి హాజరయారు. కాగడా శర్మ కూడా ఈ వివాహానికి హాజరయారు! (రామారావు మెప్పుకోసం ఆయనపై కత్తులు దూసిన వారంతా తలలు ఎక్కడ పెట్టుకోవాలో!) రిసెప్షన్‌లో బాణసంచా కాల్చిన వారు ప్రశంసనీయంగా ఆ వేడుక జరిపారు!

* * *

శ్రీ జగ్గయ్య ప్రథమ కుమార్తె సంధ్యారాణికి శ్రీ అచ్యుతరామయ్యకు రాజేశ్వరీ కళ్యాణ మండపంలో వివాహం వైభవంగా జరిగింది. తెల్లవారుఝామున 4-10 నిముషాలకు మంగళసూత్రధారణ జరిగింది. జగ్గయ్య యందు ఎనలేని వాత్సల్యం, అభిమానం గల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాసుబ్రహ్మానందరెడ్డి, శ్రీమతి రాఘవమ్మ, రుద్రరాజు రామలింగరాజు, శ్రీ తిమ్మారెడ్డి, నారపరెడ్డి, పురుషోత్తమరెడ్డి, సిద్దారెడ్డి, కొమ్మారెడ్డి, సూర్యనారాయణ, వంటి ప్రముఖులంతా ఈ వివాహాని కేతెంచారు? సినిమా పరిశ్రమలో చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా అంతా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీ నాగేశ్వరరావు హైదరాబాద్ నుండి ఈ వివాహానికి విచ్చేశారు!

సాయంకాలం రిసెప్షన్‌కు ముందుగా ఎన్. టి. రామారావు విచ్చేసారు. ఆయనే అందర్నీ ఆహ్వానించి లోనకు తోడ్కొని పోవడం సాగించారు. మంగళసూత్రధారణ సమయానికి ఆయన మద్రాసులో లేరు. వైజ్ఞానిక కార్యక్రమాలు కుమారి కళ్యాణి కూచిపూడి నృత్యాలతో ప్రారంభమయాయి. ఆమె బాలగోపాల తరంగం. సత్యభామా స్వాంతనం నృత్యాలు చేసింది. కుమారి కల్పన మొక్కజొన్న తోటలో నృత్యం చేసింది.తరువాత కవి సమ్మేళనం జరిగింది. ప్రసిద్ధ కవులు పిలకా గణపతి శాస్త్రి, కృష్ణశాస్త్రి తిరుమల రామచంద్ర ఆరుద్ర, ఆత్రేయ, దాశరథి, సి. నారాయణ రెడ్డి, కొసరాజు, సముద్రాల జూ॥ అనిసెట్టి, విద్వాన్ విశ్వం పాల్గొన్నారు. శ్రీ జగ్గయ్య తమ కృతజ్ఞతను పద్యరూపంలో తెలియచేసుకున్నారు. రాగిణి తరువాత తన బృందంతో నృత్యం చేసింది. చిట్టిబాబు ప్రజ్ఞ అనన్యమైనది. తన వీణానాదంతో పరధ్యానంలో యున్న మనిషి మనస్సును సైతం తన వైపుకు మళ్ళించుకోగల శక్తిమంతు డయాడంటే అతడు అద్యతన భవిష్యత్తులో యింకా ఎంతటి ఔన్నత్యాన్ని సాధించగలడో అంచనా వేయుటయేకష్టం. నిరంతర కృషి లక్ష్యశుద్ధి కల చిట్టిబాబులో ఆ వున్నత సంస్కారానికి కారకుడు అతడి తండ్రి. ఇంతటి మహా ప్రజ్ఞావంతుడు తరాని కొకడూ యుగాని కొకడు జన్మిస్తాడు. అట్టి వాడికి సకల అవకాశాలు లభ్యపరచి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు జన్మసార్థకమయేట్టు చేసుకునేందుకు దోహదం చేయాలి:



అతడు "మోసగాళ్ళకు మోసగాడు" ఆ కథలో ఆమె అతని శిష్యురాలు. ప్రేక్షకలోకానికి ఛాలంజీగా నిలబడ్డ చెప్పుకోదగ్గ ప్రేమ జంట యిదొక్కటే అంటే అతిశయోక్తి కాదు!

* * *

కృష్ణకుమారిని పి. ఎ. పి. వారు భార్యాభర్తలు చిత్రంలో నియోగించుకోవడానికి కారణం కృష్ణకుమారి అసాధారణ ప్రజ్ఞావంతురాలవడం కాదు. జమున, నాగేశ్వరరావు అప్పట్లో వివాదగ్రస్తులై యుండటం హీరోలు నటించిన చిత్రాలలో ఆమె నటించననడమూను! "మనుషులు మమతలు" చిత్రంలో జయలలిత ధరించిన వేషాన్ని మొదట్లో కృష్ణకుమారి కిద్దామనుకున్నారు. వేషం చిన్నదని ఆమె వద్దన్నది. నాగేశ్వరరావు ప్రక్క నటించే అవకాశం లభింప చేసిన మొదటి సంస్థ యని కృష్ణకుమారి ఆ రోజున ఈ సంస్థను మన్నించలేదు. అనుమోలు సుబ్బారావుగారిని గౌరవించనూ లేదు! ఈ రోజున కృష్ణకుమారికి నాగేశ్వరరావు నటించే చిత్రాలలో నటించగల అవకాశం సంభవిస్తే అవసరం కొద్దీ చిత్ర నిర్మాణ సంస్థలు ఆ పని చేసినా ఒక వర్గంవారు కాదన్నందున వీరు అభిమానిస్తున్నారని ప్రేక్షకులు భావించుట సహజం.

సినిమా నిర్మాతలు ఆర్టిష్టులను నియోగించుకోవడంలో ఎంతమాత్రం దాక్షిణ్యం కనబర్చరు. అవసరమై, ఆ పాత్రకు సరిగా నప్పగలదన్న నమ్మిక ఏర్పడితేనే ఎంత దిగజారేందుకు ఒడంబడే ఆడదాన్నయినా వారు నియోగించుకునేది! లేకుంటే దురద తీరిన తరువాత ముఖం చాటేస్తారు!

* * *

కృష్ణకుమారి గాలికోడి వంటిది. తన పరిస్థితి శోచనీయంగా వున్నప్పుడు బేలవలె నటించి అందరి సానుభూతిని పొందేందుకు నాటక మాడుతుంది. ఆమె విరలాచారిని, ఎన్. టి. రామారావును నాగేశ్వరరావును శృంగభంగం చేసింది. ఇపుడు ఆమె వివాహిత అయింది కనుక ఆమె యిదివరకువలె ప్రవర్తించవలసిన అవసరం లేదు. ఆర్జించినంత ఆర్జించింది కనుక కృష్ణకుమారి ఈ కశ్మలంలోకి తిరిగి ప్రవేశించి కలత పడకుండా యుండటం ఎందుకైనా మంచిది.


ఇక్కడ స్థాన భ్రష్టత్వం చెందకుండా యుండేందుకు చాలా అవస్థ పడాలి! వాటిలో కృష్ణకుమారి ఆరితేరినదే! ఆమె వివాహిత అయిపోయింది కనుక యిప్పుడు యింకెవరూ పెళ్ళి చేసుకుంటాననే అవకాశము లేదు. అవుసరమూ లేదు. తాను కూడా ఎవరినీ వివాహం చేసుకునే దృష్టిలో యుండదు కనుక ఏ యిబ్బందీ లేనిదవుతుంది. పెళ్లైన దాన్ని, దిగ్బంధాలలో యున్నదానివి అందరాని అందకత్తెను ఎలాగైనా సాధించాలని పురుషులు నానా అవస్థా పడతారు. కృష్ణకుమారి వివాహిత కనుక వలపించుకునే అర్హతలు ఆమెకు వృద్ధి అయాయి, పి, ఎ. పి. వారి చిత్రంలో కృష్ణకుమారిని నియోగించుకున్నది ఎందుకు? దీనికి సమాధానం యీ కాలంలో జూనియర్ శ్రీరంజని వేసిన వేషాలు వేసేవారు మార్కెట్‌లో లేకపోవడమేనని సుబ్బారావుగారు అంటారు. అంతే నంటారా? అనాలి మనం!

* * *

"జరిగిన కథ" "తల్లి దండ్రులు" చిత్రాలు నిర్మించిన రామవిజేతా వారు "రామాలయం" చిత్ర నిర్మాణం ప్రారంభించారు. ఏప్రిల్ 30 వ తేదీన తెల్లవారుఝామున 3-30 నిముషములకు ముహూర్తం షాట్ సీతారామలక్ష్మణులపై తీసారు. కెమెరా జ్యోతిపిక్చర్సు అధినేత శ్రీ కంచర్ల నారాయణరావు స్విచ్ ఆన్



రమాప్రభ కూర్చుంటే చాలు ఫెళఫెళలాడిస్తుంది మగవాడి గుండెలు. నటించ నక్కర్లేదు! పాపం రాజుబాబు అలా కాదు—నటించాలి కష్టపడి! "రౌడీలకు రౌడీలు" లో ఆ చెంబు కింద వైశాల్యాలు చూడచ్చు!



స్టంటుమాష్టర్ శ్యామ్‌కత్తి దూస్తే రామ్మోహన్ పిస్తోలు లాగాడు. పిస్తోల్లో గుళ్ళూ కత్తికి పదునూ పోవచ్చునేమోగాని విజయశ్రీ సెక్స్ టేలంట్స్ మాత్రం మరో దశాబ్దందాకాపోవు. ఆ యిద్దరూ పోతే మరో యిద్దరు కలియబడుతూ ఉంటారు.' అది అంతే!

ఎన్. టి. ఆర్. యింట్లో పెళ్ళి: ఒక వ్యాఖ్య సంధ్యారాణి వివాహం: కవి సమ్మేళన కృష్ణకుమారి కథ: గాలి కోడి వాటం: కొత్త చిత్రం ప్రారంభం: డైరెక్టరు పెళ్ళి: శోభన్ కృష్ణలతో రామారావుకు పోటీ కొత్త పిల్లలతో నాగేశ్వరరావు గంతులు:

చేసారు. ఉషా ఫిలిమ్స్ పిన్నమనేని సత్యనారాయణగారు, నవభారత్ ఫిలిమ్స్ వెంకటేశ్వరరావు, ప్రభాకర రెడ్డి అదిగాగలవారు ఈ ముహూర్తానికి హాజరయారు. షూటింగు 20 వ తేదీ ప్రారంభమయింది దర్శకుడు బాబూరావు. ఈయన వివాహం మే 13 వ తేదీన అనకాపల్లిలో జరుగుతున్నది. జగ్గయ్య, జమున, రోజారమణి ఆదిగాగల వారు పాత్రధారులు. మే 15 తేదీ రాత్రి పాత్రికేయులకు వారు విందు చేసి తమ కృతజ్ఞత ప్రకటించుకున్నారు. నిర్మాత ప్రభాకర్ పాత్రకేయులకు రామవిజేతావారి కానుకగా పెన్నులిచ్చి సత్కరించారు. మృష్టాన్న భోజనానంతరం సంపూర్ణ సంతుష్టి నంది వెళ్లారు పాత్రికేయులు.

* * *

విశ్వశాంతి వారు రామారావుతో జేమ్సు బాండ్ రకపు చిత్ర మొకటి నిర్మించేందుకు పూనుకున్నారని తెలుస్తుంది. నాగేశ్వరరావు "రంగేళి రాజా" చిత్రం తరువాత తన హద్దు లేమిటో తెలుసుకునియుండాలి. రామారావు కూడా ఆ హద్దులు గుర్తెరుగక పోవడం శోచనీయంగా యున్నది. ప్రతి కథ రామారావు ఆమోద ముద్ర లేకపోతే చిత్రీకరణకేపోదు ఆయన నటించే చిత్రాల వరకూ. రామకృష్ణ, శోభన్‌బాబు, కృష్ణ, హరనాథ్ వంటి యువతరం ధరించవలసిన పాత్రలు రామారావు వారంతటి కొడుకును కలిగి చేయుట ప్రేక్షకులు క్షమించలేరు.

* * *

కాంచనతో నాగేశ్వరరావు 'ధర్మదాత' ఆదిగాగల చిత్రాలలో నటించాడు. కాంచన నాగేశ్వరరావు కూటమి అయిపోయింది దానితో అందరూ ఆమెనే నియోగించుకోసాగారు. ఇపుడు 'అమాయకురాలు' చిత్రం పూర్తి అయినా విడుదల చేయకుండా వుండటానికి కారణం ఆ చిత్రంలో కూడా కాంచన యుండుటయేనని అనుకోవాల్సి వస్తుంది. ప్రేక్షకులకు వెరైటీ కావాలి. ఒకే రకం సన్నివేశాలు, సంఘటనలు, నృత్యాలు, గాధలు వారికి వెగటనిపిస్తాయి నాగేశ్వరరావు కొత్త పిల్లలతో గెంతుతూ వుంటే జనానికి బావుంటుంది. సుపుత్రుడులో లడ్డూలాంటి లక్ష్మి వెంటబడి కిందా మీదా పడుతూంటే ప్రేక్షకులకు ఎంతో ఉల్లాసం కలిగింది! ఎం. జి. రామచంద్రన్ కన్నెప్పుడూ కొత్త పిల్లలను వెతుకుతూనే యుంటుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రవేశించిన చన్నూ చంకా గల ప్రతి పిల్లకు ఆయన తాను నటించే చిత్రాలలో అవకాశ మిచ్చాడు. ఇటీవల ఆయన మంజులను చంద్రకళను జపాను తోడ్కొని పోయాడు. కమలా కోట్నీసు చెల్లెలు లీల కుమార్తెకు కూడా ఆయన అవకాశ మిచ్చాడు. నాగేశ్వరరావు కూడా ఈ విషయంలో కొంచెం కళ్ళు తెరచి ప్రవర్తించాలి! ప్రేక్షకులను ఆకట్టలేని వెర్రెక్కించలేని ఆడవాళ్ళు నాగేశ్వరరావు ప్రక్కన నటిస్తే నష్టపోయేది నాగేశ్వరరావే. బిగిలేని ఆడదాని వెంటబడి నాగేశ్వరరావు కాని రామారావు కాని తిరుగుతూ కేరింతాలు కొడుతుంటే "ఈ చెక్క పిస్తోలు కోసం యిలా పడిగాపులు పడతాడేమిటి" అని చీదరించుకుంటారు ప్రేక్షకులు. వారికి తమ అభిమానాన్ని దెబ్బ తీసిన భావన కలుగుతుంది.

* * *

జగ్గయ్యగా రింట్లో పెళ్లి సందర్భంలో రామారావుకు నాగేశ్వరరావు కనబడగానే 'రా బ్రదర్' అని చేతులు సాచి ఆయన ఆహ్వానించాడు రామారావుగా రింట్లో వివాహ సందర్భంలో రామారావుగారి శ్రీమతి, ఆయన పుత్రుడు, పుత్రికలు నాగేశ్వరరావు గారింటికి వెళ్ళి ఆహ్వానించినట్టూ శ్రీమతి అన్నపూర్ణ పిల్లలకు పరీక్షలు కావున ఊరు విడిచేందుకు వీలుండదేమో అని అన్నట్టు ఒక రోజుకే మున్నది విధిగా రావాలి" అని రామారావుగారి శ్రీమతి యన్నట్లు మాకు తెలిసింది. రామారావుగారు నాగేశ్వరరావు నగరంలోనే యున్నాడని విని పెళ్ళికి రాగలడేమోనని వేయి కళ్ళతో ఎదురు చూచినట్టు అభిజ్ఞ వర్గాలవారు తెలియచేసారు రామారావు అగ్రజుడి ననుకుని అన్ని విషయాలలోనూ తానే సర్దిపుచ్చుకుంటూ పోవడం ముదావహమైన విషయం.

* * *

నాగేశ్వరరావు, రామారావు కక్షలు పెంచుకోవలసిన అగత్యమేమీలేదు. సాధారణ మర్యాదలను వీడి ఆ యింటి కాకి ఈ యింటిమీద వాలనంతగా పట్టుదలలు పెంచుకోవలసిన అవసరమూలేదు. ఈ టెన్షన్ యిలాగే యుండటంవల్ల ఉభయులకూ కాకపోయినా తన వరకైనా ప్రయోజన ముంటుందని నాగేశ్వరరావుకు తెలుసు. రామారావుకు అటువంటి పథకాలూ ఊహించగల నేర్పరితనం లేదు. అందువల్లనూ, తను నటించిన చిత్రాల స్థాయి అంతయున్నతంగా యుండనందువల్లనూ రామారావు వీగి పోవలసివస్తుంది రామారావు సైకలాజికల్‌గా ఆడియన్సులో పైచేయిగా యుండేందుకు కొన్ని స్టంటులు మళ్ళీ ప్రయోగించాలి.

అలనాడు అగ్నిబాధితుల సహాయనిధి, నేషనల్ డిఫెన్సునిధి వంటివి దండేందుకు బయలుదేరి ప్రజల దృష్టిలో దీనబంధువన్న పేరు నార్జించుకున్నట్టుగానే ఏదో ఒక ఘన కార్యం చేసేట్టు తనను నియోగించుకున్న నిర్మాతలకు తన "యిమేజ్" పెంచుకున్నట్టు కనబడాలి. కాకపోతే తన కుమారుడి పెళ్ళి విషయంలో ఎన్నో విధులను బాధ్యతలను సుగ్రీవాజ్ఞగా భావించి తలను దాల్చిన నిర్మాతలంతా ఉభయ భ్రష్టత్వం చెందినట్టు భావించగలరు!


* * *

భారీ ఎత్తుచిత్రాలు తీయడానికి చాలా సమర్థతయుండాలి. సి. ఎస్. రాజు అటువంటి సామర్థ్య మున్నందుననే తన రెండవ చిత్రంలో పరిశ్రమలోవున్న ప్రముఖుల నందరనూ నియోగించుకున్నాడు. త్రిలోక్‌చందర్ అంతటి వాడిని దర్శకుడిగా నియోగించాడు. కథ విశేషమైనది. కెమెరాకు ప్రసాద్‌ను నియోగించాడు. రామారావుగారి కూటమిలో నిర్మాతలు సామాన్యంగా యిటువంటి జాగ్రత్తలు వహించరు. పైగా రామారావుగారు విసుక్కుంటారని ఆయన అభీష్టానుసారం పని జరిపి వేస్తున్నారు. ఆయన అనుయాయులే టెక్నీషియన్లుగా వుండటం వల్ల పెదిమి మెదిపేవారే యుండరు. రాజు పిక్చర్‌కు పనిచేసే ప్రసాద్ దక్షిణాదిన భారీ ఎత్తున నిర్మించే చిత్రాలకు మాత్రమే నియోగించుకో బడేదిట్ట. అలాగే త్రిలోక్ చందర్ కూడా. శ్రీ రామారావుకు కూడా వీరియందు గౌరవ భావమున్నందున వారిపై తన నియంతృత్వ పోకడలను కనపరిచే అవకాశముండదు. అందువల్ల అన్ని విధాలా విశిష్టంగా ఈ చిత్రం రూపొందగలదనుట నిర్వివాదాంశం. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు టి. చలపతిరావు, 'మంచిమనిషి' చిత్రం ఆయాక రామారావు నటించిన చిత్రానికి టి. చలపతిరావు సంగీత దర్శకత్వం నెరపలేదు. టి. చలపతిరావు జనాకర్షణీయమైన బాణీలను కూర్చుటలో అగ్రగణ్యుడు. రామారావుగారి కనుసన్నలలో మెలిగే వారెవరూ ఈ యూనిట్‌లో కనబడరు. అందువల్ల చిత్రం ఒకే మూసలో తయారయినట్టు కాకుండా సలక్షణంగా రూపొందుతుందని ఆశించవచ్చు. ఈ చిత్రంలో రామారావు చాలా అందంగా యున్నాడు. అదొక శుభసూచన.

* * *

ఈ మధ్య అంజలీదేవి అల్లుడు ఒకాయన చిత్రం నిర్మించాలని శోభన్‌బాబు వద్దకు వెళ్ళాడట. ఆమె శోభన్‌బాబుకు టెలిఫోన్ చేసి తన బంధుకోటిలో మనిషిని పంపుతూన్నట్టు చెప్పినదట కూడా. శోభన్‌బాబువద్దకు ఆ మనిషి వెళ్ళగా "శోభన్ తనకాల్‌షీట్ల పొజిషన్ తెలియజేస్తూ పారితోషికం కూడా హెచ్చుగా తీసుకుంటున్నట్టు తెలియజేసి అంజలీదేవి పంపినది కావున తగ్గిస్తున్నానంటూ కొంత మొత్తం తగ్గించాడట. కొత్త బిచ్చగాడు పొద్దెరుగడన్నట్లుగా ఆదే పదివేలనుకోని కొత్త నిర్మాత శోభన్ బాబుతో ఒప్పందం కుదుర్చుకుని ఎడ్వాన్సు యిచ్చి అంజలీదేవికి జరిగినది తెలియజేసాడట! ఆమె నిశ్చేష్టురాలయింది!

(తరువాయి 18 వ పేజీలో)



స్టంటుమాష్టర్ శ్యామ్‌కత్తి దూస్తే రామ్మోహన్ పిస్తోలు లాగాడు. పిస్తోల్లో గుళ్ళు కత్తికి పదునూ పోవచ్చునేమోగాని విజయశ్రీ సెక్స్ టేలంట్స్ మాత్రం మరో దశాబ్దందాకాపోవు. ఆ యిద్దరూ పోతే మరో యిద్దరు కలియబడుతూ ఉంటారు.' అది అంతే!

ఎన్. టి. ఆర్. యింట్లో పెళ్ళి: ఒక వ్యాఖ్య
సంధ్యారాణి వివాహం: కవి సమ్మేళన
కృష్ణకుమారి కథ: గాలి కోడి వాటం:
కొత్త చిత్రం ప్రారంభం: డైరెక్టరు పెళ్ళి:
శోభన్ కృష్ణలతో రామారావుకు పోటీ
కొత్త పిల్లలతో నాగేశ్వరరావు గంతులు:

చేసారు. ఉషా ఫిలిమ్స్ పిన్నమనేని సత్య నారాయణగారు, నవభారత్ ఫిలిమ్స్ వెంక టేశ్వరరావు, ప్రభాకర రెడ్డి అది గాగలవారు ఈ ముహూర్తానికి హాజ రయారు. షూటింగు 20 వ తేదీ ప్రారంభ మయింది దర్శకుడు బాబూరావు. ఈయన వివాహం మే 13 వ తేదీన అనకాపల్లిలో జరుగుతున్నది. జగ్గయ్య, జమున, రోజా రమణి ఆదిగాగల వారు పాత్రధారులు. మే 15 తేదీ రాత్రి షాత్రికేయులకు వారు విందు చేసి తమ కృతజ్ఞత ప్రకటించు కున్నారు. నిర్మాత ప్రభాకర్ పాత్రకేయు లకు రామవిజేతావారి కానుకగా పెన్ను లిచ్చి సత్కరించారు. మృష్టాన్న భోజనా నంతరం సంపూర్ణ సంతుష్టి నంది వెళ్లారు పాత్రికేయులు.

* * *

విశ్వశాంతి వారు రామారావుతో జేమ్సు బాండ్ రకపు చిత్ర మొకటి నిర్మించేందుకు పూనుకున్నారని తెలుస్తూంది. నాగేశ్వర రావు "రంగేళి రాజా" చిత్రం తరువాత తన హద్దు లేమిటో తెలుసుకునియుండాలి. రామారావు కూడా ఆ హద్దులు గుర్తెరుగక పోవడం శోచనీయంగా యున్నది. ప్రతి కథ రామారావు ఆమోద ముద్ర లేకపోతే చిత్రీకరణకేపోదు ఆయన నటించే చిత్రాల వరకూ. రామకృష్ణ, శోభన్‌బాబు, కృష్ణ, హరనాధ్ వంటి యువతరం ధరించవల సిన పాత్రలు రామారావు వారంతటి కొడు కును కలిగి చేయుట ప్రేక్షకులు క్షమించ లేరు.

* * *

కాంచనతో నాగేశ్వరరావు 'ధర్మదాత' ఆదిగాగల చిత్రాలలో నటించాడు. కాంచన నాగేశ్వరరావు కూటమి అయిపోయింది దానితో అందరూ ఆమెనే నియోగించుకో సాగారు. ఇపుడు 'అమాయకురాలు' చిత్రం పూర్తి అయినా విడుదల చేయకుండా వుండ టానికి కారణం ఆ చిత్రంలో కూడా కాంచన యుండుటయేనని అనుకోవాల్సి వస్తూంది. ప్రేక్షకులకు వెరైటీ కావాలి. ఒకే రకం సన్నివేశాలు, సంఘటనలు, నృత్యాలు, గాధలు వారికి వెగటనిపిస్తాయి నాగేశ్వరరావు కొత్త పిల్లలతో గెంతుతూ వుంటే జనానికి బావుంటుంది. సుపుత్రు డులో లడ్డూలాంటి లక్ష్మి వెంటబడి కిందా మీదా పడుతూంటే ప్రేక్షకులకు ఎంతో ఉల్లాసం కలిగింది! ఎం. జి. రామచంద్రన్ కన్నెప్పుడూ కొత్త పిల్లలను వెతుకుతూనే యుంటుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రవేశించిన చన్నూ చంకా గల ప్రతి పిల్లకు ఆయన తాను నటించే చిత్రాలలో అవకాశ మిచ్చాడు. ఇటీవల ఆయన మంజులను చంద్రకళను జపాను తోడ్కొని పోయాడు. కమలా కోట్నీసు చెల్లెలు లీల కుమార్తెకు కూడా ఆయన అవకాశ మిచ్చాడు. నాగేశ్వరరావు కూడా ఈ విష యంలో కొంచెం కళ్ళు తెరచి ప్రవ ర్తించాలి! ప్రేక్షకులను ఆకట్టలేని వెర్రె క్కించలేని ఆడవాళ్ళు నాగేశ్వరరావు ప్రక్కన నటిస్తే నష్టపోయేది నాగేశ్వర రావే. బిగిలేని ఆడదాని వెంటబడి నాగేశ్వర రావు కాని రామారావు కాని తిరుగుతూ కేరిం తాలు కొడుతుంటే "ఈ చెక్క పిస్తోలు కోసం యిలా పడిగాపులు పడతాడేమిటి" అని చీదరించుకుంటారు ప్రేక్షకులు. వారికి తమ అభిమానాన్ని దెబ్బ తీసిన భావన కలుగుతుంది.

* * *

జగ్గయ్యగా రింట్లో పెళ్లి సందర్భంలో రామారావుకు నాగేశ్వరరావు కనబడగానే 'రా బ్రదర్' అని చేతులు సాచి ఆయన ఆహ్వానించాడు రామారావుగా రింట్లో వివాహ సందర్భంలో రామారావుగారి శ్రీమతి, ఆయన పుత్రుడు, పుత్రికలు నాగే శ్వరరావు గారింటికి వెళ్ళి ఆహ్వానించి నట్టూ శ్రీమతి అన్నపూర్ణ పిల్లలకు పరీక్షలు కావున ఊరు విడిచేందుకు వీలుండదేమో అని అన్నట్టు ఒక రోజుకే మున్నది విధిగా రావాలి" అని రామారావుగారి శ్రీమతి యన్నట్లు మాకు తెలిసింది. రామా రావుగారు నాగేశ్వరరావు నగరంలోనే యున్నాడని విని పెళ్ళికి రాగలడేమోనని వేయి కళ్ళతో ఎదురు చూచినట్టు అభిజ్ఞ వర్గాలవారు తెలియచేసారు రామారావు అగ్రగజుడి ననుకుని అన్ని విషయాలలోనూ తానే సరిదిద్దుకుంటూ పోవడం ముదావహ మైన విషయం.

* * *

నాగేశ్వరరావు, రామారావు కథలు పెంచుకోవలసిన అగత్యమేమీలేదు. సాధా రణ మర్యాదలను వీడి ఆ యింట కాకి ఈ యింటిమీద వాలనంతగా పట్టుదలలు పెంచుకోవలసిన అవసరమూలేదు. ఈ టెన్షన్ యిలాగే యుండటంవల్ల ఉభయు లకూ కాకపోయినా తన వరకైనా ప్రయో జన ముంటుందని నాగేశ్వరరావుకు తెలుసు. రామారావుకు ఆటువంటి పధకాలూ ఊహిం చగల నేర్పరితనం లేదు. అందువల్లనూ, తను నటించిన చిత్రాల స్థాయి అంత యున్నతంగా యుండనందువల్లనూ రామారావు వీగి పోవలసివస్తూంది రామా రావు పై కలాజికల్గా ఆడియన్సులో పైచేయిగా యుండేందుకు కొన్ని స్టంటులు మళ్ళీ ప్రయోగించాలి.

అలనాడు అగ్నిబాధితుల సహాయనిధి, నేషనల్ డిఫెన్సునిధి వంటివి దండేందుకు బయలుదేరి ప్రజల దృష్టిలో దీనబంధువన్న పేరు నార్జించుకున్నట్టుగానే ఏదో ఒక ఘన కార్యం చేసెట్టు తనను నియోగించుకున్న నిర్మాతలకు తన "యిమేజ్" పెంచు కున్నట్టు కనబడాలి. కాకపోతే తన కుమా రుడి పెళ్ళి విషయంలో ఎన్నో విధులను బాధ్యతలను సుగ్రీవాజ్ఞగా భావించి తలను దాల్చిన నిర్మాతలంతా ఉభయ భ్రష్టత్వం చెందినట్టు భావించగలరు!

* * *

భారీ ఎత్తుచిత్రాలు తీయడానికి చాలా సమర్థతయుండాలి. సి. ఎస్. రాజు అటు వంటి సామర్థ్య మున్నందుననే తన రెండవ చిత్రంలో పరిశ్రమలోవున్న ప్రముఖుల నందరనూ నియోగించు కున్నాడు. త్రిలోక్‌చందర్ అంతటి వాడిని దర్శకుడిగా నియోగించాడు. కథ విశేష మైనది. కెమెరాకు ప్రసాద్‌ను నియోగిం చాడు. రామారావుగారి కూటమిలో నిర్మా తలు సామాన్యంగా యిటువంటి జాగ్ర త్తలు వహించరు. పైగా రామారావుగారు విసుక్కుంటారని ఆయన అభీష్టానుసారం పని జరిపి వేస్తున్నారు. ఆయన అనుయా యులే టెక్నీషియన్లుగా వుండటం వల్ల పెదిమి మెదిపేవారే యుండరు. రాజు పిక్చర్‌కు పనిచేసే ప్రసాద్ దక్షిణాదిన భారీ ఎత్తున నిర్మించే చిత్రాలకు మాత్రమే నియోగించుకో బడేదిట్ట. అలాగే త్రిలోక్ చందర్ కూడా. శ్రీ రామారావుకు కూడా వీరియందు గౌరవ భావమున్నందున వారిపై తన నియంతృత్వ పోకడలను కనపరిచే అవకాశముండదు. అందువల్ల అన్ని విధాలా విశిష్టంగా ఈ చిత్రం రూపొందగల దనుట నిర్వివాదాంశం. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు టి. చలపతిరావు, 'మంచిమనిషి' చిత్రం ఆయాక రామారావు నటించిన చిత్రానికి టి. చలపతిరావు సంగీత దర్శ కత్వం నెరపలేదు. టి. చలపతిరావు జనా కర్షణీయమైన బాణీలను కూర్చుటలో అగ్ర గణ్యుడు. రామాలావుగారి కనుసన్నలలో మెలిగే వారెవరూ ఈ యూనిట్‌లో కన బడరు. అందువల్ల చిత్రం ఒకే మూసలో తయారయినట్టు కాకుండా సలక్షణంగా రూపొందుతుందని ఆశించవచ్చు. ఈ చిత్రంలో రామారావు చాలా అందంగా యున్నాడు. అదొక శుభసూచన.

* * *

ఈ మధ్య అంజలీదేవి అల్లుడు ఒకాయన చిత్రం నిర్మించాలని శోభన్‌బాబు వద్దకు వెళ్ళాడట. ఆమె శోభన్‌బాబుకు టెలిఫోన్ చేసి తన బంధుకోటిలో మనిషిని పంపుతూ న్నట్టు చెప్పినదట కూడా. శోభన్‌బాబువద్దకు ఆ మనిషి వెళ్ళగా "శోభన్ తనకాల్‌షీట్ల పొజిషన్ తెలియజేస్తూ పారితోషికం కూడా హెచ్చుగా తీసుకుంటున్నట్టు తెలియజేసి అంజలీదేవి పంపినది కావున తగ్గిస్తున్నా నంటూ కొంత మొత్తం తగ్గించాడట. కొత్త బిచ్చగాడు పొద్దెరుగడన్నట్లుగా అదే పదివేలనుకోని కొత్త నిర్మాత శోభన్ బాబుతో ఒప్పందం కుదుర్చుకుని ఎడ్వాన్సు యిచ్చి అంజలీదేవికి జరిగినది తెలియ జేసాడట! ఆమె నిశ్చేష్టురాలయింది!

(తరువాయి 18 వ పేజీలో)

నాగభూషణం పొలిటికల్ స్పీచ్

పసిపిల్లకు పాలడబ్బా లేదు. ఇంట్లో బియ్యంలేవు. అవిలేవు, ఇవిలేవు, ఏవీ లేవు - అన్నీ నిండుకున్నాయి - అంటూ రెండోభార్య - గంపగయ్యాళి రాధాకుమారి సాధిస్తుంటే - సంతాన భాగ్యుడైన నిర్భాగ్యుడు - నిరుద్యోగి - భూషణం భార్యను ఒక్కసారి కళ్ళల్లోకి చూశాడు. ఒక్క చిరునవ్వు నవ్వాడు.

"కాంతం....మన ఒక్క కుటుంబమే కాదు. మనలాటి నూటికి తొంభై కుటుంబాల దుస్థితి యిది....కాంతం, మనకు ధనం లేకున్నా జనం వున్నారు. మన వెనుక ఎనభై తొమ్మిది కుటుంబాలున్నాయి. మనదే మెజారిటీ. కాకూడదని పెద్దవాళ్ళ ప్రయత్నం. అవుతుందేమోనని మన ఆశ. ఆ ఆశతోనే ఎలక్షన్స్ జరుపుతున్నాం. పాతవాళ్ళు కొత్త బురఖాల్లో కొత్తవాళ్లు పాత ముసుగుల్లో గెలుస్తారు. పదవులకు వస్తారు చూద్దాం. కొత్తవాళ్ళు పాతవాళ్ళవుతారో? పాతవాళ్ళు కొత్తదారి తొక్కుతారో చూద్దాం. మన దేశం బాగుపడే రాతవుందో లేదో చూద్దాం"

దీర్ఘోపన్యాసాన్ని ముగించి సగర్వంగా స్టేజి దిగిన రాజకీయవేత్తలా - భూషణం గబగబా గదిలోకి వెళ్ళాడు. భార్యా పిల్లలూ నిర్ఘాంత పోయి అలానే నిల్చుండిపోయారు.

ఈ రసవత్తర దృశ్యం - భానూ మూవీస్ వారి సంచలన చిత్రం "మాతృప్రేమ" లోనిది. భూషణంగా - వైవిధ్యం గల కొత్త తరహా పాత్రను నటుడు నాగభూషణం ప్రతిభా వంతంగా నటిస్తున్నారు.

శోభన్‌బాబు చంద్రకళ నాగభూషణం సి. హెచ్. నారాయణరావు సంధ్యారాణి రాధాకుమారి మాస్టర్ విశ్వేశ్వరరావు పతకమూరి మొదలగు వారిపై మరికొన్ని రసవత్తర సన్నివేశాలను గత షెడ్యూల్సులో సెల్యూలాయిడ్‌పై మలిచారు.

నిర్మాతలు డి. వివేకానందరెడ్డి రుద్రరాజు సీతారామరాజు దర్శకులు టి. మాధవరావు.

సావిత్రీ యిద్దరు బిడ్డలూ కథ

విశ్వజ్యోతి పిక్చర్సు బేనర్ క్రింద ముస్తాబవుతోన్న చిత్రానికి "ఇద్దరు కొడుకులు" అని నామకరణం నిర్ణయం చేశారు. మానాపురం అప్పారావు దర్శకత్వంలో తయారవుతున్న యీ చిత్రంలో సావిత్రి బి. సరోజాదేవి అనిత రమాప్రభ ఛాయాదేవి రుక్మిణి హరనాథ్ చంద్రమోహన్ రాజబాబు రావికొండలరావు సత్యనారాయణ మున్నగు తారలు నటిస్తున్నారు. తల్లి తనయుల మధ్య మధురమైన మమకారాన్ని మనోహరంగా మలచి రూపొందిస్తున్న "ఇద్దరు కొడుకులు" చిత్రం షెడ్యూల్సు జూలై 15 తేదికల్లా పూర్తి కాగలవు. ఆగస్టు మాసంలో చిత్రాన్ని విడుదల చేస్తారట.

ఈ చిత్రానికి రచన రాజశ్రీ అండ్ సముద్రాల జూనియర్. సంగీతం పెండ్యాల కెమెరా వి. ఎస్. ఆర్. స్వామి.

నిర్మాతలు వి. వి. రాజేంద్రకుమార్ బి. ఏ. కె. సత్యనారాయణ బి. యస్సీ.



(ప్రమోదా ఆర్టువారు (సత్తెనపల్లి) నటులు శ్రీ రాజనాల శ్రీ రావు గోపాలరావులను సన్మానించిన సందర్భంలో తీసిన ఫోటో.

వార్తలు-విశేషాలు

కట్టుబాటులేని పిల్లా - గట్టుతెగిన వాగూ

కయ్యాల కోటయ్య ఏదో చెప్పడంతో పళ్ళు పటపట లాడిస్తున్నాడు కోపాల కోటయ్య. అంతలో రానేవచ్చింది ఒక్కగా నొక్క తల్లిలేని కూతురు సీత - బెదురు బెదురుగా మంచినీళ్ళ బిందెతో.

"ఏమిటా తడిబట్టలు-ఎక్కణ్ణించి- ఆగు మాట్లాడవేం?" గద్దించాడు.

"కాలు జారి నీటికుంటలో పడ్డా నాన్నా...." భయం భయంగా అంది సీత.

"నోర్ముయ్" కోటయ్యలో కోపం మరింత రగిలింది.

"నాన్నా" వణకిపోతోంది సీత.

"అబద్ధాలు కూడా ఆడుతున్నావా? ఈ అవతారంతో నీ వెక్కడినించి వచ్చావో నాకు తెలియదనుకున్నావా? ఈనాడు నీటి గుంటలోనే పడ్డ నీ అమాయకత్వంవల్ల రేపు పెద్ద అగాధంలోనే పడే రోజు వస్తుంది. ఆ నాడు నీకు చేయి అందించి ఆదుకునే వాళ్లెవరూ ఉండరు. నీ వల్ల వంశానికే మాయనిమచ్చ వచ్చి పడ్తుంది" తీక్షణంగా చూశాడు కోటయ్య.

"నాన్నా" భోరుమంది సీత నిరపరాధిలా.

"ఎందుకే ఏడుస్తావ్ - కట్టుబాటులేని పిల్లా- గట్టుతెగిన వాగూ ఒకటే అని మీ అమ్మ మొత్తుకునేది-మీఅమ్మ అన్నపూర్ణ. అందరిచేతా ఉత్తమ ఇల్లాలు అనిపించుకొంది. అలాంటి ఇల్లాలి కడుపున పుట్టిన నాడు నే నెంత సంతోషించానో-ఇప్పుడు అంత ఏడుస్తున్నాను" పొంగుకు వచ్చిన దుఃఖంతో కోటయ్య కదిలిపోయాడు.

"నాన్నా-ఇక నీ మనసుకు ఎప్పుడూ కష్టం కలిగించను నాన్నా" తండ్రిని ప్రాధేయపడినట్లంది-దుఃఖోద్వేగంతో.

తన బిడ్డ దుఃఖాన్ని చూడలేకపోయిన కోటయ్య-"నాకు తెలుసు తల్లీ! వయసొచ్చినా నీవు ఇంకా పసిదానివే - నా పెంపకమే నిన్నిలా చేసింది" అంటూ బిడ్డను పసిబిడ్డలా లాలించాడు కోటయ్య కంట నీరు తుడుచుకుంటూ.

గంభీరమైన యీ సన్నివేశం రవీంద్ర ఆర్టు పిక్చర్స్ వారి "సిసిందీ చిట్టిబాబు" చిత్రంలోనిది. సీతగా శారద కోటయ్యగా గుమ్మడి అత్యద్భుతంగా నటిస్తున్న ఈ దృశ్యాన్ని ప్రసాద్ స్టుడియోలో దర్శకులు సంజీవి ప్రతిభావంతంగా చిత్రీకరించారు.

ఈ చిత్రం ఔట్‌డోర్ షూటింగ్ ముగింపు సందర్భంగా-విజయవాడ మనోరమ హోటల్‌లో నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి పత్రికా గోష్ఠి నిర్వహించారు. లక్ష్మీ ఫిలింస్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ ఉమామహేశ్వరరావ్ గోష్ఠికి అధ్యక్షత వహించారు. లక్ష్మీ ఫిలింస్ మేనేజర్ శ్రీ సీతారామయ్య శ్రీ లక్ష్మణరావ్‌గార్లు హాజరయ్యారు.

శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి ఈ చిత్ర కథను పాత్రల వైశిష్ట్యాన్ని వివరించారు. నటుడు శోభన్‌బాబు తన పాత్రనూ అనుభవాలను తెల్పారు.

మరణం శరీరానికేగాని జీవికి కాదన్న పునర్జన్మ రహస్యాన్ని పటుతరమైన కథా సంవిధానంతో తెలిపే యీ చక్కని కుటుంబ గాథా చిత్రంలో- బాల హీరోగా మాష్టర్ ప్రభాకర్ మరోసారి అత్యద్భుతంగా నటిస్తున్నాడు.

కథ, మాటలు పినిసెట్టి. చక్కని సరాగాలు టి. చలపతిరావ్ కూర్చారు.

ప్రొడక్షన్ కంట్రోలర్ దండమూడి కోటేశ్వరరావ్.

సహనిర్మాత జి. ఎల్. బాబు నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి దర్శకులు ఎ. సంజీవి. విడుదల లక్ష్మీ ఫిలింస్.

చిత్రకళా ఫిలిమ్స్‌వారి "ప్రొడక్షన్స్ నెం 1"

నిర్మాత శ్రీ నందమూరి సాంబశివరావు చిత్రకళా ఫిలింస్ పతాకం క్రింద నిర్మిస్తోన్న ప్రథమ రంగుల చిత్రానికి ఏప్రిల్ ఒకటవ తేదీ ఉదయం 9 గంటలకు వాహినీ స్టూడియోలో శోభాయమానంగా రూపొందించబడిన జమీందారు పరంధామయ్య భవనం సెట్ మీద షూటింగు ప్రారంభోత్సవము వైభవముగా జరిగినది. సికింద్రాబాదు నుంచి విచ్చేసిన డాక్టర్ శ్రీ యు. రామవర్మ కెమెరా స్విచ్ ఆన్ జేశారు. శ్రీ పిండిగంటి సత్యనారాయణ క్లాప్ కొట్టారు.

శ్రీ దాశరథి వ్రాసిన రెండు డ్యూయెట్ పాటలలో ముందుగా ఒక పాటను శోభన్‌బాబు చంద్రకళలపై అవుట్‌డోర్‌లో చిత్రీకరించుటకు పూనుకున్నారు. షెడ్యూలు మే నెల 10 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు అవుట్‌డోర్‌లోనూ ఇన్‌డోర్‌లోనూ జరిగినవి. శ్రీ నందమూరి రమేష్ దర్శకత్వంలో రూపొందుతున్న యీ తాజా చిత్రంలోని పాటలకు సంగీత దర్శకుడు టి. చలపతిరావు. అడుగడుగునా సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తే క్రైమ్ కథా గమనంగల యీ కమనీయ చిత్రంలో— శోభన్‌బాబు రాజుబాబు సత్యనారాయణ త్యాగరాజు రావి కొండలరావు చంద్రకళ జ్యోతిలక్ష్మి నటిస్తున్నారు. సంభాషణలు టి. పి. మహారథి. కెమెరా ఎస్. వెంకటరత్నం పంపిణీదారులు ఆంధ్రకు జయలక్ష్మి పిక్చర్స్.

నాగభూషణం పొలిటికల్ స్పీచ్

పసిపిల్లకు పాలడబ్బా లేదు. ఇంట్లో బియ్యంలేవు. అవిలేవు, ఇవిలేవు, ఏవీ లేవు - అన్నీ నిండుకున్నాయి - అంటూ రెండోభార్య - గంపగయ్యాళి రాధాకుమారి సాధిస్తుంటే - సంతాన భాగ్యుడైన నిర్భాగ్యుడు - నిరుద్యోగి - భూషణం భార్యను ఒక్కసారి కళ్ళల్లోకి చూశాడు. ఒక్క చిరునవ్వు నవ్వాడు.

"కాంతం....మన ఒక్క కుటుంబమే కాదు. మనలాటి నూటికి తొంభై కుటుంబాల దుస్థితి యిది....కాంతం, మనకు ధనం లేకున్నా జనం వున్నారు. మన వెనుక ఎనభై తొమ్మిది కుటుంబాలున్నాయి. మనదే మెజారిటీ. కాకూడదని పెద్దవాళ్ళ ప్రయత్నం. అవుతుందేమోనని మన ఆశ. ఆ ఆశతోనే ఎలక్షన్స్ జరుపుతున్నాం. పాతవాళ్ళు కొత్త బురఖాల్లో కొత్తవాళ్ళ పాత ముసుగుల్లో గెలుస్తారు. పదవులకు వస్తారు చూద్దాం. కొత్తవాళ్ళు పాతవాళ్ళవుతారో? పాతవాళ్ళు కొత్తదారి తొక్కుతారో చూద్దాం. మన దేశం బాగుపడే రాతవుందో లేదో చూద్దాం"

దీర్ఘోపన్యాసాన్ని ముగించి సగర్వంగా స్టేజి దిగిన రాజకీయవేత్తలా - భూషణం గబగబా గదిలోకి వెళ్ళాడు. భార్యా పిల్లలూ నిర్ఘాంత పోయి అలానే నిల్చుండిపోయారు.

ఈ రసవత్తర దృశ్యం - భానూ మూవీస్ వారి సంచలన చిత్రం "మాతృప్రేమ" లోనిది. భూషణంగా - వైవిధ్యం గల కొత్త తరహా పాత్రను నటుడు నాగభూషణం ప్రతిభా వంతంగా నటిస్తున్నారు.

శోభన్‌బాబు చంద్రకళ నాగభూషణం సి. హెచ్. నారాయణరావు సంధ్యారాణి రాధాకుమారి మాస్టర్ విశ్వేశ్వరరావు పతకమూరి మొదలగు వారిపై మరికొన్ని రసవత్తర సన్నివేశాలను గత షెడ్యూల్సులో సెల్యూలాయిడ్‌పై మలిచారు.

నిర్మాతలు డి. వివేకానందరెడ్డి రుద్రరాజు సీతారామరాజు దర్శకులు టి. మాధవరావు.

సావిత్రీ యిద్దరు బిడ్డలూ కథ

విశ్వజ్యోతి పిక్చర్సు బేనర్ క్రింద ముస్తాబవుతోన్న చిత్రానికి "ఇద్దరు కొడుకులు'' అని నామకరణం నిర్ణయం చేశారు. మానాపురం అప్పారావు దర్శకత్వంలో తయారవుతున్న యీ చిత్రంలో సావిత్రి బి. సరోజాదేవి అనిత రమాప్రభ ఛాయాదేవి రుక్మిణి హరనాథ్ చంద్రమోహన్ రాజబాబు రావికొండలరావు సత్యనారాయణ మున్నగు తారలు నటిస్తున్నారు. తల్లి తనయుల మధ్య మధురమైన మమకారాన్ని మనోహరంగా మలచి రూపొందిస్తున్న "ఇద్దరు కొడుకులు" చిత్రం షెడ్యూల్సు జూలై 15 తేదీకల్లా పూర్తికాగలవు. ఆగస్టు మాసంలో చిత్రాన్ని విడుదల చేస్తారట.

ఈ చిత్రానికి రచన రాజశ్రీ అండ్ సముద్రాల జూనియర్. సంగీతం పెండ్యాల కెమెరా వి. ఎస్. ఆర్. స్వామి.

నిర్మాతలు వి. వి. రాజేంద్రకుమార్ బి. ఏ. కె. సత్యనారాయణ బి. యస్సీ.



ప్రమోదా ఆర్ట్సువారు (సత్తెనపల్లి) నటులు శ్రీ రాజనాల శ్రీ రావు గోపాలరావులను సన్మానించిన సందర్భంలో తీసిన ఫొటో.

వార్తలు-విశేషాలు

కట్టుబాటులేని పిల్లా - గట్టుతెగిన వాగూ

కయ్యాల కోటయ్య ఏదో చెప్పడంతో పళ్ళు పటపట లాడిస్తున్నాడు కోపాల కోటయ్య. అంతలో రానేవచ్చింది ఒక్కగా నొక్క తల్లిలేని కూతురు సీత - బెదురు బెదురుగా మంచినీళ్ళ బిందెతో.

"ఏమిటా తడిబట్టలు-ఎక్కణ్ణించి- ఆగు మాట్లాడవేం?" గద్దించాడు.

"కాలు జారి నీటికుంటలో పడ్డా నాన్నా...." భయం భయంగా అంది సీత.

"నోర్ముయ్" కోటయ్యలో కోపం మరింత రగిలింది.

"నాన్నా" వణకిపోతోంది సీత.

"అబద్ధాలు కూడా ఆడుతున్నావా? ఈ అవతారంతో నీ వెక్కడినించి వచ్చావో నాకు తెలియదనుకున్నావా? ఈనాడు నీటి గుంటలోనే పడ్డ నీ అమాయకత్వంవల్ల రేపు పెద్ద అగాధంలోనే పడే రోజు వస్తుంది. ఆ నాడు నీకు చేయి అందించి ఆదుకునే వాళ్లెవరూ ఉండరు. నీ వల్ల వంశానికే మాయనిమచ్చ వచ్చి పడ్తుంది" తీక్షణంగా చూశాడు కోటయ్య.

"నాన్నా" భోరుమంది సీత నిరపరాధిలా.

"ఎందుకే ఏడుస్తావ్ - కట్టుబాటులేని పిల్లా- గట్టుతెగిన వాగూ ఒకటే అని మీ అమ్మ మొత్తుకునేది-మీఅమ్మ అన్నపూర్ణ. అందరిచేతా ఉత్తమ ఇల్లాలు అనిపించుకొంది. అలాంటి ఇల్లాలి కడుపున పుట్టిననాడు నే నెంత సంతోషించానో-ఇప్పుడు అంత ఏడుస్తున్నాను" పొంగుకు వచ్చిన దుఃఖంతో కోటయ్య కదిలిపోయాడు.

"నాన్నా-ఇక నీ మనసుకు ఎప్పుడూ కష్టం కలిగించను నాన్నా" తండ్రిని ప్రాధేయపడినట్లుంది-దుఃఖోద్వేగంతో.

తన బిడ్డ దుఃఖాన్ని చూడలేకపోయిన కోటయ్య-"నాకు తెలుసు తల్లీ! వయసొచ్చినా నీవు ఇంకా పసిదానివే - నా పెంపకమే నిన్నిలా చేసింది" అంటూ బిడ్డను పసిబిడ్డలా లాలించాడు కోటయ్య కంట నీరు తుడుచుకుంటూ.

గంభీరమైన యీ సన్నివేశం రవీంద్ర ఆర్టు పిక్చర్స్ వారి "సిసింద్రీ చిట్టిబాబు'' చిత్రంలోనిది. సీతగా శారద కోటయ్యగా గుమ్మడి అత్యద్భుతంగా నటిస్తున్న ఈ దృశ్యాన్ని ప్రసాద్ స్టుడియోలో దర్శకులు సంజీవి ప్రతిభావంతంగా చిత్రీకరించారు.

ఈ చిత్రం ఔట్‌డోర్ షూటింగ్ ముగింపు సందర్భంగా-విజయవాడ మనోరమ హోటల్‌లో నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి పత్రికా గోష్ఠి నిర్వహించారు. లక్ష్మీ ఫిలింస్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ ఉమామహేశ్వరరావ్ గోష్ఠికి అధ్యక్షత వహించారు. లక్ష్మీ ఫిలింస్ మేనేజర్ శ్రీ సీతారామయ్య శ్రీ లక్ష్మణరావ్‌గార్లు హాజరయ్యారు.

శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి ఈ చిత్రకథను పాత్రల వైశిష్ట్యాన్ని వివరించారు. నటుడు శోభన్‌బాబు తన పాత్రనూ అనుభవాలను తెల్పారు.

మరణం శరీరానికేగాని జీవికి కాదన్న పునర్జన్మ రహస్యాన్ని పటుతరమైన కథా సంవిధానంతో తెలిపే యీ చక్కని కుటుంబ గాథా చిత్రంలో- బాల హీరోగా మాష్టర్ ప్రభాకర్ మరోసారి అత్యద్భుతంగా నటిస్తున్నాడు.

కథ, మాటలు పినిసెట్టి. చక్కని సరాగాలు టి. చలపతిరావ్ కూర్చారు.


ప్రొడక్షన్ కంట్రోలర్ దండమూడి కోటేశ్వరరావ్.

సహనిర్మాత జి. ఎల్. బాబు నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి దర్శకులు ఎ. సంజీవి. విడుదల లక్ష్మీ ఫిలింస్.

చిత్రకళా ఫిలిమ్స్‌వారి "ప్రొడక్షన్స్ నెం 1"

నిర్మాత శ్రీ నందమూరి సాంబశివరావు చిత్రకళా ఫిలింస్ పతాకం క్రింద నిర్మిస్తోన్న ప్రథమ రంగుల చిత్రానికి ఏప్రిల్ ఒకటవ తేదీ ఉదయం 9 గంటలకు వాహినీ స్టూడియోలో శోభాయమానంగా రూపొందించబడిన జమీందారు పరంధామయ్య భవనం సెట్ మీద షూటింగు ప్రారంభోత్సవము వైభవముగా జరిగినది. సికింద్రాబాదు నుంచి విచ్చేసిన డాక్టర్ శ్రీ యు. రామవర్మ కెమెరా స్విచ్ ఆన్ జేశారు. శ్రీ పిండిగంటి సత్యనారాయణ క్లాప్ కొట్టారు.

శ్రీ దాశరధి వ్రాసిన రెండు డ్యూయెట్ పాటలలో ముందుగా ఒక పాటను శోభన్‌బాబు చంద్రకళలపై అవుట్‌డోర్‌లో చిత్రీకరించుటకు పూనుకున్నారు. షెడ్యూలు మే నెల 10 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు అవుట్‌డోర్‌లోనూ ఇన్‌డోర్‌లోనూ జరిగినవి. శ్రీ నందమూరి రమేష్ దర్శకత్వంలో రూపొందుతున్న యీ తాజా చిత్రంలోని పాటలకు సంగీత దర్శకుడు టి. చలపతిరావు. అడుగడుగునా సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తే క్రైమ్ కథాగమనంగల యీ కమనీయ చిత్రంలో— శోభన్‌బాబు రాజుబాబు సత్యనారాయణ త్యాగరాజు రావి కొండలరావు చంద్రకళ జ్యోతిలక్ష్మి నటిస్తున్నారు. సంభాషణలు టి. పి. మహారధి. కెమెరా ఎస్. వెంకటరత్నం పంపిణీదారులు ఆంధ్రకు జయలక్ష్మి పిక్చర్స్.



సూళ్లూరుపేట బాపూజీ ట్యుటోరియల్ కాలేజీ 17 వ వార్షికోత్సవం సందర్భంగా స్థానికులు శ్రీ రాజుబాబునూ ప్రసన్న రాణినీ మెరుపు కళాచిత్ర పత్రికాధిపతులు శ్రీకృష్ణ ఆర్. యం. ఆంజనేయులుగార్లను సన్మానించిన సందర్భంలో తీసిన ఫొటో. చిత్రభాను బ్రహ్మానందరావ్‌గారు ప్రసంగిస్తున్న ఘట్టం.

బాపూజీ ట్యుటోరియల్ స్కూలు 17-వ వార్షికోత్సవం

సూళ్ళూరుపేటలో బాపూజీ ట్యుటోరియల్ స్కూలు పదిహేడవ వార్షికోత్సవం మార్చి 28 తేదీ సాయంకాలం- సూళ్ళూరుపేట 'కళాక్షేత్రం'లో అత్యంత వైభవముగా జరిగింది.

ఈ వార్షికోత్సవములో పాల్గొనుటకు సినీహాస్యనటుడు శ్రీ రాజబాబు సినీతార కుమారి ప్రసన్నరాణి 'మెరుపు' పత్రిక సంపాదకుడు- ప్రకృతి నాటకకళా పరిషత్ రిజిష్టరు స్థాపకులు శ్రీ శ్రీ కృష్ణ చిత్రభాను రేరాణి పత్రికల సంపాదకులు శ్రీ కొలను బ్రహ్మానందరావు తదితరులు మద్రాసు నుండి వచ్చి—ముందుగా సూళ్ళూరుపేట గ్రామదేవత శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరీ గుడికి చేరుకుని దేవతకు పూజలు జరిపిరి. శ్రీ చెంగాళమ్మ దేవస్థాన సత్రానికి రాజబాబు దంపతులు వంటసామానులు విరాళంగా యిచ్చి దేవతలకు పూజచేశారు. వేదికను అలంకరించిన శ్రీ రాజబాబుకు కుమారి ప్రసన్నరాణికి శ్రీ శ్రీకృష్ణకు 'కళాచిత్ర' పత్రిక సంపాదకుడు శ్రీ ఆర్. యం. ఆంజనేయులకు—బాపూజీ ట్యుటోరియల్ స్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ ఎం. ఏ. రషీద్‌గారు దుశ్శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.

వక్తలుగా సభను అలంకరించిన శ్రీ కొలను బ్రహ్మానందరావు శ్రీ అయితా ఆనంద కృష్ణయ్య సభారంజకంగా వుపన్యసించారు.

సన్మాన గ్రహీత శ్రీ కృష్ణగారు—సన్మానానికి సమాధానమిస్తూ బాపూజీ ట్యుటోరియల్ స్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ ఎం.ఏ. రషీద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆ ఆనంద సందర్భంలోనే తన తొలి ఏకపాత్రాభినయ రచన 'వల్లకాటి శివయ్య'కు రంగస్థలం మీద ప్రాణప్రతిష్ఠ చేసిన శ్రీ పి. వి. రమణమూర్తిని వేదికమీదికి ఆహ్వానించి రజిత పతకమును సమర్పించిరి. సూళ్లూరుపేటలో ఉపిపి హోటల్‌ను నూతనంగా ప్రారంభించి నడుపుతున్న శ్రీ ఎస్. ఇబ్రహీంకు దీర్ఘ హర్షధ్వానాల మధ్య ఒక వినోదమైన బొమ్మను బహూకరించారు.

అమృతా ఫిలింస్ "చెల్లెలి కాపురం"

ప్రముఖ సినీ నటుడు ఎం. బాలయ్య సమర్పించు "చెల్లెలి కాపురం" యిప్పటికి 15 రీళ్ళ చిత్రం పూర్తయింది. గత మాసం మైసూరు బృందావనంలో—

"కనుల ముందు నీవుంటే
కవిత పొంగి పారదా"

అంటూ శోభన్‌బాబు వాణిశ్రీ లిరువురూ కలసి కమనీయంగా పాడుకుంటూ స్వప్న విహారం జరిపిన దృశ్యాల్ని చిత్రీకరించారు. ఇప్పటికి 4 పాటలను 4 గేయాలను పిక్చరైజ్ చేశారు. ఏప్రిల్ నెలాఖరులోగా ఈ చిత్రాన్ని పూర్తి చేయాలని సంకల్పం. మణిమాలపై ఒక పాటను అటుపై రెండు మూడు సీనులను చిత్రీకరించటంతో చిత్ర నిర్మాణం పూర్తి కాగలదు. అన్నా చెల్లెళ్ళ అనురాగాల్ని యితివృత్తంగా తీసుకొని అమృతా ఫిలింస్‌వారు యీ "చెల్లెలి కాపురం" చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాతలు బి. కృష్ణస్వామి ఏ. సూర్యనారాయణ. వాణిశ్రీ పి. నాగభూషణం మణిమాల అల్లు రామలింగయ్య సంధ్యారాణి ఛాయాదేవి మీనాకుమారి నిర్మల కె. వి. చలం పొట్టి ప్రసాద్, మోతుకూరి సత్యం నల్ల రామమూర్తి సీతారాం రావు గోపాలరావు డా. శివరామకృష్ణయ్య డా. రమేష్ మున్నగువారు నటిస్తున్న యీ చిత్రములో కె. సత్యనారాయణ చంద్రమోహన్ అతిథినటులు. శ్రీ ఎం. బాలయ్య రూపొందించిన యీ చిత్ర కథకు శ్రీ గొల్లపూడి సంభాషణలు. సంగీతం కె. వి. మహదేవన్. కెమెరా ఎస్. ఎస్. లాల్. స్క్రీన్‌ప్లే దర్శకత్వం కె. విశ్వనాథ్. శ్రీ ఫిలింస్ విడుదల.

మధు పిక్చర్స్ పరోపకారి

ఇది క్రైం చిత్ర యుగం. ఐతే క్రైంతోపాటు చక్కని సెంటిమెంటు కూడా జతపరచి మధు పిక్చర్‌వారు సమర్పిస్తున్న "పరోపకారి" అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకర్షించే చిత్రం.

అనాదిగా మన సమాజంలో రెండు వర్గాలు (ధనిక పేద) ఉంటూనే వచ్చాయ్. ఉంటాయి కూడా. యీ రెండు వర్గాల మధ్య పరంపరానుగతంగా వస్తున్న వర్గ పోరాటం యీ చిత్రంలో చక్కని సందేశంతోపాటు పొందుపరచబడింది. జన్మతః శ్రీమంతుడై యుండి పేదసాదలకోసం వారి సక్రమమైన హక్కులకోసం కన్న తండ్రిని కూడా ఎదిరించి ఇల్లు విడిచిన కథానాయకుడు మాట పుట్టింపుతో పెంచిన మమకారం తుంచుకొని యిల్లువదలిన కథానాయిక - యీ ఇద్దరి విచిత్ర కలయికా యీ చిత్రానికి చక్కని రసానుభూతి. హృదయంలేని దొంగల ముఠాలు మంచికి పేరు పడ్డ కథానాయకుడు వెన్ను జలదరించే ముష్టి యుద్ధాలు గుండెల్ని చీల్చుకుపోయే రివాల్వర్ గుండ్లు ప్రేక్షకులను ఊపిరి పీల్చుకోనివ్వని అనేక సాహస కృత్యాలు శరీరాన్ని పులకింపజేసే ప్రఖ్యాత నటీమణి విజయలలిత నైట్ క్లబ్ నృత్యాలు దారుణ హత్యలు మారణ హోమాలు భయంకరమైనమిస్టరీ అడుగడుగునా నిండిన చక్కని సస్పెన్స్ చిత్రం "పరోపకారి."

ఆంధ్ర ప్రేక్షకుల అభిమాన నటి విజయలలితతోపాటు యీ చిత్రంలో ప్రముఖ నటుడు రాజ్‌కుమార్ ప్రఖ్యాత నటీమణి జయంతి నాగప్ప సంపత్ మొదలైన సుప్రసిద్ధ తారాగణంతో అతిత్వరలో ఆంధ్రదేశం అంతటా విడుదల కానున్న యీ చిత్రంలో వర్ధమాన సంగీత దర్శకుడు శ్రీ ఉపేంద్రకుమార్ స్వరలహరి సమకూర్చిన పాటలు చాలాకాలంవరకూ ఆంధ్ర ప్రేక్షకులు మరచిపోరని చెప్పటంలో అతిశయోక్తి లేదు. ప్రముఖ రచయిత శ్రీ కొడాలి గోపాల్‌రావు రచన నిర్వహణ జంట బాధ్యతలను నిర్వహించిన యీ చిత్రానికి దర్శకుడు శ్రీ వై. ఆర్. స్వామి.



సరుకున్న ఆడ పిల్లలందరూ తడిపి చూపిస్తున్నారీమధ్య. వాణిశ్రీకున్నమాత్రం సరుకు నాకు లేదా చూడండి అంటోంది గీతాంజలి "మిడతంభొట్లు"లో!

విడుదలైన మరో ఎన్. టి. ఆర్. చిత్రం రైతు బిడ్డ


పల్లె ప్రకృతి సౌందర్యంతో పసందుగా రూపొందిన లక్ష్మీకళా చిత్ర వారి "రైతు బిడ్డ"మే మాసంలో విడుదల అయింది. ఎంతో చక్కటి కమనీయ కథాగమనంగల ఈ అత్యుత్తమ చిత్రంలో ఎన్. టి. రామారావు రైతుబిడ్డ రాముడు పాత్రను నటించారు. జగ్గయ్య వాణిశ్రీ అనూరాధ రాజబాబు రాజనాల సత్యనారాయణ అల్లు రామలింగయ్య శ్రీధర్ శాంతకుమారి ఛాయాదేవి ప్రసన్నరాణి ప్రభృతులు నటించిన ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే దర్శకత్వం బి. ఏ. సుబ్బారావు. నిర్మాణ నిర్వహణ మేడా వెంకటరమణమూర్తి రచన పినిశెట్టి సంగీతం ఎస్. హనుమంతరావు నృత్యం జెమిని రాజు కెమెరా జె. సత్యనారాయణ. నిర్మాత కోట్ల వెంకట్రామయ్య.

'నేనూ మనిషినే'

మోడరన్ థియేటర్స్ చిత్రం "నేనూ మనిషినే" షూటింగ్ పూర్తయి సెన్సారుకు సిద్ధమౌతూంది.

గుమ్మడి కృష్ణ కాంచన సత్యనారాయణ బేబి శ్రీదేవి కె. వి. చలం జయకృష్ణ మొదలగువారుపాల్గొన్న క్లయిమాక్స్ దృశ్యాల్ని దర్శకులు అత్యంత సహజంగా చిత్రీకరించడం జరిగింది.

సంభాషణలను రాజశ్రీ వ్రాయగా వీనులవిందైన సంగీతాన్ని వేదా కూర్చారు. దర్శకత్వం జి. వి. ఆర్. శేషగిరిరావు.



సూళ్లూరుపేట బాపూజీ ట్యుటోరియల్ కాలేజీ 17 వ వార్షికోత్సవం సందర్భంగా స్థానికులు శ్రీ రాజుబాబునూ ప్రసన్న రాణినీ మెరుపు కళాచిత్ర పత్రికాధిపతులు శ్రీకృష్ణ ఆర్. యం. ఆంజనేయులుగార్లను సన్మానించిన సందర్భంలో తీసిన ఫొటో. చిత్రభాను బ్రహ్మానందరావ్‌గారు ప్రసంగిస్తున్న ఘట్టం.

బాపూజీ ట్యుటోరియల్ స్కూలు 17-వ వార్షికోత్సవం

సూళ్ళూరుపేటలో బాపూజీ ట్యుటోరియల్ స్కూలు పదిహేడవ వార్షికోత్సవం మార్చి 28 తేదీ సాయంకాలం- సూళ్ళూరుపేట 'కళాక్షేత్రం'లో అత్యంత వైభవముగా జరిగింది.

ఈ వార్షికోత్సవములో పాల్గొనుటకు సినీహాస్యనటుడు శ్రీ రాజబాబు సినీతార కుమారి ప్రసన్నరాణి 'మెరుపు' పత్రిక సంపాదకుడు- ప్రకృతి నాటకకళా పరిషత్ రిజిష్టర్డు స్థాపకులు శ్రీ శ్రీ కృష్ణ చిత్రభాను రేరాణి పత్రికల సంపాదకులు శ్రీ కొలను బ్రహ్మానందరావు తదితరులు మద్రాసు నుండి వచ్చి—ముందుగా సూళ్ళూరుపేట గ్రామదేవత శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరీ గుడికి చేరుకుని దేవతకు పూజలు జరిపిరి. శ్రీ చెంగాళమ్మ దేవస్థాన సత్రానికి రాజబాబు దంపతులు వంటసామానులు విరాళంగా యిచ్చి దేవతలకు పూజచేశారు. వేదికను అలంకరించిన శ్రీ రాజబాబుకు కుమారి ప్రసన్నరాణికి శ్రీ శ్రీకృష్ణకు 'కళాచిత్ర' పత్రిక సంపాదకుడు శ్రీ ఆర్. యం. ఆంజనేయులకు—బాపూజీ ట్యుటోరియల్ స్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ ఎం. ఏ. రషీద్‌గారు దుశ్శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.

వక్తలుగా సభను అలంకరించిన శ్రీ కొలను బ్రహ్మానందరావు శ్రీ అయితా ఆనంద కృష్ణయ్య సభారంజకంగా వుపన్యసించారు.

సన్మాన గ్రహీత శ్రీ కృష్ణగారు—సన్మానానికి సమాధానమిస్తూ బాపూజీ ట్యుటోరియల్ స్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ ఎం.ఏ. రషీద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆ ఆనంద సందర్భంలోనే తన తొలి ఏకపాత్రాభినయ రచన 'వల్లకాటి శివయ్య'కు రంగస్థలం మీద ప్రాణప్రతిష్ఠ చేసిన శ్రీ పి. వి. రమణమూర్తిని వేదికమీదికి ఆహ్వానించి రజిత పతకమును సమర్పించిరి.

సూళ్లూరుపేటలో ఉపిపి హోటల్‌ను నూతనంగా ప్రారంభించి నడుపుతున్న శ్రీ ఎస్. ఇబ్రహీంకు దీర్ఘ హర్షధ్వానాల మధ్య ఒక వినోదమైన బొమ్మను బహూకరించారు.

అమృతా ఫిలింస్ "చెల్లెలి కాపురం"

ప్రముఖ సినీ నటుడు ఎం. బాలయ్య సమర్పించు "చెల్లెలి కాపురం" యిప్పటికి 15 రీళ్ళ చిత్రం పూర్తయింది. గత మాసం మైసూరు బృందావనంలో—

"కనుల ముందు నీవుంటే
కవిత పొంగి పారదా"

అంటూ శోభన్‌బాబు వాణిశ్రీ లిరువురూ కలసి కమనీయంగా పాడుకుంటూ స్వప్న విహారం జరిపిన దృశ్యాల్ని చిత్రీకరించారు. ఇప్పటికి 4 పాటలను 4 గేయాలను పిక్చరైజ్ చేశారు. ఏప్రిల్ నెలాఖరులోగా ఈ చిత్రాన్ని పూర్తి చేయాలని సంకల్పం. మణిమాలపై ఒక పాటను అటుపై రెండు మూడు సీనులను చిత్రీకరించటంతో చిత్ర నిర్మాణం పూర్తి కాగలదు. అన్నా చెల్లెళ్ళ అనురాగాల్ని యితివృత్తంగా తీసుకొని అమృతా ఫిలింస్‌వారు యీ "చెల్లెలి కాపురం" చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాతలు బి. కృష్ణస్వామి ఏ. సూర్యనారాయణ. వాణిశ్రీ పి. నాగభూషణం మణిమాల అల్లు రామలింగయ్య సంధ్యారాణి ఛాయాదేవి మీనాకుమారి నిర్మల కె. వి. చలం పొట్టి ప్రసాద్, మోతుకూరి సత్యం నల్ల రామమూర్తి సీతారాం రావు గోపాలరావు డా. శివరామకృష్ణయ్య డా. రమేష్ మున్నగువారు నటిస్తున్న యీ చిత్రములో కె. సత్యనారాయణ చంద్రమోహన్ అతిధినటులు. శ్రీ ఎం. బాలయ్య రూపొందించిన యీ చిత్ర కథకు శ్రీ గొల్లపూడి సంభాషణలు. సంగీతం కె. వి. మహదేవన్. కెమెరా ఎస్. ఎస్. లాల్. స్క్రీన్‌ప్లే దర్శకత్వం కె. విశ్వనాథ్. శ్రీ ఫిలింస్ విడుదల.

మధు పిక్చర్స్ పరోపకారి

ఇది క్రైం చిత్ర యుగం. ఐతే క్రైంతోపాటు చక్కని సెంటిమెంటు కూడా జతపరచి మధు పిక్చర్‌వారు సమర్పిస్తున్న "పరోపకారి" అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకర్షించే చిత్రం.

అనాదిగా మన సమాజంలో రెండు వర్గాలు (ధనిక పేద) ఉంటూనే వచ్చాయ్. ఉంటాయి కూడా. యీ రెండు వర్గాల మధ్య పరంపరానుగతంగా వస్తున్న వర్గ పోరాటం యీ చిత్రంలో చక్కని సందేశంతోపాటు పొందుపరచబడింది. జన్మతః శ్రీమంతుడై యుండి పేదసాదలకోసం వారి సక్రమమైన హక్కులకోసం కన్న తండ్రిని కూడా ఎదిరించి ఇల్లు విడిచిన కథానాయకుడు మాట పుట్టింపుతో పెంచిన మమకారం తుంచుకొని యిల్లువదలిన కథానాయిక - యీ ఇద్దరి విచిత్ర కలయికా యీ చిత్రానికి చక్కని రసానుభూతి. హృదయంలేని దొంగల ముఠాలు మంచికి పేరు పడ్డ కథానాయకుడు వెన్ను జలదరించే ముష్టి యుద్ధాలు గుండెల్ని చీల్చుకుపోయే రివాల్వర్ గుండ్లు ప్రేక్షకులను ఊపిరి పీల్చుకోనివ్వని అనేక సాహస కృత్యాలు శరీరాన్నిపులకింపజేసే ప్రఖ్యాత నటీమణి విజయిలలిత నైట్ క్లబ్ నృత్యాలు దారుణ హత్యలు మారణ హోమాలు భయంకరమైనమిస్టరీ అడుగడుగునా నిండిన చక్కని సస్పెన్స్ చిత్రం "పరోపకారి."

ఆంధ్ర ప్రేక్షకుల అభిమాన నటి విజయలలితతోపాటు యీ చిత్రంలో ప్రముఖ నటుడు రాజ్‌కుమార్ ప్రఖ్యాత నటీమణి జయంతి నాగప్ప సంపత్ మొదలైన సుప్రసిద్ధ తారాగణంతో అతిత్వతలో ఆంధ్రదేశం అంతటా విడుదల కానున్న యీ చిత్రంలో వర్ధమాన సంగీత దర్శకుడు శ్రీ ఉపేంద్రకుమార్ స్వరలహరి సమకూర్చిన పాటలు చాలాకాలంవరకూ ఆంధ్ర ప్రేక్షకులు మరచిపోరని చెప్పటంలో అతిశయోక్తి లేదు. ప్రముఖ రచయిత శ్రీ కొడాలి గోపాల్‌రావు రచన నిర్వహణ జంట బాధ్యతలను నిర్వహించిన యీ చిత్రానికి దర్శకుడు శ్రీ వై. ఆర్. స్వామి.



సరుకున్న ఆడ పిల్లలందరూ తడిపి చూపిస్తున్నారీమధ్య. వాణిశ్రీకున్నమాత్రం సరుకు నాకు లేదా చూడండి అంటోంది గీతాంజలి "మిడతంభొట్లు"లో!

విడుదలైన మరో ఎన్. టి. ఆర్. చిత్రం రైతు బిడ్డ

పల్లె ప్రకృతి సౌందర్యంతో పసందుగా రూపొందిన లక్ష్మీకళా చిత్ర వారి "రైతు బిడ్డ"మే మాసంలో విడుదల అయింది. ఎంతో చక్కటి కమనీయ కథాగమనంగల ఈ అత్యుత్తమ చిత్రంలో ఎన్. టి. రామారావు రైతుబిడ్డ రాముడు పాత్రను నటించారు. జగ్గయ్య వాణిశ్రీ అనూరాధ రాజబాబు రాజనాల సత్యనారాయణ అల్లు రామలింగయ్య శ్రీధర్ శాంతకుమారి ఛాయాదేవి ప్రసన్నరాణి ప్రభృతులు నటించిన ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే దర్శకత్వం బి. ఏ. సుబ్బారావు. నిర్మాణ నిర్వహణ మేడా వెంకటరమణమూర్తి రచన పినిశెట్టి సంగీతం ఎస్. హనుమంతరావు నృత్యం జెమిని రాజు కెమెరా జె. సత్యనారాయణ. నిర్మాత కోట్ల వెంకట్రామయ్య.

'నేనూ మనిషినే'

మోడరన్ థియేటర్స్ చిత్రం "నేనూ మనిషినే" షూటింగ్ పూర్తయి సెన్సారుకు సిద్ధమౌతూంది.

గుమ్మడి కృష్ణ కాంచన సత్యనారాయణ బేబి శ్రీదేవి కె. వి. చలం జయకృష్ణ మొదలగువారుపాల్గొన్న క్లయిమాక్స్ దృశ్యాల్ని దర్శకులు అత్యంత సహజంగా చిత్రీకరించడం జరిగింది.

సంభాషణలను రాజశ్రీ వ్రాయగా వీనుల విందైన సంగీతాన్ని వేదా కూర్చారు. దర్శకత్వం జి. వి. ఆర్. శేషగిరిరావు.

అఖండ విజయాలు సాధించినవారందరూ అభినందనీయులే: కొందరే కాదుగదా!

గత కాగడాలో శ్రీ సి. యస్. రావు ఛాలంజీ తర్వాత శ్రీ యం. ఎస్. రెడ్డి (శ్రీకృష్ణ విజయం నిర్మాత) జవాబుగా ఒక పత్రికా ప్రకటన యిచ్చారు. అందులోని ప్రధాన సారాంశం కాగడా మీద అభియోగం!

"ఎప్పుడో అయిదు నెలల క్రిందటి విషయాన్ని యీరోజు శర్మగారు (కాగడా) పెద్ద హెడ్డింగుతో వేయడంలో ఉద్దేశం ఏమిటో అర్ధంకావడంలేదు." అనీ "శ్రీకృష్ణ విజయం విడుదలై అయిదు నెలలు అవుతోంది. నా ఉపన్యాసాన్ని అన్ని పత్రికలూ ప్రకటించాయి. ఎవరూ దానిపై విమర్శ చేయలేదు. ఈ రోజు ఆ ఉపన్యాసంపై చర్చ లేపడంలో పత్రికల అభిప్రాయ లేమిటో నాకు అర్థం కావడం లేదు" అంటూ శ్రీ రెడ్డిగారు ఆ అయిదు నెలల క్రిందటి ఉపన్యాసానికే యీ రోజున మరింత చర్చ జరగడానికి అవకాశం యిచ్చారు తమ జవాబులో!

శ్రీకృష్ణవిజయానికి ముందు శ్రీ రెడ్డి మద్రాసులో పత్రికలవారికి డిన్నరు ఇచ్చిన సందర్భంగా మాట్లాడుతూ శ్రీ కె.వి. రెడ్డి శ్రీ కామేశ్వరరావు గార్ల తర్వాత పౌరాణికాలు తియ్యడానికి మరెవరూ కనబడ్డం లేదనీ, అలాగే శ్రీ గోఖలే కీ॥ శే॥ టి. వి. ఎస్ శర్మల తర్వాత ఆర్టు డైరెక్టర్లు (పౌరాణికాలకు) లభించడం కష్టమనీ, శ్రీ పింగళి కీ॥ శే॥ మల్లాది రామకృష్ణశాస్త్రి శ్రీ సముద్రాల వంటి పౌరాణికాల్లో సమర్థత గల రచయితలు కూడా దొరకరనీ ప్రశంశా పూర్వకంగానే కావచ్చు—అన్నారు. శ్రీ రెడ్డిగారికి శ్రీ కె. వి. రెడ్డి కామేశ్వరరావు గార్ల పట్ల కృతజ్ఞత ఎంతైనా ఉండవచ్చు గాని ఆ మాటల్లో మరెవరూ అంతటి సమర్థులు లేరని ధ్వనించడంవల్ల దర్శకులు శ్రీ సి. ఎస్. రావుకు బాధ కలిగి ఉండవచ్చును. ఆ బాధనే గత కాగడాలో శ్రీ సి. ఎస్. రావు వ్యక్తం చేశారు. శ్రీ యం. ఎస్. రెడ్డి శ్రీ సి. ఎస్. రావుకు యిచ్చిన జవాబులో ఒక ముఖ్యాంశం గమనించదగినదిగా ఉంది.

"నేను మాత్రం ఏమన్నాను ఆ రోజున.........నేను నిర్మించిన శ్రీ కృష్ణ విజయం సందర్భంగా నా యూనిట్‌వారు యిచ్చిన సహకారాన్ని తెలియజేస్తూ నా కృతజ్ఞత చెప్పుకున్నాను. కె. వి. రెడ్డి గారు కమలాకర కామేశ్వరరావుగారు ఎన్నో పురాణ చిత్రాలను తీసి పేరు పొందారు. **అలాటి** మహామహులూ గోఖలే వంటి కళాదర్శకులు ఉండగానే మంచి పౌరాణిక చిత్రాన్ని నిర్మించాలన్న ఉద్దేశాన్ని వెలువరించాను. దేవుడు మేలుచేసి యీ చిత్రం విజయవంతమైతే మళ్ళీ పౌరాణిక చిత్రము తీయాలన్న సంకల్పాన్ని కూడా ఆ రోజు వెలువరించాను. అంతేగాని యింతకు మించిన దర్శకులు లేరని నా అభిప్రాయం కాదు....యితర దర్శకుల ప్రసక్తి తీసుకు



సంస్కారం సౌజన్యం ఆవేశం మూడూ కలిస్తే ఏర్పడ్డ రూపం సి. ఎస్. రావు

రాలేదు" అన్నా రాయన తన జవాబులో.

శ్రీ యం. ఎస్. రెడ్డిగారు ఆ రోజు మాట్లాడింది యింతే అయితే—పత్రికలు కూడా అప్పట్లో యివే మాటలు ప్రకటించి ఉంటే శ్రీ సి. ఎస్. రావు బాధకు అర్థం ఉండదు!

శ్రీ కె. వి. రెడ్డి శ్రీ కామేశ్వరరావుల తర్వాత పౌరాణికాలు తియ్యడానికి మనకెవరున్నారని శ్రీ రెడ్డిగారు అన్నట్టుగా అప్పట్లో పత్రికలు ప్రకటించాయి గనుకనే అప్పట్నుంచీ శ్రీ సి. ఎస్. రావులో ఆ బాధ ఏర్పడింది. అలాగే మరి కొందరికి కూడా ఏర్పడి ఉండవచ్చు. అందరూ అభిప్రాయాలూ ఛాలంజ్‌లూ ఇవ్వలేదు గనుక వారెవరూ బాధపడలేదనుకోవడం కూడా శ్రీ రెడ్డిగారికి ఉచితం కాదు. పోతే— అప్పట్లో పత్రికలు ప్రకటించినవి తప్పుడు రిపోర్టు లయితే అప్పట్లోనే నేను అలా అనలేదని శ్రీ రెడ్డి ప్రకటించి ఉండాల్సింది. ఇప్పుడిచ్చిన పై జవాబులోని మాటలకూ అప్పట్లో పత్రికలు యిచ్చిన రిపోర్టులకూ కనిపిస్తున్నది కొద్దితేడా మాత్రమే అయినా 'ధ్వని'లో మాత్రం చాలా వ్యత్యాసం ఉంది. ఇప్పుడు శ్రీ రెడ్డి వివరించిన జవాబులోని పాఠాన్ని బట్టి ఇక తర్కానికి అవకాశం లేదు. అప్పట్లో పత్రికల్లో ప్రచురించిన రిపోర్టులలోనే తేడా ఉండి ఉండవచ్చు!! శ్రీ సి. ఎస్. రావు కూడా యీ జవాబులోని పాఠానికి తృప్తి పడవచ్చును!

పోతే యం. ఎస్. రెడ్డి శ్రీ సి. ఎస్. రావు మీద తన జవాబులో ఒక విసురు విసిరారు. "....సి. పుల్లయ్యగారు ప్రారంభించిన లవకుశ చిత్రం క్రెడిట్‌ను కుమారుడు (సి. ఎస్. రావు) తీసుకుంటే నాకేం అభ్యంతరం లేదు...." అని! లవకుశ క్రెడిట్‌ను శ్రీ రెడ్డిగారు సందేహించినా శ్రీ రావు దర్శకత్వం వహించిన శ్రీ కృష్ణ తులాభారం వంటి క్రెడిట్స్ కూడా ఆయనవి కావు అని శ్రీ రెడ్డి అనలేరు. ఒకవేళ ఎవరేనా అనగలిగినా రానున్న ఉదాహరణ మరొకటి చెబుతూ (శ్రీకృష్ణాంజనేయుద్ధం) శ్రీ రావు ఛాలంజ్ చేశారు. నిర్మాతల దృష్ట్యా, ఆయన ఆత్మవిశ్వాసం దృష్ట్యా కూడా యీ ఛాలంజ్‌ని అభినందించవలసింది. ఆత్మవిశ్వాసం గల

(తరువాయి 10 వ పేజీలో)

కాకినాడవంటి అందమైన పెళ్ళి:

చెప్పుకోదగిన సంగతులు

"జరిగిన కథ" "తల్లి దండ్రులు" చిత్రాల దర్శకులూ నిర్మాత శ్రీ కె. ప్రభాకర్ సోదరులూ అయిన శ్రీ బాబూరావు వివాహం మే 13 న అనకాపల్లిలో అత్యంత వైభవంగా జరిగింది. వధువు అనకాపల్లి వాస్తవ్యులు కీ॥ శే॥ బి. సి. వీరి నాయుడుగారి కుమార్తె చి॥ సౌ॥ రమాదేవి.

మద్రాసునుంచి అనేకమంది బంధువు మిత్రులతోబాటు నటులు శ్రీ జగ్గయ్య కాగడా శర్మ కొలను బ్రహ్మానందరావు చిత్ర నరసింహారావు వగైరా వివాహానికి తరలి వెళ్లారు. హోరున వర్షం కురుస్తున్నా వివాహం మాత్రం కలకలలాడుతూ జరిగింది. శ్రీ ప్రభాకర్ అడుగడుగునా ఆహూతుల్ని గమనించడంలోనూ గౌరవించడంలోనూ తమ సోదరులు సాధించుకున్న ప్రత్యేకతను మరోసారి నిలుపుకున్నారనిపించింది మర్యాదలు చూస్తుంటే.

శ్రీ ప్రభాకర్, బాబూరావులను చెప్పుకోదగిన సోదరులుగా యింతకాలంగా కొన్ని పత్రికలు ఫోటోలతో సహా వ్రాస్తుంటే యేమిటి యింత బూష్టింగ్ అనిపించేది. ఆ యిద్దరి అన్యోన్యతా తెలియని వాళ్ళకి ఆ సందేహం రావచ్చు. కాని ప్రత్యక్షంగా సోదరులుగానూ నిర్మాత దర్శకులుగానూ వారు కలసిమెలసి ఉంటున్న విధానం గమనించిన వాళ్ళకి ఆ పబ్లిసిటీ బూష్టింగ్ అనిపించడంకంటే న్యాయం అనిపించడం సహజం. దాదాపు ఒకటిన్నర దశాబ్దాలుగా యిద్దరూ వేరు వేరు శాఖలలో మద్రాసు ఫిలిం పరిశ్రమలో కృషి చేశారు. ఆ కృషి ఫలితమే ఒకరు సక్సెస్‌ఫుల్ నిర్మాత కావడం-మరొకరు ఉేస్టు గల దర్శకుడు కావడం. ఇన్నాళ్ళ యీ కృషిలో ఎన్నెన్ని అగాధాలు యీదుకు వచ్చారో, పరస్పరం విడిపోవడానికి వచ్చిన ఎన్నెన్ని అవకాశాలను త్రోసుకుపోయారో వింటుంటే కథలుగానూ - యిలాటి సోదరులుంటారా అనిపించేవిగానూ కనుపిస్తాయి. కాని కథలు కావు- నిజంఅనిపిస్తోంది. ఆ అన్యోన్యతను చూస్తే. మంచి మనస్సులూ మనస్థైర్యం ఆత్మవిశ్వాసాలూ అర్హతలూ ఆ సోదరుల్ని తగు ఉన్నతస్థితిలో నిలిపాయి. ఆర్ద్రితా ఆవేశం రెండూ జతబడ్డ పరిపక్వత ఏర్పడ్డ పడుచు రక్తం గనుకనే పరాక్రమించుకుపోగలుగుతున్నారు. ఏప్రిల్ 30 వ తేదీన తమ తృతీయ చిత్రం ప్రారంభించి కొన్ని రోజులు షూటింగులు కూడా జరిపారు. మే 1 వ తేదీని పత్రికలవార్ని ఆహ్వానించి సాదరంగా ఆతిధ్యమిచ్చారు. అన్నపూర్ణావంటి సంస్థ లార్జించుకున్న పత్రికల వారి ప్రేమాభిమానాల్ని యీ యిద్దరూ యింత స్వల్ప వ్యవధిలోనే సమార్జించుకోగలిగారంటే అందుకు అభినందించాలి. నాటి సమావేశానికీ ఆతిధ్యానికీ కాగడా శర్మ తక్క తక్కిన మద్రాసులోని పాత్రికేయు లందరూ హాజరయి రక్తి కట్టించారు. కాగా వివాహానికి తరలి వెళ్ళడంలో శర్మ తన బాకీ తీర్చుకున్నాడు వారి ఆప్యాయతలు ఆమోదించి ఆనందించి!

మే 13 న వివాహితుడై జీవితంలో మరో అధ్యాయాన్ని ప్రారంభించిన శ్రీ బాబూరావ్‌మీద యిప్పుడు అదనం బాధ్యతలు కూడా పడ్డట్టే. ఇంట్లో తృప్తితో ఒంట్లో ఓపికను మరింత పెంచుకుని మానసిక పరిధుల్ని మరింత విస్తృతం చేసుకుంటూ యిదివరకు కంటె విజయవంతమయిన చిత్రాలు యివ్వా లాయన. యీ పెళ్ళివూపుతో రాగల చిత్రం నూరు రోజులు నడవాలి. అంతటి వూపు యీ చిత్రానికి యిస్తాడనే ఆశిస్తున్నాం. అనకాపల్లి వివాహానికి తరలివెళ్ళే మద్రాసు పాత్రికేయులకు కాకినాడలో ఒక్క రోజు ఎంత ఆనందం సంతృప్తీ లభించాయో అంతటి అనందం సంతృప్తీ యీ వధూవరులకు స్వంత యింట్లో జీవితాంతం (నూరేళ్లు) లభించాలని ఆకాంక్షిస్తున్నాం! మే 15 వ తేదీని మద్రాసులో ఏర్పాటు చేయబడ్డ రిసెప్షన్‌ను తన కొత్త కొత్త యౌవన భారాలతో ఉర్రూత లూగించిన బేబీ (సగం కుమారి) రోజారమణి సుందర సోయగాల్లాగే కలకాలం యీ సోదరుల అన్యోన్యత సర్వులకూ అనన్య సంతృప్తి నివ్వాలని ఆశిస్తున్నాం. భోజనాల్లో వడ్డించిన గోంగూర పచ్చడి కున్న రుచి యీ సోదరుల తదుపరి చిత్రాల్లో కనిపిస్తుందని విశ్వసిస్తున్నాం. ఇంతే సంగతులు!

సి. ఎస్. రావుమీద ఎం.ఎస్.రెడ్డి విసుర్లు: కా



నిండు సౌందర్యాలు పుంజుకుంది వాణిశ్రీ రానురాను! పల్లాలు మరింత పెరిగినా ప్రమాదం లేదుగాని ఎత్తు లింక పెంచుకోకూడదు. ఆ మాత్రం చాలు. కవ్విస్తున్నాయి. మరీ ముదిరితే ఆకర్షణలు చస్తాయి. అమృతా ఫిలిమ్స్ "చెల్లెలి కాపురం" లో ఒక అందాల పోజు!




ఏం చూపిస్తే మగవాడి గుండెల్లో గుబగుబలు బయలుదేరతాయో జ్యోతిలక్ష్మికి తెలిసినంతగా మరెవరికీ తెలియవు! పి. ఎన్. ఆర్. వారి "రాడీలకు రాడీలు"లో ఒక చుట్టు కొలత శాంపిల్ చూపిస్తోంది!

(9 వ పేజీ తరువాయి)

వారికి "అనౌచిత్యం" గా వినిపించే మాటలు పత్రికల్లో చదివినప్పుడు బాధ కలగడం సహజమే గదా!


శ్రీ యం. ఎస్. రెడ్డి విసిరిన మరో విసురు. "లవకుశ చిత్ర విజయానికి చెందిన క్రెడిట్ రామారావుగారి రాముడు పాత్రాకాదు: శంకర రెడ్డిగారి డబ్బూ కాదు: రంగుల ప్రతిభాకాదు: టి. వి. ఎస్. శర్మ గారి కళా సృష్టికాదు. అంతా నా మేధా సంపన్నతే అని సి. ఎస్. రావుగారు అన్నా నాకు వివాదంలేదు...." అన్నారు. శ్రీ రెడ్డి యింతకు ముందే శ్రీ కె.వి. రెడ్డి శ్రీ కామేశ్వర్రావులకు విశేషమైన ప్రాముఖ్యతను యిచ్చారు మంచి పౌరాణికాల విషయంలో. వారి అఖండ విజయాలకూ వారి పేరు ప్రఖ్యాతులకూ కూడా టెక్నీషియన్సూ ఆర్టిస్టులే కారణం కావచ్చు గదా? అలాంటప్పుడు ప్రత్యేకించి వారిఘనత ఏమిటని ప్రశంసించారు విశేషంగా? మాయా బజారులో శ్రీ రామారావూ ఆయా టెక్నీషియన్సూ అంతటి కృషి చూపిస్తేనే గదా ఆ చిత్రం అంతటి విజయాన్నీ పేరు ప్రఖ్యాతుల్నీ సాధించింది. పాండవ వనవాసంలో శ్రీ రామారావూ ఆయా టెక్నీషియన్సూ నిర్మాతలూ కృషి చేస్తేనే గదా అంతటి ప్రాముఖ్యతను సాధించుకోగలిగింది? అటువంటప్పుడు ఆ యిద్దరు దర్శకుల్నీ విడిగా విధిగా మెచ్చుకోవటం దేనికి? ఆయిద్దర్నీ మహామహులంటూ మెచ్చుకోగలిగినప్పుడు ఒక్క సి. ఎస్. రావును మెచ్చుకోవడానికే అభ్యంతరం ఉందా? ఒక సి. ఎస్. రావు విషయంలోనే శ్రీ యం. ఎస్. రెడ్డి రామారావు గార్నీ కళా దర్శకుల్నీ అడ్డు వేసుకుని విసురు విసరడంలో అర్థం? శ్రీ రామారావునూ టెక్నీషియన్స్‌నూ ముందుకు తెచ్చి దర్శకుడి మేధా సంపత్తిని కాదన గలిగిన నాడు అందరి దర్శకుల మేధా సంపత్తినీ కాదనవలసిందే గదా? మరెందుకీ పక్షపాతం!! శ్రీ రెడ్డిగారే ఆలోచించాలి మరి!!

శ్రీ రెడ్డిగారు మరో వివరణ కూడా యిచ్చారు.!! "ఆ మాటకొస్తే పురాణ చిత్రాలు చాలా మంది తీశారు. ఆ రోజుల్లోని చిత్రపు నారాయణమూర్తి గారు మొన్నీ మధ్య భక్తప్రహ్లాదను తీశారు. బి. ఎ. సుబ్బారావు చెంచులక్ష్మిని తీసి కనకవర్షం కురిపించారు. వి. మధుసూదన రావు వీరాభిమన్యులాటి చక్కని చిత్రాన్ని తీశారు. పి. పుల్లయ్యగారు వెంకటేశ్వర మహాత్యం చిత్రాన్ని రెండుసార్లు తీసి ఘనవిజయాన్ని సాధించారు. ఇలా చెప్పుకు పోవాలంటే తెలుగులో చాలా మంది దర్శకులున్నారు." అన్నారు శ్రీ యం. ఎస్. రెడ్డి. అయితే యింత చెప్పారు గనుక యీ దర్శకులందరిలోనూ నటీనటులూ టెక్నీషియన్స్ మేధా సంపత్తి మీద ఔననిపించుకున్న వాళ్లెవరు? కేవలం తమ మేధా సంపత్తిమీద ఔననిపించు వాళ్ళు ఎవరన్న వివరణే కావాలి! శ్రీ రెడ్డి శ్రీ కె. వి. కామేశ్వర్రావు గార్లకే విపరీతమైన కాంప్లిమెంట్ యిచ్చారు కనుక వారిద్దరూ మాత్రమే టెక్నీషియన్స్‌కూ



జ్యోతిలక్ష్మికి అసలు బలం సిసలైన ఆకర్షణలూ ఎక్కడున్నాయో త్యాగరాజు కూడా పసిగట్ట
కొద్దీ సరిగ్గా అక్కడికే జరుగుతున్నాడు! పి. ఎన్. ఆర్. వారి "రాడీలకు రాడీలు"లో శృ

★




ముంచడానికైనా తేల్చడానికైనా సర్వసమర్థుడు మగవాడు. అతగాడి పెర్సనాలిటీ ఎంత? అ
అందునా రాజుబాబుది శృంగారంలో ఒడి తిరిగిన చెయ్యి. ఎక్కడ వెయ్యాలో
రమాప్రభ కూడా తడిసినప్పుడు తరితీపులు పుట్టిస్తోంది! "రాడీలకు రాడీలు" లో శృంగా

★




నాగేశ్వర్రావైనా రామారావైనా హరనాథైనా ఎవరైనా హీరోల ప్రక్క ఉండడమే పి
కృష్ణచిత్ర వారితొలి సాంఘికం షూటింగ్ సందర్భంగా ఏర్పడ్డ సుందర ఘట్ట
దర్శకుడు రాజేష్ కొత్త పిల్లలు కవిత ఉమ వగైరా గుంపు యి

విసుర్లు: కాగడా మీద అభియోగం: జవాబు:




లైనఆకర్షణలూ ఎక్కడున్నాయో త్యాగరాజు కూడా పసిగట్టాడు. అందుకే ఆమె జరిగిన
టున్నాడు! పి. ఎన్. ఆర్. వారి "రాడీలకు రాడీలు"లో శృంగారంలో ఒక కొత్త వెరైటీ!

★



సర్వసమర్థుడు మగవాడు. అతగాడి పెర్సనాలిటీ ఎంత? అన్న ప్రశ్నకు అవకాశం లేదు.
ది శృంగారంలో ఒడి తిరిగిన చెయ్యి. ఎక్కడ వెయ్యాలో అక్కడే వేశాడు.
ప్పుడు తరితీపులు పుట్టిస్తోంది! "రాడీలకు రాడీలు" లో శృంగారంలో మరో వెరైటీ!

★



వైనా హరనాథైనా ఎవరైనా హీరోల ప్రక్క ఉండడమే హీరోయిన్స్‌కు అందం!
లి సాంఘికం షూటింగ్ సందర్భంగా ఏర్పడ్డ సుందర ఘట్టం. కృష్ణంరాజు
కుడు రాజేష్ కొత్త పిల్లలు కవిత ఉమ వగైరా గుంపు యిది!

కథలకూ అతీతులనీ - తక్కిన వారందరూ అలా కాదనీ భావింపనగునా!!

పై అంశాలన్నీ శ్రీ పి. ఎస్. రావుకు ఎం. ఎస్. రెడ్డి యిచ్చిన జవాబులో మనకు తోచే ప్రశ్నలు. సందేహాలు. శ్రీరెడ్డి సంస్కారి. సాహితీ సంపన్నులు. మంచి వక్త. మీదు మిక్కిలి పరిశ్రమలో నిర్మాతగా కూడా విశేషానుభవాలు గలవారు. కనుక ఆయన పై సందేహాలను కూడా తీరిస్తే కృతజ్ఞులం కాక తప్పదు.

చివరిమాట. సి. ఎస్. రావు అభిప్రాయాన్ని ప్రకటించడంలో శ్రీ యం. ఎస్. రెడ్డి కాగడాను సందేహించారు. అయిదు నెల్ల తర్వాత యిప్పుడు ఆ ప్రసక్తి ఎత్తడంలో చర్చ ప్రారంభించడంలో శర్మగారి ఉద్దేశం అర్థం కావడం లేదన్నారు. కాగడా శర్మ యింతకాలం తర్వాత మొన్న మొన్ననే శ్రీ పి. ఎస్. రావును వేరే సందర్భంగా కలుసుకోవడం జరిగింది. అయిదునెల్ల క్రిందట శ్రీ ఎం. ఎస్. రెడ్డి యిలా అన్నారు. దానిమీద మీ అభిప్రాయం ఏమిటని శర్మ శ్రీరావును ప్రశ్నించలేదు. అసలు ఆ విషయమే శర్మ దృష్టిలోలేదు. శ్రీరావు తనంతట తానుగానే ఆ ప్రస్తావన ఎత్తారు. తనలో కలిగిన బాధను వ్యక్తం చేశారు. "ఆయన (శ్రీరెడ్డి) అభిప్రాయాలు వెల్లడించినప్పుడు నా అభిప్రాయం కూడా స్పష్టం చేస్తున్నాను" అంటూ ఒక విధమైన బాధగానే తన భావాల్ని వెల్లడించారు శ్రీరావు. అయిదునెల్ల తర్వాత కూడా శ్రీరావు ఆ విషయాన్ని మరచి పోలేదంటే ఆవేదన వెల్లడించారంటే అయిదునెలలు గడచి పోయినా ఆ విషయానికి ఎంత ప్రాధాన్యతవుందో శ్రీరెడ్డి గమనించగలరనుకుంటాము. అందుచేత ఖండన మండనలకు టైమ్ లిమిట్ ఏమిటో అర్థంకాదు. జర్నలిస్టు అన్నవాడు ఎప్పుడు ఎదురుపడ్డాడో అప్పుడు మాట్లాడారు శ్రీరావు. తప్పు ఏమిటో దురూహ్యం "ఫలాన ఆయన యిలా అన్నారు. దీనిమీద మీ అభిప్రాయ ఏమిటి" అని పరుగులు పెట్టి చర్చలు లేపవలసిన అగత్యం కాగడాకు ఏనాడూ లేదు. అది శ్రీరెడ్డిగారే ఔనన గలరనుకుంటాము!

శ్రీ సి. ఎస్. రావును సమర్థించాలని గాని శ్రీ ఎం. ఎస్. రెడ్డిని విమర్శించాలని కాని కాదు యీ వివరణలోని సారాంశం. కాగడా దృష్టిలో నిర్మాతగా శ్రీ యం. ఎస్. రెడ్డి, దర్శకులుగా శ్రీరావు సర్వ సమర్థులు. ఇద్దరూ కాగడాకు ఆత్మీయులు. ఆ యిద్దరి సమంచిత సంస్కారానికీ సారస్వతానుభవాలకూ పరిచయాలువున్న వారెవరైనా మురిసిపోతారు. శ్రీరావు తనకు కలిగిన బాధతో స్పందిస్తే శ్రీరెడ్డిఆయన జవాబుకు అంతకంటె రియాక్టు అయారు. అంతే. ఇంతకంటె మనం ఏమీ చెప్పలేం.

రాగా పోగా ఒక్క విషయం మాత్రం మనం యిక్కడ గమనించక తప్పదు. శ్రీ యం. ఎస్. రెడ్డి చెబుతున్న పురాణ దర్శకుల జాబితాలో శ్రీ రామారావును మరచిపోవడం ఆశ్చర్యకరంగానే వుంది!

—కాగడా శర్మ!



మదపు ఏనుగులు కూడా పరాజయాన్నంగీకరించి పరారీ చిత్తగించవలసిన సమున్నత సౌందర్యాలు. "పట్టుకుంటే లక్ష" అనదగిన పోజే యిది! హీరోల వెనుక బడి బ్రతికే హీరోయిన్స్‌కు కొత్తదారి చూపించిన కుమారి విజయలలిత!




అదీ సంగతి! దమ్ముంటే చూడమంటూ కాలెత్తింది! అయిదువేళ్ళూ పెద్దగా విప్పి యింకా అనుమానమా అంటోంది! పి. ఎన్. ఆర్. వారి "రాడీలకు రాడీలు"లో. జ్యోతిలక్ష్మికి తగిన టైటిల్ పెట్టారు పింజలవారు!

చర్చావేదిక

కృష్ణ స్టూడియో కడతారా....! పురాణ దర్శకుల్లో రామారావును చేర్చ వ్రాయరెందుకని!!

శర్మగారికి—తెలుగు సినిమా పత్రికలలో కాగడా పత్రికకు ఒక విలువ ఉంది. కాగడాలో కూడా కొన్ని అనవసరమైన ఆర్టికిల్స్ వ్రాసి పత్రిక వాల్యూను తగ్గించేస్తున్నారు. ఆర్టికల్ వ్రాసేటప్పుడు మీరు కూడా కొంచెం ఆలోచించి వ్రాయండి. 1-5-71 కాగడాలో విజయవాడలో తొలి తెలుగు ఫిలిం స్టుడియో అంటూ వ్రాసిన ఆర్టికల్‌లో కృష్ణ ఆశయం ఫలప్రదమైతే మాత్రం విజయవాడ ఏనాటికైనా సినిమా రాజధాని కావచ్చు అని రాశారు. అంతవరకు బాగుంది. కాని అందులో నాగేశ్వరరావుగారి ప్రశక్తి తేవడానికి అవసరమేమొచ్చింది? నాగేశ్వరరావు హైదరాబాదును సినిమా రాజధాని చేస్తానన్నాడు. నిజమే. ఆయన శక్తి ఎంతవరకూ ఉందో అంతవరకూ పాటుపడ్డాడు. తెలంగాణా గొడవలు వస్తాయని ఆయన కలలు కన్నాడా? యల్. వి. ప్రసాద్‌గారు, రామారావుగారు హైదరాబాదులో స్టుడియోలు కట్టడానికి స్థలము కూడా తీసుకొన్నారే! ఆ తరువాత న్యూస్ ఏమైంది? విఠలాచార్య మద్రాసులో స్టూడియో కడ్తానని చెప్పాడే! ఆ న్యూస్ ఏమైనట్లు? నాగేశ్వరరావు ఒక్కడే దొరికాడా మీకు? స్టూడియో కడ్తానని చెప్పడానికేం—నేనూ చెప్తాను! నాకు లాటరీలో 10 లక్షలు వస్తే తిరుపతిలో ఒక స్టుడియో కడ్తానని-కాని కట్టాలిగా!! కృష్ణ విజయవాడలో స్టుడియో కడ్తేగిడ్తే అందరికీ సంతోషమే. కాని కట్టాలిగా మరి? ఆయన కడ్తానని చెప్పాడని దానికొక పెద్ద హెడ్డింగూ - అందులో నాగేశ్వరరావు ప్రశక్తీ!! ఇలాంటి న్యూస్ వేసేవారు కృష్ణ నటించిన ప్రేమజీవులు తిరుపతిలో 12 రోజులు మాత్రమే ఆడింది. 'మాష్టర్ కిలాడి' కాళహస్తిలో 9 రోజులు మాత్రమే ఆడింది. అని కూడా పెద్ద హెడ్డింగులతో వేయండి చూద్దాం! మాష్టర్ కిలాడి ఏవరేజ్ చిత్రమనీ ప్రేమ జీవులు మంచి చిత్రమనీ వ్రాశారు. ఎందుకు? అడ్వర్టైజ్‌మెంట్లు ఇచ్చారనా? 'మోసగాళ్ళకు మోసగాడు' రిలీజ్ అయినాక కృష్ణ విజయవాడలో స్టుడియోనే కడ్తాడో లేక మూటాముల్లె సర్దుకొని తెనాలికే పోతాడో ఎవరూహించారు? తెలుగు ప్రేక్షకుడిని ఎవరినైనా కృష్ణ నటన ఏ చిత్రంలో బాగుంది అని గుండెలమీద చెయ్యివేసుకుని మనస్ఫూర్తిగా చెప్పమనండి చూద్దాం. కడకు మీరైనా సరే! పోతే కృష్ణ కుమారిని నాగేశ్వరరావే పైకి తీసుకు రావాలనుకున్నాడు. ఏం తీసుకు రాకూడదా? ఆయన తప్ప వేరే వాళ్ళు తెస్తే ఆమె పైకి రాదా? మీరు నేను స్నేహితులం అనుకోండి. మీకు కాకరకాయంటే ఇష్టం. నాకు అదంటే పట్టదు. అందుకని మీరు కాకరకాయ తినడం మానేస్తారా! పోనీ ఒకవేళ నా కోసం మానేస్తారనుకోండి ఇంక కాకరకాయను ఎవ్వరూ తినరా? అది చేదని అందరూ తినడం మానేస్తారా? అలాగే కృష్ణ కుమారిని నాగేశ్వరరావు కాకపోతే మరొకరు పైకి తెస్తారు. అసలు కృష్ణ కుమారి అప్పుడే పైకి వచ్చేసినట్లు!!

ఈ మధ్య కాగడాలో ఏ చిన్న విషయం ఉన్నా అందులోకి నాగేశ్వరరావును లాగుతున్నారు, ఎన్. టి. ఆర్. కుమారుని పెళ్ళికి నాగేశ్వరరావు పోలేదు. పోకపోతే పెళ్ళి ఆగిపోయిందా? ఆయన పోని దానికి ఎన్నో కారణాలుండొచ్చు. అందులో 'నాగేశ్వరరావ్ మినహా' అని వ్రాయవలసిన అవసరం ఏముందో మాకు తెలియడం లేదు. ఇలాగే ప్రతి చిన్న విషయంలోనూ నాగేశ్వరరావ్‌ను ఇరికిస్తున్నారు. ప్రతి విషయంలోనూ నాగేశ్వరరావ్‌ని తీసుకు రాకండి. ఆయన గురించి, ఆయన నటన గురించి విమర్శించండి చదువుతాం అంతే గాని ఆయన 1964 లో రిటైర్ అవుతానన్నాడు. కాలేదు. నాగేశ్వరరావ్ చిత్రాల్లో సెక్స్ ఎక్కువగావుంది ఇలాంటివి మాత్రం ప్రతిసారి వ్రాయకండి. బోర్ కొడ్తుంది. మీ పత్రికలో ఉండే సెక్స్ కన్నా దసరా బుల్లోడులోని సెక్స్ ఎక్కువా చెప్పండి? అందుకే ఎవరో విలేఖరి అన్నట్లు నాగేశ్వరరావ్ చిత్రాన్ని చూసేటప్పుడు ప్రేక్షకులు ఎక్కడ తప్పుందో చూస్తారట. అది నిజమే అనిపిస్తుంది. నాగేశ్వర్రావ్‌లో కూడా లోపాలున్నాయి లేవని ఎవ్వరూ చెప్పడం లేదు. వాటిని విమర్శించండి. మాకూ నచ్చుతుంది. ఆయనా వాటిని తీసుకుంటాడు. అంతే కాని అప్పుడు అలా



ఏ పాత్ర దొరికితే ఆ పాత్రే నటిస్తూ ప్రజల్లో ఏర్పడ్డ గ్లామర్నే "కళ"గా భావించి కళాకారులుగా చలామణీ అయిపోతూ ఉంటారు చాలామంది. చేసే పాత్రల్లో తృప్తిలేక తృప్తి తీర్చే పాత్రలకోసం గాలించి పట్టుకుని కళాకారులనిపించుకుంటారు కొందరు. జమున జగ్గయ్య ఆ తరహా ఆర్టిస్టులు. "బంగారు తల్లి" వారి పట్టుదలనుంచి పుట్టిన పిక్చరు అంటే అతిశయోక్తికాదు, చూద్దాం—ఎంత చేశారో!

చేసాడు దేవదాసులో బాగా చేసాడు అని పాత వాటిని గురించి పొగడకండి. నాగేశ్వ్రరావ్‌ను గురించి ఇంత రాస్తున్నారు మీకు ఆయనేం అవుతాడు అని అడిగేరు? ఆయన మాకేం కాదు. మేమే ఆయన అభిమానులం. అంతేగాని ఆయన మమ్మల్ని పిలిచి చపాతీ పెట్టలేదు! అసలు ఆయనతో ఇంతవరకు ముఖాముఖి మాట్లాడనేలేదు!

ఎమ్. ఎస్. రెడ్డి ఏదో అన్నాడనుకోండి దానికి సి. ఎస్. రావ్ అంత వేడైపోయి ఛాలెంజ్ చెయ్యాలా? కె. వి. రెడ్డి, కమలాకర కామేశ్వరరావే కాదు నేనున్నాను అన్నారే....! అయితే సీతారామ కళ్యాణం. శ్రీకృష్ణ పాండవీయం చిత్రాలకు దర్శకత్వం చేసిన రామారావ్ కన్నా ఎవరు పెద్ద దర్శకులు? యీ పోలికలకూ గొప్పలకూ అంతెక్కడ? ఇలాంటివన్నీ చెప్పుకుంటే వచ్చేటివా? ప్రేక్షకులే నిర్ణయించాలి, వేచి చూస్తాం ఆయనగారి కృష్ణాంజనేయ యుద్ధం కొరకు!

మీ పత్రిక కాగడా అంటే మాకు ఎంతో అభిమానం. అందువలననే మేము ఇంత రాస్తున్నది కూడా. మేం వ్రాసిన దాంట్లో తప్పులుంటే సర్దుతారని, కాగడా ఇంకా బాగా రావాలని ఆశిస్తూ....రామ్ రామ్ తిరుపతి.

(డియర్ ఫ్రెండ్స్! మీ అభిప్రాయాల్ని హృదయ పూర్వకంగా స్వీకరిస్తున్నాను. రామారావు యింట్లో పెళ్ళికి నాగేశ్వ్రరావు వచ్చాడా, అలాగే యీయన యింట్లో శుభకార్యానికి ఆయన వచ్చాడా అన్న విషయం లక్షలాది ప్రజల క్యూరియాసిటీకి చెందినది. ఆ కుతూహలాన్ని తీర్చడానికే పత్రికలు కూడా ఆ విషయాల్ని రాస్తాయి. మీరు నాగేశ్వర్రావు అభిమానులు గనుక ఆయనకు ప్రజల్లో ఏ కించిత్తు దురభిప్రాయం లభిస్తుందన్నా బాధ పడతారు. కాని మేము (పత్రికలు) మీకే కాదు—లక్షలాది మందికి కుతూహలంతో కూడిన ప్రశ్నలకు జవాబులివ్వడానికే పత్రికలు నడుపుతున్నది. మీరు చెప్పిందే—మీకు కాకరకాయ అంటే యిష్టం. చాలా మందికాయిష్టం ఉండదు. అందుచేత పాఠకులందర్నీ మీతో పోల్చుకోవద్దు. ఇంక కృష్ణ విషయం వ్రాశారు. కృష్ణ చిత్రాలకు లక్షలు ఓపెనింగ్స్ వస్తున్నాయి గనుక అతడు మాకు అవసరం అంటున్నారు నిర్మాతలు. ఏం జవాబు చెబుతారు? ఎవరిస్తున్నారు ఆ లక్షలు? కనుక యిక్కడ కూడా మీ వాదానికి విలువలేదు. తక్కిన వివరాలంటారా మిమ్మల్ని కాదనలేను. అందుకే కృష్ణను అదృష్టజాతకుడనే అంటారు ఎవరన్నా. మహానటుడని ఎవరు అన్నారు గనుక! నాగేశ్వర్రావు హైద్రాబాద్‌నూ ఆంధ్రానూ ఉద్ధరిస్తానన్నప్పుడు సెభాష్ అన్నాం పెద్ద హెడ్డింగులతో. అలాగే కృష్ణనూ అందాం ఇప్పుడు. కృష్ణ ఏం సాధిస్తాడో ఎలా సాధిస్తాడో ఎలా చెప్పగలం? ఇంతవరకూ అతడు సాధించుకున్న వైభవంలో స్టూడియో కట్టడం ఎన్నోవంతు గనుక? యీ వైభవం ఎవరిచ్చారంటారు? మీరూ నేనూ కాదుగదా? ఒప్పుకుంటారా?! పోతే సి. ఎస్. రావు—ఎం. ఎస్. రెడ్డిగార్ల విషయం. నిజమే. పౌరాణికాల్లో రామారావు సిద్ధహస్తులనిపించుకోలేదా! ఇంక ఆ యిద్దరూ కూడా వాదించుకో కూడదు!

మీ అభిమానానికి ధన్యవాదాలు-

(కాగడా శర్మ.)

Edited and Published by K. Kameswara Sarma at No. 13, Sivaji St., Madras-17. and Printed by B. V. Narasimha Rao, at Sri Krishna Chitra Printers, 7, Nageswara Rao Road, Madras-17.

ఎడిటర్స్ మెయిల్

కొంతమంది ఆడపిల్లల ఎత్తుపళ్ళు ఏ ఎత్తులకూ లొంగని అనేక మంది మగవాళ్ళని చిత్తుగా పడగొట్టిన కథలెన్నో వున్నాయి నాకు తెలిసినవి. ఉదాహరణకు నా కథే చెబుతాను. "ఆ ఎత్తుపళ్ళ దానికోసం పడి చస్తావేమిటి?" అన్నా రెందరో నన్ను ఒక పెళ్ళయిన ఎత్తుపళ్ళ అమ్మాయిని ప్రేమించి వీధిని పడ్డ రోజుల్లో! మామూలు పెదవుల్లో కన్న ఎత్తుపళ్ళ పెదవుల్లో పొంగే సుధలు ఆరు పెగ్గుల వైట్ హార్స్ గుక్కలతో సమానం! నమ్మండి! ప్రసన్నరాణికి యిప్పుడు కాక పోయినా ఎప్పటికైనా మంచి ఫ్యూచరు వుంటుంది! ఆమెనా అభిమాన సుందరి కూడా! నిజం!!

వై. కె. మూర్తి-విజయవాడ.

మన నటులలో విగ్గు పెట్టుకోని నటుడెవరు? ఎవరేనా వున్నారా?

గొడ్డు పోలేదు. వున్నారు. శ్రీ నాగయ్య!

కాంత కాంతిగా ఎప్పుడు కనుపిస్తుంది?

సరుకున్నప్పడు. సంతృప్తి ఏర్పడ్డప్పుడు!

విజయలలితను ఎప్పుడడిగినా తన వయస్సు 17 అంటుంది. నిజమేనా?

నిజమే. నాకు బాగా తెలుసు. వచ్చే సంవత్సరం 16. తారల్ని అడగ వలసింది వుండదు. అది బుద్ధి తక్కువ. ఓపికుంటే చూడాలి. అదే అందం!

జ్యోతిలక్ష్మి చేత యిక్కడొక నాట్య ప్రదర్శన యిప్పించాలనుకుంటున్నాం. లాభం వుంటుందా?

ఖచ్చితంగా! కాని తెలుగు వాళ్ళంటే ఆవిడకు చాలా భయం పార్ట్సు వుంచరని! కనుక రాదు!

ఈ సంవత్సరం ఎన్. టి. ఆర్. చిత్రాలు అలా పోతున్నా యేమిటి సార్?

ఏం? దసరాబుల్లోడు తప్ప నాగేశ్వరావు చిత్రాలు వూడ బొడిచింది మాత్రం ఏముంది గనుక! విజయలలిత చిత్రాలు మెరుగు!!


ఎం. ఎల్లయ్య—మిట్లపల్లి

శర్మగారు: కృష్ణ మీరూ స్నేహితులని విన్నాం. ఎంతవరకు నిజం?

కృష్ణకు స్నేహితులు లేరని నా నమ్మకం. అందులో నే నొకణ్ణి అని నా విశ్వాసం!

మన చిత్రాల్లో ముద్దులు ప్రవేశ పెట్టడం మీద మీ అభిప్రాయం?

తారలు శతదినోత్సవాలకు వెళ్ళినప్పుడు ఆయా చిత్రాలలోని పాటలు పాడమని అల్లరి చేస్తూ వుంటారు ప్రేక్షకులు. ఆలాగే అ ముద్దు లేవో మాకూ కాస్త కొంచెం రుచి చూపించు అని గోల చెయ్యకుండా వున్నంతవరకు నాలభ్యంతరం లేదు. కాదంటే మామూలు ముఖంతో ఏ తారా తిరిగి రాదు మద్రాసుకు!



అదే చిక్కు; ఏమీ ఎరగనట్టు ఏదో ఒక అంచు తెచ్చి జాకెట్లో దూర్చడంలోనే వస్తుంది చిక్కంతా! ఎంత అమాయకపు నవ్వునవ్వినా-తెలివైన నమగవారు ఆ పార్టీషన్‌లో వున్న గడుసుదనాన్ని గుర్తించకపోరు! అమృతా ఫిలిమ్స్ "చెల్లెలి కాపురం"లో గడుసుతార వాణిశ్రీ!

శర్మగారూ! మిమ్మల్ని కలుసుకోవాలని వుంది. నేను మిట్టపల్లిలోనూ - మీరు మద్రాసులోనూ-యేలా?

అదే చిక్కు! మీరు మల్లయ్య కాకుండా మల్లమ్మ అయివుంటే నేనైనా తెగించే వాణ్ణి రావడానికి!

మీ వయస్సెంత?

ఇంకో పదేళ్ళు పోతే తెలుగు చిత్రాల్లో హీరో వేషాలకు పనికొస్తాను. అప్పటి దాకా యీ భానుమతీ అంజలీ ఇలాగే వుంటే తప్పకుండా ట్రై చేస్తాను!

మీ జీవితంలో మరపురాని సంఘటన ఏది?

పదిహేనేళ్ళ క్రితం ఓ పిల్లని సైకిల్ రిక్షాలోకూర్చోబెట్టుకుని త్రిప్పి త్రిప్పి చివరకో చిత్రంలో ఓ సెకండ్ హీరోయిన్ను చేశాను. నాలుగేళ్ళ తర్వాత ఆవిడ పెద్ద తార అయాక ఒక హీరో ఆమెతో కలిసి ఎయిర్ కండిషన్డు మేకప్ రూమ్‌లో భోజనం చేస్తూ నన్ను పరిచయం చేశాడు! ఏమీ ఎరగనట్టు నమస్కారం చేసి భోజనం చెయ్యడంలో పడిపోయింది! ఇలాటివి చాలా వున్నాయి!

మీ రెప్పుడైనా మాట ఇచ్చి తప్పే అలవాటున్నదా?

ఉంది. ఏం చెయ్యను. అది నాతప్పు కాదు. 6 గంటలకు మంజులను రమ్మని అదే టైముకు సుపుత్రుడు ప్రెస్ షోకు వెళ్ళిపోయాను. ఆమెకు మాట యిచ్చినప్పుడు యీ ప్రెస్ షో సంగతి తెలియదు మనకి! ఏం చేస్తాం చెప్పండి? వృత్తి ముందు. తక్కినవి తర్వాతా. కదూ?

జగపతివారి ప్రతి పిక్చరూ నక్సెస్ అవుతుంది. కారణం?

సామాన్య ప్రజలనాడి తెలిసిన నిర్మాత రాజేంద్రప్రసాద్-పక్కవాళ్ళకు కాకాకు లొంగని సెల్ఫ్ డిసిప్లిన్ మేన్.

కె. లక్ష్మణరాజు-నాగార్జున సాగర్.

శ్రీ కృష్ణసత్యలో జమున లేదట. మరి సత్యభామ ఎవరు?

జయలలిత. ఏం? జయలలితను సత్యభామగా చూడలేరా!


ఎం. ఎ, ఖాదర్ జిలాని —పురుషోత్తమ పట్నం.

అక్కినేని ఒక పిక్చరుకు ఎంత పుచ్చుకుంటున్నా రిప్పుడు?

దాదాపు 50 వేలు. అంతకంటె ఎక్కువ రాయవద్దు అన్నారు యీ మధ్య!

నేను చంద్రమోహన్‌లా వుంటాను. బాల సుబ్రహ్మణ్యంలా పాడగలను. ఛాన్సు యిప్పించగలరా?

నేను కుర్ర నాగేశ్వరావులావుంటాను. ఎల్. ఆర్. ఈశ్వరి మన దగ్గర నేర్చుకోవాలి జర్కులూ సంగతులూ! అయితే ఏం లాభం! అటు తిరిగి యిటు తిరిగి కృష్ణకుమారి మళ్ళీ అటే పోయింది గాని యిటు వచ్చిందా? ఛాన్సు అనే మాటలోనే వుంది అదృష్టం అనేది!



తన దగ్గరున్న సరుకులో దేనికి ఎక్కువ డిమాండ్ వుందో ఏది చూపిస్తే జనం విరగబడతారో జ్యోతిలక్ష్మికి బాగా తెలుసు గనుకనే యీ పోజు యిచ్చింది కృష్ణ నిర్మిస్తున్న "మోసగాళ్ళకు మోసుగాడు" లో!

ఎడిటర్స్ మెయిల్

కొంతమంది ఆడపిల్లల ఎత్తుపళ్ళ ఏ ఎత్తులకూ లొంగని అనేక మంది మగవాళ్ళని చిత్తుగా పడగొట్టిన కథ లెన్నో వున్నాయి నాకు తెలిసినవి. ఉదాహరణకు నా కథే చెబుతాను. "ఆ ఎత్తుపళ్ళ దానికోసం పడి చస్తావేమిటి?" అన్నా రెందరో నన్ను ఒక పెళ్ళయిన ఎత్తుపళ్ళ అమ్మాయిని ప్రేమించి వీధిని పడ్డ రోజుల్లో! మామూలు పెదవుల్లో కన్న ఎత్తుపళ్ళ పెదవుల్లో పొంగే సుధలు ఆరు పెగ్గుల వైట్ హార్స్ గుక్కలతో సమానం! నమ్మండి! ప్రసన్నరాణికి యిప్పుడు కాక పోయినా ఎప్పటికైనా మంచి ప్యూచరు వుంటుంది! ఆమెనా అభిమాన సుందరి కూడా! నిజం!!

వై. కె. మూర్తి-విజయవాడ.

మన నటులలో విగ్గు పెట్టుకోని నటుడెవరు? ఎవరేనా వున్నారా?

గొడ్డు పోలేదు. వున్నారు. శ్రీ నాగయ్య!

కాంత కాంతిగా ఎప్పుడు కనుపిస్తుంది?

సరుకున్నప్పడు. సంతృప్తి ఏర్పడ్డప్పుడు!

విజయలలితను ఎప్పుడడిగినా తన వయస్సు 17 అంటుంది. నిజమేనా?

నిజమే. నాకు బాగా తెలుసు. వచ్చే సంవత్సరం 16. తారల్ని అడగ వల సింది వుండదు. అది బుద్ధి తక్కువ. ఓపికుంటే చూడాలి. అదే అందం!

జ్యోతిలక్ష్మి చేత యిక్కడొక నాట్య ప్రదర్శన యిప్పించాలను కుంటున్నాం. లాభం వుంటుందా?

ఖచ్చితంగా! కాని తెలుగు వాళ్ళంటే ఆవిడకు చాలా భయం పార్ట్సు వుంచ రని! కనుక రాదు!

ఈ సంవత్సరం ఎన్. టి. ఆర్. చిత్రాలు అలా పోతున్నా యేమిటి సార్?

ఏం? దసరాబుల్లోడు తప్ప నాగేశ్వ్రరావు చిత్రాలు వూడ బొడిచింది మాత్రం ఏముంది గనుక! విజయలలిత చిత్రాలు మెరుగు!!


ఎం. ఎల్లయ్య—మిట్టపల్లి

శర్మగారు: కృష్ణ మీరూ స్నేహితులని విన్నాం. ఎంతవరకు నిజం?

కృష్ణకు స్నేహితులు లేరని నా నమ్మకం. అందులో నే నొకణ్ణి అని నా విశ్వాసం!

మన చిత్రాల్లో ముద్దులు ప్రవేశ పెట్టడం మీద మీ అభిప్రాయం?

తారలు శతదినోత్సవాలకు వెళ్ళినప్పుడు ఆయా చిత్రాలలోని పాటలు పాడమని అల్లరి చేస్తూ వుంటారు ప్రేక్షకులు. ఆలాగే అ ముద్దు లేవో మాక్కూడా కొంచెం రుచి చూపించు అని గోల చెయ్యకుండా వున్నంతవరకు నాఅభ్యంతరం లేదు. కాదంటే మామూలు ముఖంతో ఏ తారా తిరిగి రాదు మద్రాసుకు!



అదే చిక్కు; ఏమీ ఎరగనట్టు ఏదో ఒక అంచు తెచ్చి జాకెట్లో దూర్చడంలోనే వస్తుంది చిక్కంతా! ఎంత అమాయకపు నవ్వునవ్వినా-తెలివైనమగవాడు ఆ పార్టీషన్‌లో వున్న గడుసుదనాన్ని గుర్తించకపోడు! అమృతా ఫిలిమ్స్ "చెల్లెలి కాపురం"లో గడుసుతార వాణిశ్రీ!

శర్మగారూ! మిమ్మల్ని కలుసుకోవాలని వుంది. నేనూ మిట్టపల్లిలోనూ - మీరు మద్రాసులోనూ-యెలా?

అదే చిక్కు! మీరు మల్లయ్య కాకుండా మల్లమ్మ అయివుంటే నేనైనా తెగించే వాణ్ణి రావడానికి!

మీ వయస్సెంత?

ఇంకో పదేళ్ళు పోతే తెలుగు చిత్రాల్లో హీరో వేషాలకు పనికొస్తాను. అప్పటి దాకా యీ భానుమతీ అంజలీ ఇలాగే వుంటే తప్పకుండా ట్రై చేస్తాను!

మీ జీవితంలో మరపురాని సంఘటన ఏది?

పదిహేనేళ్ళ క్రితం ఓ పిల్లని సైకిల్ రిక్షాలోకూర్చోబెట్టుకుని త్రిప్పి త్రిప్పి చివరకో చిత్రంలో ఓ సెకండ్ హీరోయిన్ను చేశాను. నాలుగేళ్ళ తర్వాత ఆవిడ పెద్ద తార అయాక ఒక హీరో ఆమెతో కలిసి ఎయిర్ కండిషన్డు మేకప్ రూమ్‌లో భోజనం చేస్తూ నన్ను పరిచయం చేశాడు! ఏమీ ఎరగనట్టు నమస్కారం చేసి భోజనం చెయ్యడంలో పడిపోయింది! ఇలాటివి చాలా వున్నాయి!

మీ రెప్పుడైనా మాట ఇచ్చి తప్పే అలవాటున్నదా?

ఉంది. ఏం చెయ్యను. అది నాతప్పు కాదు. 6 గంటలకు మంజులను రమ్మని అదే టైమ్‌కు సుపుత్రుడు ప్రెస్ షోకు వెళ్ళిపోయాను. ఆమెకు మాట యిచ్చినప్పుడు యీ ప్రెస్ షో సంగతి తెలియదు మనకి! ఏం చేస్తాం చెప్పండి? వృత్తి ముందు. తక్కినవి తర్వాతా. కదూ?

జగపతీవారి ప్రతి పిక్చరూ సక్సెస్ అవుతుంది-కారణం?

సామాన్య ప్రజలనాడి తెలిసిన నిర్మాత రాజేంద్రప్రసాద్.పక్కవాళ్ళకు కాకాకు లొంగని సెల్ఫ్ డిసిప్లిన్ మేన్.

కె. లక్ష్మణరాజు-నాగార్జున సాగర్.

శ్రీ కృష్ణసత్యలో జమున లేదట. మరి సత్యభామ ఎవరు?

జయలలిత. ఏం? జయలలితను సత్యభామగా చూడలేరా!


ఎం. ఎ, ఖాదర్ జిలాని —పురుషోత్తమ పట్నం.

అక్కినేని ఒక పిక్చరుకు ఎంత పుచ్చుకుంటున్నా రిప్పుడు?

దాదాపు 50 వేలు. అంతకంటె ఎక్కువ రాయవద్దు అన్నారు యీ మధ్య!

నేను చంద్రమోహన్‌లా వుంటాను. బాలసుబ్రహ్మణ్యంలా పాడగలను. ఛాన్సు యిప్పించగలరా?

నేను కుర్ర నాగేశ్వ్రరావులావుంటాను. ఎల్. ఆర్. ఈశ్వరి మన దగ్గర నేర్చుకోవాలి జర్కులూ సంగతులూ! అయితే ఏం లాభం! అటు తిరిగి యిటు తిరిగి కృష్ణకుమారి మళ్ళీ అటే పోయింది గాని యిటు వచ్చిందా? ఛాన్సు అనే మాటలోనే వుంది అదృష్టం అనేది!



తన దగ్గరున్న సరుకులో దేనికి ఎక్కువ డిమాండ్ వుందో ఏది చూపిస్తే జనం విరగబడతారో జ్యోతిలక్ష్మికి బాగా తెలుసు గనుకనే యీ పోజు యిచ్చింది కృష్ణ నిర్మిస్తున్న "మోసగాళ్ళకు మోసుగాడు" లో!

ఎడిటర్స్ మెయిల్



ఏ పార్టు కా పార్టు చూస్తే అన్నిటా అన్నిచోట్లా కొత్త యౌవనాల గుబాళింపులు కనిపిస్తూనే వున్నాయి. లాంగ్ షాట్‌లో ముఖం కూడా నిండుగానే వుంది. మసక వెల్తుర్లో మందు కొట్టిన తర్వాత మజాకు లోటు రానివ్వరు యిలాటి పిల్లలు. అయినా యెంత అందగత్తో తేలాలంటే లతను "మిడతంభోట్లు"లోనే చూడాలి!

మనచేత కాదు. మనకే దిక్కు లేదు!

రామ రామ! సలీమా అలా యెండిపోయిందేమిటండి?

సినిమాల్లోకి వచ్చిన కొత్తలో చాలా మంది అలా అయిపోవడం సహజమే. మొట్ట మొదటి శ్రమలో వున్న రక్త బిగి ఆరిపోతుంది. అక్కణ్నుంచి వస్తుంది కొత్త రక్తమూ కొత్త పొంగూ. చూడండి. ఏడాది పోతే మీరే "బొనండోయ్!" అంటారు. ఆవిడ దృష్టిలో చెడ్డ పేరు మిగుల్చుకోకండి కామెంట్స్ చేసి!

రక్త సంబంధంలో సావిత్రికి అన్నగా నటించుటకు నిరాకరించిన నాగేశ్వర్రావు యిప్పుడు అంజలీదేవికి తమ్ముడుగా కొడుకుగా నటించుటకు ఎలా ఒప్పుకుంటున్నాడు?

అన్న అంటే పెద్దవాడు అని కదా! తక్కినవన్నీ చిన్నవాడు అని గదా సూచిస్తాయి. తారలకంటె తను పెద్ద అనిపించుకోవడం ఇష్టం వుండ దాయనకు! అదే ఆయన్ను నిలబెట్టుకు వస్తున్న సత్యం యింతవరకూ!

విజయలలిత జ్యోతిలక్ష్మిల తొడలు చూసి చూసి బోరు కొడుతోంది. కొత్త జతలు తేకూడదూ నిర్మాతలు?

తెస్తూనే వున్నారు. కాని నాశిరకం తప్పితే బంగినిపల్లి సరుకు దొరకడం లేదు!

ఇక్కడ ఒకాయనకు ఇద్దరు ఆడపిల్లలు కలిగారు. భర్త రంగూ కాదు. భార్య రంగూ కాదు. అనుమానం కలిగి భార్యను ఒదిలేశాడు. అతగాడికి మీ సలహా?

ఎవరో ఒకరి రంగైనా రావాలి పిల్లలకి అది శాస్త్రం. కాని యీ రోజుల్లో శాస్త్రాలకు అతీతంగానే జరుగుతున్నాయి అన్నీకూడా! ఋజూలేకుండా తొందరపడ్డం అతగాడికి మంచిదికాదు. మరోసారి ట్రై చెయ్యమనండి. తప్పు చేసే అవకాశం లేకుండా ఏదైనా లాక్ సిస్టం ఏర్పాటు చేసుకోమనండి!

నక్కిన బాబూరావు-ఖర్గపూర్.

కృష్ణకుమారి తిరిగి ఎన్. టి. ఆర్. తో నటిస్తుందంటారా?

యీ పరిశ్రమలో దేనికీ ఆశ్చర్య పోనక్కర్లేదు. ఏదైనా జరుగవచ్చు ఏ క్షణంలో అయినా-అప్పుడుఒదిలేసిన నాగేశ్వర్రావుతో కాదూ యిప్పుడు నటిస్తున్నది?

ఒకప్పుడు ప్రేయసీ ప్రియులుగా నటించిన వారు యిప్పుడు తల్లీబిడ్డలుగా నటిస్తూంటే ఎలా ఉంటాయి వారి ఫీలింగ్స్?

విశ్వాస ఘాతకుడా అన్నంత బాధగా ఉంటుంది ఆడదానికి. అయినా ఒక పిక్చరు యిప్పించాను యిది చాలదూ అన్నట్టు పోజు పెడతాడు మగవాడు. తప్పనిసరి పరిస్థితులు అవి! సర్దుకుపోతూనే వుంటారు!

రామారావుగార్ని కలిశారా యీ మధ్య?

ఒక ఫంక్షన్‌లో కలిశాం. ఆయన కుమారుడి పెళ్ళిలో కలిశాం. కమ్మగా నవ్వుకున్నాం. చేతులు కలుపుకున్నాం!

బాలు-ఖర్గపూర్.

ఫలానావాడు మంచి స్నేహితుడని గుర్తించడం ఎలా?

జేబు నిండుగా వున్నప్పుడు చూసి అప్పు అడగండి. ఆలోచించకుండా వెంటనే జేబులోకి చెయ్యి పోనిచ్చాడా మంచి స్నేహితుడు. లేదా మీకో స్నేహితుడు లేడు అనుకోండి?

ఆర్. వై. చంద్ర-విజయవాడ.

జమున నటించని నాగేశ్వర్రావు చిత్రాల శత దినోత్సవాలకు తరచుగా బహుమతి ప్రదాతగా జముననే తెస్తూ ఉంటారు. కారణం?

వ్యక్తిత్వంగల వాళ్ళంటే నాగేశ్వర్రావుకు గౌరవం. అందునా ఆమె సీనియర్ ఆర్టిస్టు. యీ రెండు మంచి లక్షణాలూ ఆయనలో లేకుంటే ఆయనా యీ పరిశ్రమలో ఉన్న సామాన్యులలో జమే!

నాగేశ్వర్రావును నేనెంతో గౌరవిస్తాను. కాని మీ ఏప్రిల్‌ఫూల్ న్యూస్ నిజమై ఆయన సినిమాల్లోంచి విరమిస్తే ఆ తర్వాత సినిమా హాల్సు అన్నీ రైసుమిల్లులుగా మారిపోతాయంటాను. ఏమంటారు?

గౌరవం ఉండచ్చుగాని అంత పిచ్చి నమ్మకాలు పెట్టుకోకూడదు. నెహ్రూ పోయిన తర్వాత భారతదేశం బ్రతికింది. నాగేశ్వర్రావు రిటైర్ అయితే వచ్చే లోటేమీలేదు. రౌడీరాణిలోనూ పగసాధిస్తాలోనూ మనుషులు మారాలిలోనూ ఏ నాగేశ్వర్రావు ఉన్నాడు గనుక!

ఇటీవల ఆంధ్రపత్రిక యింటర్వ్యూలో రామారావును గురించి జవాబిస్తూ నాగేశ్వర్రావు రామారావు రావణుడి పాత్రలో నాకు నచ్చారన్నారు. దాని అంతరార్థం?

అది శ్రీరామచంద్రుడిలాటి వ్యక్తి అనదగిన మాట! నాగేశ్వర్రావుకాదు!

ఉత్తమ నటి జానకిని తమిళులే ఎక్కువ ఆదరించుతున్నారు. తెలుగు వాళ్లలో ఏమిటి లోపం?

తెలుగువాళ్ళు మనుషులు కారనీ వాళ్ళకి మగతనం లేదనీ అన్నట్టుగా బిహేవ్ చేస్తుందావిడ! ఇది నా ఆరోపణ. ఇందు కావిడ సమాధానం చెప్ప గలిగితే తెలుగులో ఆవిడ ఎందుకు వెనకబడిందో ఆ సమాధానం సులువుగానే లభిస్తుంది! ఏ ఆడదైనా అవమానిస్తే భరించగలడేమోగాని అలాటిఆడది అవమానిస్తే భరించలేడు తెలుగువాడు! ప్రతి పుట్టిన రోజుకీ తమిళ జర్నలిస్టుల్నే పిల్చుకుంటుందిగాని మమ్మల్ని పిలిచిందా? చెప్పండి!!

బాబు-ఖర్గపూర్.

వాణిశ్రీ హీరోయిన్ అయింది. మరీ గీతాంజలి ఎందుకు కాలేకపోతోంది?

వాణిశ్రీకి మరదలు హీరోయినుగానే వెలగాలన్న పట్టుదలగల బావగారున్నారు. గీతాంజలికి లేడు. ఎందుకంటే నేనెలా చెప్పగలను!

బాలసుబ్రహ్మణ్యం ఘంటసాల అంతటివాడు ఔతాడంటారా?

అవుతాడు ఆయన తర్వాత!

ఇప్పుడొస్తూన్న సినిమాలు వినోదానికా? విజ్ఞానానికా?

రెండూ అక్కర్లేని లక్షలాది ప్రజలకు!

యస్. ఆర్. అవధాని-రాజమండ్రి.

ఇంటూరి తన "సినిమా"లో యింత కాలంగా కృష్ణకుమారి వెనకబడడానికి కారణం "కొంతమంది ప్రముఖులు వెన్నుపోటు" పొడవడమేనని వ్యాఖ్యానించారు. ఎవరండీ ఆ ప్రముఖులు?

ఆయన్నే అడగండి. చెప్పగల ధైర్యం ఉంటే చెబుతారు!



కొండల మధ్య సెలయేులా సుందరంగా ఉంది ఆ పైట! ముఖంలో కొత్త యౌవనమూ పెదవుల్లో కైపూ ఉన్నాయి. అందచందాల సంగతి వేరు! "మిడతంభొట్లు"లో లత భరణీ కుమార్.

ఎడిటర్స్ మెయిల్



ఏ పార్టు కా పార్టు చూస్తే అన్నిటా అన్నిచోట్లా కొత్త యౌవనాల గుబాళింపులు కనిపిస్తూనే వున్నాయి. లాంగ్ షాట్‌లో ముఖం కూడా నిండుగానే వుంది. మసక వెల్తుర్లో మందు కొట్టిన తర్వాత మజాకు లోటు రానివ్వరు యిలాటి పిల్లలు. అయినా యెంత అందగత్తో తేలాలంటే లతను "మిడతంభొట్లు"లోనే చూడాలి!

మనచేత కాదు. మనకే దిక్కు లేదు!

రామ రామ! సలీమా అలా యెండిపోయిందేమిటండి?

సినిమాల్లోకి వచ్చిన కొత్తలో చాలా మంది అలా అయిపోవడం సహజమే. మొట్ట మొదటి శ్రమలో వున్న రక్త బిగి ఆరిపోతుంది. అక్కణ్నుంచి వస్తుంది కొత్త రక్తమూ కొత్త పొంగూ. చూడండి. ఏడాది పోతే మీరే "బొనండోయ్!" అంటారు. ఆవిడ దృష్టిలో చెడ్డ పేరు మిగుల్చుకోకండి కామెంట్స్ చేసి!

రక్త సంబంధంలో సావిత్రికి అన్నగా నటించుటకు నిరాకరించిన నాగేశ్వర్రావు యిప్పుడు అంజలీదేవికి తమ్ముడుగా కొడుకుగా నటించుటకు ఎలా ఒప్పుకుంటున్నాడు?

అన్న అంటే పెద్దవాడు అని కదా! తక్కినవన్నీ చిన్నవాడు అని గదా సూచిస్తాయి. తారలకంటె తను పెద్ద అనిపించుకోవడం ఇష్టం వుండదాయనకు! అదే ఆయన్ను నిలబెట్టుకు వస్తున్న సత్యం యింతవరకూ!

విజయలలిత జ్యోతిలక్ష్మిల తొడలు చూసి చూసి బోరు కొడుతోంది. కొత్త జతలు తేకూడదూ నిర్మాతలు?

తెస్తూనే వున్నారు. కాని నాశిరకం తప్పితే బంగినిపల్లి సరుకు దొరకడం లేదు!

ఇక్కడ ఒకాయనకు ఇద్దరు ఆడపిల్లలు కలిగారు. భర్త రంగూ కాదు. భార్య రంగూ కాదు. అనుమానం కలిగి భార్యను ఒదిలేశాడు. అతగాడికి మీ సలహా?

ఎవరో ఒకరి రంగైనా రావాలి పిల్లలకి ఆది శాస్త్రం. కాని యీ రోజుల్లో శాస్త్రాలకు అతీతంగానే జరుగుతున్నాయి అన్నీ కూడా! ఋజూలేకుండా తొందరపడ్డం అతగాడికి మంచిదికాదు. మరోసారి ట్రై చెయ్యమనండి. తప్పు చేసే అవకాశం లేకుండా ఏదైనా లాక్ సిస్టం ఏర్పాటు చేసుకోమనండి!

నక్కిన బాబూరావు-ఖర్గపూర్.

కృష్ణకుమారి తిరిగి ఎన్. టి. ఆర్. తో నటిస్తుందంటారా?

యీ పరిశ్రమలో దేనికీ ఆశ్చర్య పోనక్కర్లేదు. ఏదైనా జరుగవచ్చు ఏ క్షణంలో అయినా-అప్పుడుఒదిలేసిన నాగేశ్వర్రావుతో కాదూ యిప్పుడు నటిస్తున్నది?

ఒకప్పుడు ప్రేయసీ ప్రియులుగా నటించిన వారు యిప్పుడు తల్లీ బిడ్డలుగా నటిస్తూంటే ఎలా ఉంటాయి వారి ఫీలింగ్స్?

విశ్వాస ఘాతకుడా అన్నంత బాధగా ఉంటుంది ఆడదానికి. అయినా ఒక పిక్చరు యిప్పించాను యిది చాలదూ అన్నట్టు పోజు పెడతాడు మగవాడు. తప్పనిసరి పరిస్థితులు అవి! సర్దుకు పోతూనే వుంటారు!

రామారావుగార్ని కలిశారా యీ మధ్య?

ఒక ఫంక్షన్‌లో కలిశాం. ఆయన కుమారుడి పెళ్ళిలో కలిశాం. కమ్మగా నవ్వుకున్నాం. చేతులు కలుపుకున్నాం!

బాలు-ఖర్గపూర్.

ఫలానావాడు మంచి స్నేహితుడని గుర్తించడం ఎలా?

జేబు నిండుగా వున్నప్పుడు చూసి అప్పు అడగండి. ఆలోచించకుండా వెంటనే జేబులోకి చెయ్యి పోనిచ్చాడా మంచి స్నేహితుడు. లేదా మీకో స్నేహితుడు లేడు అనుకోండి?

ఆర్. వై. చంద్ర-విజయవాడ.

జమున నటించని నాగేశ్వర్రావు చిత్రాల శత దినోత్సవాలకు తరచుగా బహుమతి ప్రదాతగా జముననే తెస్తూ ఉంటారు. కారణం?

వ్యక్తిత్వంగల వాళ్ళంటే నాగేశ్వర్రావుకు గౌరవం. అందునా ఆమె సీనియర్ ఆర్టిస్టు. యీ రెండు మంచి లక్షణాలూ ఆయనలో లేకుంటే ఆయనా యీ పరిశ్రమలో ఉన్న సామాన్యులలో జమే!

నాగేశ్వర్రావును నేనెంతో గౌరవిస్తాను. కాని మీ ఏప్రిల్‌ఫూల్ న్యూస్ నిజమై ఆయన సినిమాల్లోంచి విరమిస్తే ఆ తర్వాత సినిమా హాల్సు అన్నీ రైసుమిల్లులుగా మారిపోతాయంటాను. ఏమంటారు?

గౌరవం ఉండచ్చుగాని అంత పిచ్చి నమ్మకాలు పెట్టుకోకూడదు. నెహ్రూ పోయిన తర్వాత భారతదేశం బ్రతికింది. నాగేశ్వర్రావు రిటైర్ అయితే వచ్చే లోటేమీలేదు. రౌడీరాణిలోనూ పగసాధిస్తాలోనూ మనుషులు మారాలిలోనూ ఏ నాగేశ్వర్రావు ఉన్నాడు గనుక!

ఇటీవల ఆంధ్రపత్రిక యింటర్వ్యూలో రామారావును గురించి జవాబిస్తూ నాగేశ్వర్రావు రామారావు రావణుడి పాత్రలో నాకు నచ్చారన్నారు. దాని అంతరార్థం?

అది శ్రీరామచంద్రుడిలాటి వ్యక్తి అనదగిన మాట! నాగేశ్వర్రావుకాదు!

ఉత్తమ నటి జానకిని తమిళులే ఎక్కువ ఆదరించుతున్నారు. తెలుగు వాళ్లలో ఏమిటి లోపం?

తెలుగువాళ్ళు మనుషులు కారనీ వాళ్ళకి మగతనం లేదనీ అన్నట్టుగా బిహేవ్ చేస్తుందావిడ! ఇది నా ఆరోపణ. ఇందు కావిడ సమాధానం చెప్ప గలిగితే తెలుగులో ఆవిడ ఎందుకు వెనకబడిందో ఆ సమాధానం సులువుగానే లభిస్తుంది! ఏ ఆడదైనా అవమానిస్తే భరించగలడేమోగాని అలాటిఆడది అవమానిస్తే భరించలేడు తెలుగువాడు! ప్రతి పుట్టిన రోజుకీ తమిళ జర్నలిస్టుల్నే పిల్చుకుంటుందిగాని మమ్మల్ని పిలిచిందా? చెప్పండి!!

బాబు-ఖర్గపూర్.

వాణిశ్రీ హీరోయిన్ అయింది. మరీ గీతాంజలి ఎందుకు కాలేకపోతోంది?

వాణిశ్రీకి మరదలు హీరోయినుగానే వెలగాలన్న పట్టుదలగల బావగారున్నారు. గీతాంజలికి లేడు. ఎందుకంటే నేనెలా చెప్పగలను!

బాలసుబ్రహ్మణ్యం ఘంటసాల అంతటివాడు ఔతాడంటారా?

అవుతాడు ఆయన తర్వాత!

ఇప్పుడొస్తూన్న సినిమాలు వినోదానికా? విజ్ఞానానికా?

రెండూ అక్కర్లేని లక్షలాది ప్రజలకు!

యస్. ఆర్. అవధాని-రాజమండ్రి.

ఇంటూరి తన "సినిమా"లో యింత కాలంగా కృష్ణకుమారి వెనకబడడానికి కారణం "కొంతమంది ప్రముఖులు వెన్నుపోటు" పొడవడమేనని వ్యాఖ్యానించారు. ఎవరండీ ఆ ప్రముఖులు?

ఆయన్నే అడగండి. చెప్పగల ధైర్యం ఉంటే చెబుతారు!



కొండల మధ్య సెలయేటిలా సుందరంగా ఉంది ఆ పైట! ముఖంలో కొత్త యౌవనమూ పెదవుల్లో కైపూ ఉన్నాయి. అందచందాల సంగతి వేరు! "మిడతంభొట్లు"లో లత భరణీ కుమార్.

ఎడిటర్స్ మెయిల్

బి. త్రినాధరావు-కాకినాడ.
దసరాబుల్లోడు చూసి నేర్చుకోవలసింది చాలా ఉంది అని ప్రశంసించారు శ్రీ పిడతల రంగారెడ్డి. ఏమిటండీ ఆనేర్చుకోవలసింది?

పిటపిటలాడే అందమైన ఆడపిల్లని ఏ నదీ తీరానికో తీసుకుపోయి తడిపి చూసుకుని ఆనందించడం! నాకు కనిపించిందీ నేను మరచిపోలేనిదీ అంతే!

కె. సురేష్-నిజామాబాద్.
ఇంతకీ ప్రసాద్ ఆర్ట్సులో హీరోయిన్ మీ కృష్ణకుమారేనా?

హీరోయిన్ జయలలిత. కృష్ణకుమారి జూ॥ శ్రీరంజనినో శాంతకుమారినో హేమలతనో దెబ్బతీసి ఉంటుంది!

ఎడిటర్‌జీ! మీ సమీక్షలు నిర్మాతనుబట్టి రాస్తారా? లేక చిత్రాన్నీ అందులోని మంచి చెడ్డల్నిబట్టి రాస్తారా?

మంచి ప్రశ్న! నిర్మాతనుబట్టి రాస్తే నేను శ్రీకృష్ణ విజయం మాష్టర్ కిలాడీ చిత్రాల్ని కళా ఖండాలని రాయాలి. అంత మంచి స్నేహితుల్ని దూరం చేసుకున్న అవివేకిని!

ఎన్. ఉమామహేశ్వర్రావు-ఖర్గపూర్.
విద్యావంతుడు విద్యలేని దాన్ని పెళ్ళి చేసుకుందుకు సిద్ధపడతాడు. విద్యావతి విద్యలేని వాణ్ణి చేసుకోదు. ఇది సహజం. ఎందువల్ల?

ఎంత మంచిదైనా ఆడదానికి కావలసినవి రెండే రెండు. ఒకటి డబ్బు. రెండోది వుంటే గింటే మొగుడిబలం. బలం ఎక్కడైనా దొరుకుతుందేమో గాని డబ్బు దొరకదు గదా. చదువుకున్నవాడైతే బాగా సంపాదించగలడు. కనుక విద్యావతి విద్యావంతుణ్ణి ప్రిఫర్ చేస్తుంది! మగవాడికి ఆడదాని సంపాదనతో నిమిత్తం ఉండదు గనుక బాగుంటే చాలు యిష్టపడతాడు!

మన సినిమాలన్నీ ప్రేమ చుట్టూ పరిభ్రమిస్తాయి. ఎందుకండీ?

సినిమాలే కాదు. మనం కూడా. అనుకున్న ఆడది ఆడుకుందుకు వస్తానంటే ఆఫీసుక్కూడా సెలవు పెడతాం. కాదంటారా? సృష్టి స్వారస్యమే అందులో ఉంది!

స్త్రీ సహజంగా ఎక్కువగా దేన్ని ప్రేమిస్తుంది?

పదిమందిలో తనకున్న అంతస్తును! ఆ అంతస్తు అందుకుందుకు అవకాశం యివ్వగల మొగుణ్ణి!

ఎల్. ఆర్. యీశ్వరి పాటలు క్లాస్ ప్రేక్షకులకు నచ్చవు. ఎందుచేత?

ఎవరు క్లాస్? ఎవరు మాస్? యిదే అర్థం కావడంలేదు నాకీ రోజుల్లో. ఎల్. ఆర్. యీశ్వరి విరుపుల్నీ జ్యోతిలక్ష్మి కుదుపుల్నీ రెండున్నర రూపాయిల క్లాస్ వాళ్ళే ఎక్కువగా చూస్తున్నారిప్పుడు. నెలకు మూడొందలు తెచ్చుకునే క్లాస్ మనిషి పాపం రూపాయి పావలా క్లాసులోనే కూర్చుంటున్నాడు! సినిమాల్లో ఏది పెరిగినా అది క్లాస్ ప్రేక్షకుల భిక్షే అంటే నమ్మండి!

ఎన్. జనార్దన్-నిజామాబాద్.
శర్మగారూ! రంగేళీ రాజా చూశారా? ఎలా ఉంది?

ఎలా ఉంది? అని కాదు అడగవలసింది. ఎలా ఉన్నాయి అని!....బాగున్నాయి చక్కగా నాజూగ్గా బలంగా పొడుగ్గా! నాగేశ్వర్రావు శుద్ధ దండుగ!

వి. కె. హరనాథ్-బెల్లంపల్లి.
ప్రస్తుతం కాంచన రామారావుతో నటించడంలేదు కారణం?

నాగేశ్వర్రావుతో నాలుగు చిత్రాలున్న ఏ హీరోయిన్ ఏనాడు రామారావుతో నటించింది కనుక! అదే నాగేశ్వర్రావు ప్రత్యేకత! పాపం-అనవసరంగా గొడవలు పడ్డం తప్పితే రామారావుకా చాకచక్యం సమర్థతా సున్న!




తనకు పరిపూర్ణ సంతృప్తి ఏర్పడితేతప్ప యీసారి చిత్రం విడుదలకు తొందరపడలేదు అన్నపూర్ణా అధినేత శ్రీ దుక్కిపాటి. ప్రజల్లో సంచలనం రగల్చగల స్వంత కధాకథనం గల "అమాయకురాలు" ను జూన్ మూడవ తేదీన విడుదల చేస్తున్నారు.

సుంకర రామారావు-ఎలమంచిలి.
మనసు మాంగల్యం రంగేళీ రాజా సుపుత్రుడు-ఏమిటీ చిత్రాలు? మీరైనా చెప్పకూడదా నాగేశ్వర్రావుకు యిలాటి చెత్త తగ్గించుకోమని?

ఇప్పట్లో మనమాట వినడాయన. దసరాబుల్లోడు అఖండ విజయం ఆయన్ని ఆకాశంలో నిలబెట్టింది. కూతురు పెళ్ళికి కాగడా శర్మనే మరచి పోయాడాయన అడ్డమైన వెంకమ్మలకీ పర్సనల్ లెటర్సు వ్రాయడంలో!

ఎడిటర్‌జీ! ఆంధ్ర దేశంలోని వ్యభిచార స్త్రీల వీధులన్నీ కంఠోపాఠంగా రాస్తూ వుంటారు కదా. ఎలా తెలుసు మీకు? చెడ తిరిగారా?



ఎ. వి. యం. వారి 'మై సుందర్ హూఁ' హిందీ చిత్రంలో బొచ్చుకుక్కపిల్లలా అమాయకతలూ అందాలూ చూపుతున్న అభినేత్రి లీనా చంద్రావర్కార్.

రవి ఎరుగంగనిది కవి ఎరుంగు అంటారు. జర్నలిష్టు పోలేని చోటూ పోరాని చోటూ వుండదు. అవసరమైతే సానివాడలకీ లేకపోతే సమర రంగ ప్రాంతాలకూ కూడా తరలి పోవలసిన బాధ్యతలూ రైట్సూ వుంటాయి మాకు! అయితే అందరూ కాదనుకోండి. రోజూ డాక్టరాఫీసులకు పరుగు పెట్టే మహా పతివ్రతలకూ నిలయమే మా వృత్తి!

కృష్ణ, విజయవాడ.
జర్నలిష్టు మధుమూర్తి చనిపోయారు. కనీసం మీరు మీ పత్రికలో సంతాప ప్రకటన కూడా వెయ్యలేదు. సాటి జర్నలిష్టుం పట్ల మీ కున్న అభిమానం అంతేనా?

మంచివాడు మధుమూర్తి. మంచి వాళ్ళను పూర్తిగా ఉపయోగించుకోవడమే తప్ప తల్చుకోవడం చస్తే జరగదు యీ పరిశ్రమలో. నేనూ పరిశ్రమలో ఒకణ్ణే. అది గాక ఆయన నా గురించి ఏ నాడు ఏ ప్రత్యేక సంచిక వేశాడు గనుక కృతజ్ఞత చెప్పుకుందుకు! వేయించు కున్న వాళ్ళు తల్చుకున్నారు గనుకనా! యీ పరిశ్రమలో అంత మంచివాడుగా నాకు పేరు తేవద్దు అని దేవుడికి ఓ నమస్కారం చేసుకున్నాను. నమ్మండి!

జీవిత చక్రం తెలుగు చిత్రానికి తొలిసారిగా శంకర్ జైకిషన్‌లు సంగీతం నిర్వహించారని గొప్పగా చెప్పుకున్నారు నిర్మాతలు. మరి "ప్రేమ లేఖలు" తెలుగు చిత్రానికి యిచ్చింది ఎవరు?

తెలుగు వాళ్ళకి అంత జ్ఞాపక శక్తి వుండి ఏడిచిందన్న సంగతి నిర్మాతలకెలా తెలుసు? అప్పు డప్పుడు కొంతమంది నిర్మాతలు "ఇది తొలి తెలుగు చిత్రం" అని రాయించి కూడా దిద్దుకుంటున్నారు యీ మధ్య!

ఎ. చిట్టిబాబు-విజయవాడ
నా స్నేహితుడు ఒకణ్ణి ఒక క్రిష్టియన్ యువతిగా గాఢంగా ప్రేమిస్తోంది. అతనామెను ప్రేమిస్తునట్టు నటిస్తున్నాడనీ చివరి కామెను దగా చేస్తాడనీ నా అనుమానం. మీ సలహా!

ఎందుకైనా మంచిది పెళ్ళి అయేంత వరకూ నిరోధ్ వాడనిదే దగ్గరకు చేర నివ్వద్దని ఆ అమ్మాయికి నా మాటగా చెప్పండి. పిల్ల చెడిపోతే దేవుడెరుగు. జనాభాతో దేశం చెడిపోకుండా కాపాడ్డం మన ధర్మం!

పి.వి.యీశ్వర సత్యనారాయణ-మునగపాక
మా ప్రాంతం నుంచి సినిమాల్లో చేరాలని యిద్దరు అక్కాచెల్లెళ్ళు వచ్చారు. కాని ఏ చిత్రంలోనూ కనిపించడం లేదు. ఏమైనట్టు?

ప్రయత్నాలు చేస్తూనే వుండి వుంటారు. పేర్లు చెబితే మన కెక్కడైనా తగిలారేమో చెప్పగలను! యీ యిండస్ట్రీలో అలాటి అక్కచెల్లెళ్ళు కనీసం రెండు వేల జత లుంటాయి. ఎలా చెప్పగలను చెప్పండి!

శర్మగారూ! పత్రిక ఆలస్యమౌతోంది?

ఒకటి రెండు నెల్లలో కాగితం యింపోర్టు వస్తుంది. అంతవరకూ దాని కోసం వేట తప్పదు. కాస్త ఓపిక పట్టాలి అభిమానంతో!

పి. ఆర్. చంద్రన్-నంద్యాల.
నీలం సంజీవరెడ్డి పై మీ అభిప్రాయం?

ఎక్కడున్నా రాయన? అసలంటూ వున్నట్టేనా!

పూర్వం పెళ్ళి అయిన మూడు నాలుగేళ్ళ దాకా పిల్లలు పుట్టేవారు కాదు అంతగా. ఇప్పుడు పెళ్ళి అయిన పది మాసాలుకూడా నిండకుండానే పుట్టుకొచ్చేస్తున్నారు. మీ వ్యాఖ్య!

అమోనియా సరుకు!

లింగం పట్టాభిరామయ్య-విశాఖపట్నం.
తొలినాటి అనుభూతి మధురమధురమైనదేనంటారా?

తొందర పడకుండా సుతారంగా సాగిస్తే మధుర మధురమైనదే? కంగారు పడితే అదికూడా నక్సలైట్ ఉద్యమంలాగే రసాభాసై రక్తపాతం తప్పమరేదీ మిగలదు! రెండో రోజు ఏడుస్తూనే వస్తుంది గదిలోకి!

ఎడిటర్స్ మెయిల్

బి. త్రినాధరావు-కాకినాడ.
దసరాబుల్లోడు చూసి నేర్చుకోవలసింది చాలా ఉంది అని ప్రశంసించారు శ్రీ పిడతల రంగారెడ్డి. ఏమిటండీ ఆనేర్చుకోవలసింది?

పిటపిటలాడే అందమైన ఆడపిల్లని ఏ నదీ తీరానికో తీసుకుపోయి తడిపి చూసుకుని ఆనందించడం! నాకు కనిపించిందీ నేను మరచిపోలేనిదీ అంతే!

కె. సురేష్-నిజామాబాద్.
ఇంతకీ ప్రసాద్ ఆర్ట్సులో హీరోయిన్ మీ కృష్ణకుమారేనా?

హీరోయిన్ జయలలిత. కృష్ణకుమారి జూ॥ శ్రీరంజనినో శాంతకుమారినో హేమలతనో దెబ్బతీసి ఉంటుంది!

ఎడిటర్‌జీ! మీ సమీక్షలు నిర్మాతనుబట్టి రాస్తారా? లేక చిత్రాన్నీ అందులోని మంచి చెడ్డల్నిబట్టి రాస్తారా?

మంచి ప్రశ్న! నిర్మాతనుబట్టి రాస్తే నేను శ్రీకృష్ణ విజయం మాష్టర్ కిలాడీ చిత్రాల్ని కళా ఖండాలని రాయాలి. అంత మంచి స్నేహితుల్ని దూరం చేసుకున్న అవివేకిని!

ఎన్. ఉమామహేశ్వర్రావు-ఖర్గపూర్.
విద్యావంతుడు విద్యలేని దాన్ని పెళ్లి చేసుకుందుకు సిద్ధపడతాడు. విద్యావతి విద్యలేని వాణ్ణి చేసుకోదు. ఇది సహజం. ఎందువల్ల?

ఎంత మంచిదైనా ఆడదానికి కావలసినవి రెండే రెండు. ఒకటి డబ్బు. రెండోది వుంటే గింటే మొగుడిబలం. బలం ఎక్కడైనా దొరుకుతుందేమోగాని డబ్బు దొరకదు గదా. చదువుకున్నవాడైతే బాగా సంపాదించగలడు. కనుక విద్యావతి విద్యావంతుణ్ణి ప్రిఫర్ చేస్తుంది! మగవాడికి ఆడదాని సంపాదనతో నిమిత్తం ఉండదు గనుక బాగుంటే చాలు యిష్టపడతాడు!

మన సినిమాలన్నీ ప్రేమ చుట్టూ పరిభ్రమిస్తాయి. ఎందుకండీ?

సినిమాలే కాదు. మనం కూడా. అనుకున్న ఆడది ఆడుకుందుకు వస్తానంటే ఆఫీసుక్కూడా సెలవు పెడతాం. కాదంటారా? సృష్టి స్వారస్యమే అందులో ఉంది!

స్త్రీ సహజంగా ఎక్కువగా దేన్ని ప్రేమిస్తుంది?

పదిమందిలో తనకున్న అంతస్తును! ఆ అంతస్తు అందుకుందుకు అవకాశం యివ్వగల మొగుణ్ణి!

ఎల్. ఆర్. యీశ్వరి పాటలు క్లాస్ ప్రేక్షకులకు నచ్చవు. ఎందుచేత?

ఎవరు క్లాస్? ఎవరు మాస్? యిదే అర్థం కావడంలేదు నాకీ రోజుల్లో. ఎల్. ఆర్. యీశ్వరి విరుపుల్నీ జ్యోతిలక్ష్మి కుదుపుల్నీ రెండున్నర రూపాయిల క్లాస్ వాళ్ళే ఎక్కువగా చూస్తున్నారిప్పుడు. నెలకు మూడొందలు తెచ్చుకునే క్లాస్ మనిషి పాపం రూపాయి పావలా క్లాసులోనే కూర్చుంటున్నాడు! సినిమాల్లో ఏది పెరిగినా అది క్లాస్ ప్రేక్షకుల భిక్షే అంటే నమ్మండి!

ఎన్. జనార్దన్-నిజామాబాద్.
శర్మగారూ! రంగేళీ రాజా చూశారా? ఎలా ఉంది?

ఎలా ఉంది? అని కాదు అడగవలసింది. ఎన్ని ఉన్నాయి అని!....బాగున్నాయి చక్కగా నాజూగ్గా బలంగా పొడుగ్గా! నాగేశ్వర్రావు ఋద్ధ దండుగ!

వి. కె. హరనాథ్-వెల్లంపల్లి.
ప్రస్తుతం కాంచన రామారావుతో నటించడంలేదు కారణం?

నాగేశ్వర్రావుతో నాలుగు చిత్రాలున్న ఏ హీరోయిన్ ఏనాడు రామారావుతో నటించింది కనుక! అదే నాగేశ్వర్రావు




తనకు పరిపూర్ణ సంతృప్తి ఏర్పడితే తప్ప యీసారి చిత్రం విడుదలకు తొందర పడలేదు అన్నపూర్ణా అధినేత శ్రీ దుక్కిపాటి. ప్రజల్లో సంచలనం రగల్చగల స్వంత కథాకథనం గల "అమాయకురాలు" ను జూన్ మూడవ తేదీన విడుదల చేస్తున్నారు.

ప్రత్యేకత! పాపం-అనవసరంగా గొడవలు పడ్డం తప్పితే రామారావుకా వాచకత్వం సమర్థత సున్నా!

సుంకర రామారావు-ఎలమంచిలి.
మనసు మాంగల్యం రంగేళీ రాజా సుపత్తురుడు. ఏమిటీ చిత్రాలు? మీరైనా చెప్పకూడదా నాగేశ్వర్రావుకు యిలాటి చెత్త తగ్గించుకోమని?

ఇప్పట్లో మనమాట వినడాయన. దసరాబుల్లోడు అఖండ విజయం ఆయన్ని ఆకాశంలో నిలబెట్టింది. కూతురు పెళ్ళికి కాగడా శర్మనే మరచి పోయాడాయన అడ్డమైన వెంకమ్మలకి పర్సనల్ లెటర్సు వ్రాయడంలో!

ఎడిటర్‌జీ! ఆంధ్ర దేశంలోని వ్యభిచార స్త్రీల వీధులన్నీ కంకోపోతంగా రాస్తూ వుంటారు కదా. ఎలా తెలుసు మీకు? చెడ తిరిగారా?



ఎ. వి. యం. వారి 'మై సుందర్ హూఁ' హిందీ చిత్రంలో బొచ్చుకుక్కపిల్లలా అమాయకతలూ అందాలూ చూపుతున్న అభినేత్రి లీనా చంద్రావర్కార్.

రవి ఎరుంగనిది కవి ఎరుంగు అంటారు. జర్నలిష్టు పోలేని చోటూ పోరాని చోటూ వుండదు. అవసరమైతే సానివాడలకీ లేకపోతే సమర రంగ ప్రాంతాలకూ కూడా తరలి పోవలసిన బాధ్యతలూ రైట్సూ వుంటాయి మాకు! అయితే అందరూ కాదనుకోండి. రోజూ డాక్టరాఫీసులకు పరుగు పెట్టే మహా పతివ్రతలకూ నిలయమే మా వృత్తి!

కృష్ణ, విజయవాడ.
జర్నలిష్టు మధుమూర్తి చనిపోయారు. కనీసం మీరు మీ పత్రికలో సంతాప ప్రకటన కూడా వెయ్యలేదు. సాటి జర్నలిష్టుం పట్ల మీ కున్న అభిమానం అంతేనా?

మంచివాడు మధుమూర్తి. మంచి వాళ్ళను పూర్తిగా ఉపయోగించుకోవడమే తప్ప తల్చు కోవడం చస్తే జరగదు యీ పరిశ్రమలో. నేనూ పరిశ్రమలో ఒకణ్ణే. అది గాక ఆయన నా గురించి ఏ నాడు ఏ ప్రత్యేక సంచిక వేశాడు గనుక కృతజ్ఞత చెప్పుకుందుకు! వేయించు కున్న వాళ్ళు తల్చుకున్నారు గనుకనా! యీ పరిశ్రమలో అంత మంచివాడుగా నాకు పేరు తేవద్దు అని దేవుడికి ఓ నమస్కారం చేసుకున్నాను. నమ్మండి!

జీవిత చక్రం తెలుగు చిత్రానికి తొలిసారిగా శంకర్ జైకిషన్‌లు సంగీతం నిర్వహించారని గొప్పగా చెప్పుకున్నారు నిర్మాతలు. మరి "ప్రేమ లేఖలు" తెలుగు చిత్రానికి యిచ్చింది ఎవరు?

తెలుగు వాళ్ళకి అంత జ్ఞాపక శక్తి వుండి ఏడిచిందన్న సంగతి నిర్మాతలకెలా తెలుసు? అప్పు డప్పుడు కొంత మంది నిర్మాతలు "ఇది తొలి తెలుగు చిత్రం" అని రాయించి కూడా దిద్దుకుంటున్నారు యీ మధ్య!

ఎ. చిట్టిబాబు-విజయవాడ
నా స్నేహితుడు ఒకణ్ణి ఒక క్రిష్టియన్ యువతిగా గాఢంగా ప్రేమిస్తోంది. అతనామెను ప్రేమిస్తునట్టు నటిస్తున్నాడనీ చివరి కామెను దగా చేస్తాడనీ నా అనుమానం. మీ సలహా!

ఎందుకైనా మంచిది పెళ్ళి అయేంత వరకూ నిరోధ్ వాడనిదే దగ్గరకు చేర నివ్వద్దని ఆ అమ్మాయికి నా మాటగా చెప్పండి. పిల్ల చెడిపోతే దేవుడెరుగు. జనాభాతో దేశం చెడిపోకుండా కాపాడ్డం మన ధర్మం!

పి.వి.యీశ్వర సత్యనారాయణ-మునగపాక
మా ప్రాంతం నుంచి సినిమాల్లో చేరాలని యిద్దరు అక్కాచెల్లెళ్ళు వచ్చారు. కాని ఏ చిత్రంలోనూ కనిపించడం లేదు. ఏమైనట్టు?

ప్రయత్నాలు చేస్తూనే వుండి వుంటారు. పేర్లు చెబితే మన కెక్కడైనా తగిలారేమో చెప్పగలను! యీ యిండస్ట్రీలో అలాటి అక్కచెల్లెళ్ళు కనీసం రెండు వేల జత లుంటాయి. ఎలా చెప్పగలను చెప్పండి!

శర్మగారూ! పత్రిక ఆలస్యమౌతోంది?

ఒకటి రెండు నెల్లలో కాగితం యింపోర్టు వస్తుంది. అంతవరకూ దాని కోసం వేట తప్పదు. కాస్త ఓపిక పట్టాలి అభిమానంతో!

పి. ఆర్. చంద్రన్-నంద్యాల.
నీలం సంజీవరెడ్డి పై మీ అభిప్రాయం?

ఎక్కడున్నా రాయన? అసలంటూ వున్నట్టేనా!

పూర్వం పెళ్ళి అయిన మూడు నాలుగేళ్ళ దాకా పిల్లలు పుట్టేవారు కాదు అంతగా. ఇప్పుడు పెళ్ళి అయిన పది మాసాలుకూడా నిండకుండానే పుట్టుకొచ్చేస్తున్నారు. మీ వ్యాఖ్య!

అమోనియా సరుకు!


లింగం పట్టాభిరామయ్య-విశాఖపట్నం.
తొలినాటి అనుభూతి మధురమధురమైనదేనంటారా?

తొందర పడకుండా సుతారంగా సాగిస్తే మధుర మధురమైనదే? కంగారు పడితే అదికూడా నక్సలైట్ ఉద్యమంలాగే రసాభాసై రక్తపాతం తప్పమరేదీ మిగలదు! రెండో రోజు ఏడుస్తూనే వస్తుంది గదిలోకి!

రంగేళీ రాజా: రవ్వల రాణి
ఏం పిక్చర్లు: ఏం టైటిల్స్

మట్టిలో కలిసిపోతున్న మంచి పిక్చర్లు:
లక్షలు సంపాదిస్తున్న చెత్త పిక్చర్లు:

ఈ నాడు ఎన్నో చిత్రాలు విడుదలవున్నాయి. వీటిలో కొన్ని చిత్రాలు అఖండ విజయం సాధిస్తుంటే ఎన్నో చిత్రాలు ఘోర పరాజయం పొందుతున్నాయి. ఇదివరలో ఒక చిత్రం అన్నివిధాల బాగుంటే బ్రహ్మాండమైన విజయం సాధించేది. అలాగే చిత్రం బాగుండక పోతే ఘోర పరాజయం పొందేది. కానీ ఈ నాడు మన తెలుగు చిత్రాలు ఒక క్రొత్త అలవాటు చేసుకొన్నాయి! మహోన్నతమైన ఆశయాలతో నిర్మించిన చిత్రాలు మట్టిలో కలిసిపోతున్నాయి. అర్థంలేని కథలతో నిర్మించిన చిత్రాలు అఖండ విజయం సాధిస్తున్నాయి. ఉదాహరణకి 'మాయని మమత' చిత్రం తీసుకొందాం ఈ చిత్రంలో అశ్వద్ధామ గారు వినిపించిన సంగీతం నేటి మన ప్రముఖ సంగీత దర్శకులు కూడా వినిపించలేదేమో అన్నంత మధురంగా వుంది. ఈ చిత్రంలోని మాధవయ్య పాత్రలో శ్రీ రామారావు నటన ఎంతో బాగుంది. కామేశ్వరరావు గారి దర్శకత్వ ప్రతిభ చిత్రం అడుగడుగునా ప్రతిబింబిస్తుంది. మొదటి రోజు ఈ చిత్రం చూచిన వారంతా "చిత్రం బాగుంది డెబ్భైరోజులు పోవచ్చు" అన్నారు. కానీ ఘోర పరాజయం పొందింది! కనీసం 30 రోజులయినా ప్రదర్శింపబడలేదు. అలాగే 'కోడలు దిద్దిన కాపురం' తీసుకొందాం. 'మాయని మమత' చిత్రంలోని మాధవయ్య పాత్రలో జీవించిన రామరావు ఈ చిత్రంలో తమ పాత్రను కనీసం అర్థం కూడా చేసుకోలేక పోయారు. ఈ చిత్రంలో ఆయన నటన ఘోరాతిఘోరంగా వుంది. నిజం చెప్పాలంటే ఒక నూతన నటుడు తన ప్రథమ చిత్రంలో యింతకంటె బాగా చేయగలడు. ఈ చిత్రంలో టి. వి. రాజు సంగీతం ఒక్క పాటలో తప్ప కర్ణ కఠోరం. ఇక యోగానంద్ దర్శకత్వం గురించి వ్రాయగల ఓపిక నాకు లేదు. ఈ చిత్రం మొదటి రోజు చూచిన వారందరూ పరమచెత్త, ముప్ఫయి రోజులు పోవటం గగనం అన్నారు. కానీ అఖండ విజయం సాధించి, 25 వారాలు ప్రదర్శించ బడ్డది! ఎన్. టి. ఆర్. స్వంత చిత్రాల లోకెల్లా చెత్త చిత్రమైన ఈ చిత్రం వారి స్వంత చిత్రాలన్నింటి కన్నా ఎక్కువ వసూలు చేసిందంటున్నారు. అదే విధంగా ఉన్నతమైన ఆశయాలతో కళాత్మకంగాను నీతిదాయకం గాను నిర్మించిన ఏక వీర మరో ప్రపంచం ఒకే కుటుంబం, వరకట్నం చిత్రాలు అంతంత మాత్రంగా పోయాయి. ఈ ఘోర పరాజయాలకూ, అఖండ విజయాలకూ కారణం ఏమిటా అని తల బద్దలు కొట్టుకొని చివరికి "అదృష్టం" అని తేల్చారు పెద్దలు! కాదనలేం. ఈనాటి చిత్రాల జయాపజయాల గురించి ఆలోచిస్తే ఖచ్చితంగా "అదృష్టం" అని అంగీకరించక తప్పదు. కాని చిత్రాల జయాపజయాలకు అదృష్టంతో పాటు తమ చిత్రాలకు నిర్మాతలు చేసే నామకరణం కారణం అని చెప్పక తప్పదు. ఉదాహరణకు 'దసరాబుల్లోడు' చిత్రం తీసుకోండి. ఈ చిత్రం అంత విజయం సాధించటం వింత అనే చెప్పాలి. ఈ చిత్రానికి నిర్మాతలు నిర్ణయించిన టైటిల్‌లో ఎంతో గ్లామర్ వుంది. ఇదే చిత్రానికి ఏ 'పవిత్ర ప్రేమ' అనో లేకపోతే 'త్యాగమూర్తి' అనో నామకరణం చేస్తే చస్తే యింత విజయవంతమయ్యేది కాదు. అలాగే ఒకే కుటుంబం తీసుకోండి. ఇటీవల వచ్చిన రామారావు గారి చిత్రాలలోకెల్ల యిద్ది ఉత్తమ చిత్రం. కాని యిది పరాజయం పొందింది. ఇదే చిత్రానికి నిర్మాతలు మరొక మంచి టైటిల్ యిచ్చి వుంటే యింత కంటె విజయం సాధించేది. అలాగే కోడలు దిద్దిన కాపురం చిత్రానికి ఏ 'అడుపాజ్ఞలు' అనో లేక 'చెదిరిన సంసారం' అనో పేరు పెట్టినట్లయితే సోదిలోకి లేకుండా పోయేది. ఇది మేము ఒప్పుకోము. తల్లా-పెళ్లామా, మనుషులు-మారాలి, చిక్కడు-దొరకడు చిత్రాల పేర్లు ఏ మంతా బాగున్నాయి. మరి అవి విజయం సాధించ లేదా అని అడగచ్చు. కాదనటంలేదు. చిత్రానికి పేరు బాగున్నంత మాత్రాన చిత్రం విజయవంత మవుతుందనీ లేక చిత్రం పేరు బాగోక పోయినంత మాత్రాన అపజయం పొందుతుందనీ కాదు చెప్పటం. చిత్రానికి చెత్త టైటిల్ పెడితే అది చిత్ర పరాజయానికి కొద్దో గొప్పో కారణం అని మాత్రమే చెప్పుతున్నాను. అలాగే చిత్రానికి మంచి టైటిల్ పెడితే అది చిత్ర విజయానికి కొంత దోహదకారి అని చెప్పక తప్పదు. సాధారణంగా చిత్రానికి పేరు బాగుంటే ప్రేక్షకులు ఉత్సాహం చూపిస్తారు. ఉదాహరణకి ప్రేక్షకులు 'ప్రేమ్‌నగర్' ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తారు గాని 'రైతు కుటుంబం' గూర్చి తలవను గూడా తలవరు!. వారానికి నాలుగు చిత్రాలు విడుదలవుతున్న ఈ రోజుల్లో ప్రతి చిత్రానికీ మంచి టైటిల్ దొరకటం కష్టమే. కాని నిర్మాతలు కొంత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, జాగ్రత్తగా ఆలోచించి టైటిల్ నిర్ణయించాలి. అంతే గాని చిత్రం పూర్తి చేసి ఏదో ఒక పేరు తగిలించి వూళ్ళ మీదికి వదిలితే లాభం లేదు. నిర్మాతలు ఎన్ని ప్రకటనలు చేసినా, ఎంతో పబ్లిసిటీ చేయించినా, చిత్రానికి పేరు బాగోక పోతే బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. ఈ మధ్య కొందరు నిర్మాతలు తమ చిత్రాలకి పరమ చెత్త టైటిల్స్ పెడుతున్నారు. చిత్రకళా వారి చిత్రానికి 'ఎంకి-నాయుడు బావ' అట టైటిల్. ఎవడన్నా చూస్తాడా ఆ చిత్రాన్ని? రవీంద్రా వారి చిత్రాలకి 'సిసింద్రీ చిట్టిబాబు' అని నామకరణం చేసారు. ఏమన్నా అర్థం వుందా ఆ పేరుకి? రాజ్యం వారి చిత్రం పేరు 'రంగేళీ రాజా'! రంగేళీరాజా, బోడిగుండు రాజా యివా చిత్రాలకు నిర్ణయించవలసిన పేర్లు? అలాగే లక్ష్మీ కళా చిత్ర వారి 'రైతుబిడ్డ' నవభారత్ వారి 'రైతు కుటుంబం' టైటిల్స్ ఏమీ బాగోలేదు. సుభాషిణీ వారి చిత్రానికి 'అదృష్ట జాతకుడు' అని పేరు పెట్టారు. ఎంతో చక్కగా వుంది యీ టైటిల్. అలాగే విశ్వభారతీ వారి 'శ్రీమంతుడు' మాధవీ వారి 'సుపుత్రుడు' పేర్లు మధురంగా వున్నాయి. ఏ చిత్రానికైనా గుర్తింపు చిత్రం యొక్క పేరును బట్టి వస్తుందనటం నిర్వివాదాంశం. ఏమైనా ఒక్కటి మాత్ర నిజం. నిర్మాతలు తమ చిత్రాలకు నిర్ణయించిన పేర్లు చిత్రవిజయానికి తోడ్పడక పోయినా, చిత్రం పరాజయానికి ముద్ర వేస్తాయని మాత్రం చెప్పక తప్పదు. —జి. జగన్మోహన్-గుంటూరు.



ఒక మంచి చిత్రం జాతినిస్పందించే చిత్రం తియ్యాలన్న దుగ్ధ బయలుదేరింది శ్రీ ఎస్. భావనారాయణలో. చూద్దాం— గౌరీశేష కంబైన్స్ బేనరుపై తయారౌతున్న చిత్రం ఎలా ఉంటుందో!!

గమనిక

పోష్టల్ సౌకర్యాల దృష్ట్యా కాగడా యీ సంచికనుంచి 1-15 తేదీల్లో గాక 5-20 తేదీల్లో విడుదల చేయడానికి నిశ్చయించాం. పత్రిక విడుదలలో వస్తున్న ఆలస్యాన్ని కవరు చేసుకుందుకు కూడా యిది ఎంతైనా ఉపకరిస్తుంది అని ఏజంట్లూ పాఠకులూ గ్రహించగలరు. యీ సంచిక పార్సిల్స్ చేరిన వెంటనే వచ్చే సంచికకు ఏజంట్లు పైకం పంపగలరు. ఆలస్యంగా చేరే ఆర్డర్లకు కాపీలు లభ్యం కావు.

సం॥ చందా 12 రూపాయలు

కాగడా: మద్రాసు-17.

(4 వ పేజీ తరువాయి)


న్యాయానికి ఆమె నిశ్చేష్టురాలు కానక్కరలేదు. ఎందువల్లనంటే ముద్దొచ్చి నప్పుడు చంకనెక్కమని తమకు అనుకూలత యున్నప్పుడు, తమను అభిమానించే వాళ్ళు యున్నప్పుడు పారితోషకం పెంచుకోక పోతే అలనాడు అంజలీ రామారావు నాగేశ్వరరావు అదిగాగలవారు ఆర్జించినట్టుగా ఆర్జించాలంటే ఈ తరానికి చెందిన శోభన్‌బాబుకు కృష్ణకు హరనాథ్‌కు సాధ్యమా!

నిర్మాతలు అందరిని సమాన దృష్టితో చూడరు. అలభ్యమై, సంకట పరిస్థితి ఏర్పడితే తప్ప ఒక్క రూపాయను వట్టినే వదలరు. ప్రముఖుల మర్యాదలకు వేనకు వేలు కర్చుచేసే వారు సామాన్యుల కనీసావసరాలను సమకూర్చేందుకు ఆలోచించను కూడా ఆలోచించరు. అటువంటప్పుడు స్థాయి పెంచుకుని,అన్నిటా ఆరాటం పెంచుకుని అతస్థు పెంచుకుని అందరికి మల్లేనే ఉన్నత పథాలకు చేరుకోసాలని శోభన్‌బాబు, కృష్ణ, హరనాథ్ రామకృష్ణ అదిగాగలవారు ప్రయత్నించుటలో తప్పేమున్నది! (రూపవాణి)

రంగేళీ రాజా: రవ్వల రాణి
ఏం పిక్చర్లు: ఏం టైటిల్స్

మట్టిలో కలిసిపోతున్న మంచి పిక్చర్లు:
లక్షలు సంపాదిస్తున్న చెత్త పిక్చర్లు:

ఈ నాడు ఎన్నో చిత్రాలు విడుదలవున్నాయి. వీటిలో కొన్ని చిత్రాలు అఖండ విజయం సాధిస్తుంటే ఎన్నో చిత్రాలు ఘోర పరాజయం పొందుతున్నాయి. ఇదివరలో ఒక చిత్రం అన్నివిధాల బాగుంటే బ్రహ్మాండమైన విజయం సాధించేది. అలాగే చిత్రం బాగుండక పోతే ఘోర పరాజయం పొందేది. కానీ ఈ నాడు మన తెలుగు చిత్రాలు ఒక క్రొత్త అలవాటు చేసుకొన్నాయి! మహోన్నతమైన ఆశయాలతో నిర్మించిన చిత్రాలు మట్టిలో కలిసిపోతున్నాయి. అర్థంలేని కథలతో నిర్మించిన చిత్రాలు అఖండ విజయం సాధిస్తున్నాయి. ఉదాహరణకి 'మాయని మమత' చిత్రం తీసుకొందాం ఈ చిత్రంలో అశ్వద్థామ గారు వినిపించిన సంగీతం నేటి మన ప్రముఖ సంగీత దర్శకులు కూడా వినిపించలేదేమో అన్నంత మధురంగా వుంది. ఈ చిత్రంలోని మాధవయ్య పాత్రలో శ్రీ రామారావు నటన ఎంతో బాగుంది. కామేశ్వరరావు గారి దర్శకత్వ ప్రతిభ చిత్రం అడు గడుగునా ప్రతిబింబిస్తుంది. మొదటి రోజు ఈ చిత్రం చూచిన వారంతా "చిత్రం బాగుంది డెబ్బైరోజులు పోవచ్చు" అన్నారు. కానీ ఘోర పరాజయం పొందింది! కనీసం 30 రోజులయినా ప్రదర్శింపబడలేదు. అలాగే 'కోడలు దిద్దిన కాపురం' తీసుకొందాం. 'మాయని మమత' చిత్రంలోని మాధవయ్య పాత్రలో జీవించిన రామరావు ఈ చిత్రంలో తమ పాత్రను కనీసం అర్థం కూడా చేసుకోలేక పోయారు. ఈ చిత్రంలో ఆయన నటన ఘోరాతిఘోరంగా వుంది. నిజం చెప్పాలంటే ఒక నూతన నటుడు తన ప్రథమ చిత్రంలో యింతకంటె బాగా చేయగలడు. ఈ చిత్రంలో టి. వి. రాజు సంగీతం ఒక్క పాటలో తప్ప కర్ణ కఠోరం. ఇక యోగానంద్ దర్శకత్వం గురించి వ్రాయగల ఓపిక నాకు లేదు. ఈ చిత్రం మొదటి రోజు చూచిన వారందరూ పరమచెత్త, ముప్ఫయి రోజులు పోవటం గగనం అన్నారు. కానీ అఖండ విజయం సాధించి, 25 వారాలు ప్రదర్శించ బడ్డది! ఎన్. టి. ఆర్. స్వంత చిత్రాల లోకెల్లా చెత్త చిత్రమైన ఈ చిత్రం వారి స్వంత చిత్రాలన్నింటి కన్నా ఎక్కువ వసూలు చేసిందంటున్నారు. అదే విధంగా ఉన్నతమైన ఆశయాలతో కళాత్మకంగాను నీతి దాయకం గాను నిర్మించిన ఏక వీర మరో ప్రపంచం ఒకే కుటుంబం, వరకట్నం చిత్రాలు అంతంత మాత్రంగా పోయాయి. ఈ ఘోర పరాజయాలకూ, అఖండ విజయాలకూ కారణం ఏమిటా అని తల బద్దలు కొట్టుకొని చివరికి "అదృష్టం" అని తేల్చారు పెద్దలు! కాదనలేం. ఈ నాటి చిత్రాల జయా పజయాల గురించి ఆలోచిస్తే ఖచ్చితంగా "అదృష్టం" అని అంగీకరించక తప్పదు. కాని చిత్రాల జయాపజయాలకు అదృష్టంతో పాటు తమ చిత్రాలకు నిర్మాతలు చేసే నామకరణం కారణం అని చెప్పక తప్పదు. ఉదాహరణకు 'దసరాబుల్లోడు' చిత్రం తీసుకోండి. ఈ చిత్రం అంత విజయం సాధించటం వింత అనే చెప్పాలి. ఈ చిత్రానికి నిర్మాతలు నిర్ణయించిన టైటిల్‌లో ఎంతో గ్లామర్ వుంది. ఇదే చిత్రానికి ఏ 'పవిత్ర ప్రేమ' అనో లేకపోతే 'త్యాగమూర్తి' అనో నామకరణం చేస్తే చస్తే యింత విజయవంతమయ్యేది కాదు. అలాగే ఒకే కుటుంబం తీసుకోండి. ఇటీవల వచ్చిన రామారావు గారి చిత్రాలలో కెల్ల యిద్ది ఉత్తమ చిత్రం. కాని యిది పరాజయం పొందింది. ఇదే చిత్రానికి నిర్మాతలు మరొక మంచి టైటిల్ యిచ్చి వుంటే యింత కంటె విజయం సాధించేది. అలాగే కోడలు దిద్దిన కాపురం చిత్రానికి ఏ 'అడుపాఞ్జలు' అనో లేక 'చెదిరిన సంసారం' అనో పేరు పెట్టినట్లయితే సోదిలోకి లేకుండా పోయేది. ఇది మేము ఒప్పుకోము. తల్లా-పెళ్లామా, మనుషులు-మారాలి, చిక్కడు-దొరకడు చిత్రాల పేర్లు ఏ మంతా బాగున్నాయి. మరి అవి విజయం సాధించ లేదా అని అడగచ్చు. కాదనటంలేదు. చిత్రానికి పేరు బాగున్నంత మాత్రాన చిత్రం విజయవంత మవుతుం దనీ లేక చిత్రం పేరు బాగోక పోయినంత మాత్రాన అపజయం పొందుతుందనీ కాదు చెప్పటం. చిత్రానికి చెత్త టైటిల్ పెడితే అది చిత్ర పరాజయానికి కొద్దో గొప్పో కారణం అని మాత్రమే చెప్పుతున్నాను. అలాగే చిత్రానికి మంచి టైటిల్ పెడితే అది చిత్ర విజయానికి కొంత దోహదకారి అని చెప్పక తప్పదు. సాధారణంగా చిత్రానికి పేరు బాగుంటే ప్రేక్షకులు ఉత్సాహం చూపిస్తారు. ఉదాహరణకి ప్రేక్షకులు 'ప్రేమ్‌నగర్' ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తారు గాని 'రైతు కుటుంబం' గూర్చి తలవను గూడా తలవరు!. వారానికి నాలుగు చిత్రాలు విడుదలవుతున్న ఈ రోజుల్లో ప్రతి చిత్రానికీ మంచి టైటిల్ దొరకటం కష్టమే. కాని నిర్మాతలు కొంత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, జాగ్రత్తగా ఆలోచించి టైటిల్ నిర్ణయించాలి. అంతేగాని చిత్రం పూర్తి చేసి ఏదో ఒక పేరు తగిలించి వూళ్ళ మీదికి వదిలితే లాభం లేదు. నిర్మాతలు ఎన్ని ప్రకటనలు చేసినా, ఎంతో పబ్లిసిటీ చేయించినా, చిత్రానికి పేరు బాగోక పోతే బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. ఈ మధ్య కొందరు నిర్మాతలు తమ చిత్రాలకి పరమ చెత్త టైటిల్స్ పెడుతున్నారు. చిత్రకళా వారి చిత్రానికి 'ఎంకి-నాయుడు బావ' అట టైటిల్. ఎవడన్నా చూస్తాడా ఆ చిత్రాన్ని? రవీంద్రా వారి చిత్రాలకి 'సిసింద్రీ చిట్టిబాబు' అని నామకరణం చేసారు. ఏమన్నా అర్థం వుందా ఆ పేరుకి? రాజ్యం వారి చిత్రం పేరు 'రంగేళీ రాజా'! రంగేళీరాజా, బోడిగుండు రాజా యివా చిత్రాలకు నిర్ణయించవలసిన పేర్లు? అలాగే లక్ష్మీ కళా చిత్ర వారి 'రైతుబిడ్డ' నవ భారత్ వారి 'రైతు కుటుంబం' టైటిల్స్ ఏమీ బాగోలేదు. సుభాషిణీ వారి చిత్రానికి 'అదృష్ట జాతకుడు' అని పేరు పెట్టారు. ఎంతో చక్కగా వుంది యీ టైటిల్. అలాగే విశ్వభారతీ వారి 'శ్రీమంతుడు' మాధవీ వారి 'సుపుత్రుడు' పేర్లు మధురంగా వున్నాయి. ఏ చిత్రానికైనా గుర్తింపు చిత్రం యొక్క పేరును బట్టి వస్తుందనటం నిర్వివాదాంశం. ఏమైనా ఒక్కటి మాత్ర నిజం. నిర్మాతలు తమ చిత్రాలకు నిర్ణయించిన పేర్లు చిత్రవిజయానికి తోడ్పడక పోయినా, చిత్రం పరాజయానికి ముద్ర వేస్తాయని మాత్రం చెప్పక తప్పదు. —జి. జగన్మోహన్-గుంటూరు.



ఒక మంచి చిత్రం జాతినిస్పందించే చిత్రం తియ్యాలన్న దుగ్ధ బయలుదేరింది శ్రీ ఎస్. భావనారాయణలో. చూద్దాం— గౌరీశేషు కంబైన్స్ బేనరుపై తయారౌతున్న చిత్రం ఎలా ఉంటుందో!!

గమనిక

పోష్టల్ సౌకర్యాల దృష్ట్యా కాగడా యీ సంచికనుంచి 1-15 తేదీల్లో గాక 5-20 తేదీల్లో విడుదల చేయడానికి నిశ్చయించాం. పత్రిక విడుదలలో వస్తున్న ఆలస్యాన్ని కవరు చేసుకుందుకు కూడా యిది ఎంతైనా ఉపకరిస్తుంది అని ఏజంట్లూ పాఠకులూ గ్రహించగలరు. యీ సంచిక పార్సిల్స్ చేరిన వెంటనే వచ్చే సంచికకు ఏజంట్లు పైకం పంపగలరు. ఆలస్యంగా చేరే ఆర్డర్లకు కాపీలు లభ్యం కావు.

సం॥ చందా 12 రూపాయలు

కాగడా: మద్రాసు-17.

(4 వ పేజీ తరువాయి)

న్యాయానికి ఆమె నిశ్చేష్టురాలు కానక్కర లేదు. ఎందువల్లనంటే ముద్దొచ్చి నప్పుడు చంకనెక్కమని తమకు అనుకూలత యున్నప్పుడు, తమను అభిమానించే వాళ్ళు యున్నప్పుడు పారితోషకం పెంచుకోక పోతే అలనాడు అంజలీ రామారావు నాగేశ్వరరావు అదిగాగలవారు ఆర్జించినట్టుగా ఆర్జించాలంటే ఈ తరానికి చెందిన శోభన్ బాబుకు కృష్ణకు హరనాథ్‌కు సాధ్యమా!

నిర్మాతలు అందరిని సమాన దృష్టితో చూడరు. అలభ్యమై, సంకట పరిస్థితి ఏర్పడితే తప్ప ఒక్క రూపాయను వట్టినే వదలరు. ప్రముఖుల మర్యాదలకు వేనకు వేలు కర్చుచేసే వారు సామాన్యుల కనీసావసరాలను సమకూర్చేందుకు ఆలోచించను కూడా ఆలోచించరు. అటువంటప్పుడు స్థాయి పెంచుకుని, అన్నిటా ఆరాటం పెంచుకుని అతస్థు పెంచుకుని అందరికి మల్లేనే ఉన్నత పథాలకు చేరుకోసాలని శోభన్ బాబు, కృష్ణ, హరనాథ్ రామకృష్ణ అదిగాగలవారు ప్రయత్నించుటలో తప్పేమున్నది! (రూపవాణి)

ఆ నాటి సుశీలకూ నేటి సుశీలకూ ఎంత తేడా!



ఇది మగవాళ్ళకి అర్థంగాని కొత్త సంజ్ఞేమీ కాదుగాని జ్యోతిలక్ష్మి చూపించడంలోనే కొత్త సంగతులు గుబాళిస్తున్నాయి. పి. ఎన్. ఆర్ వారి "రౌడీలకు రౌడీలు"లో యిలా కూడా కవ్వించబోతోంది!

ఇప్పటికైనా మేలుకోక పోతే ఉన్న గౌరవం కోలుపోతుంది:

తెలుగు చిత్రసీమలో తొలుదొల్త పేరొందదగ గాయనీమణి శ్రీమతి పి. సుశీల. ఆమె పాడిన పాటలే అందుకు నిదర్శనము ఆమె గానంలో వెరైటీ, హావభావ ప్రకటనలో రసానుభూతి నాయికా స్వర అనుకరణములు మనకు తేటతెల్లమగును. ఆమె అన్ని రసాలలోను, అన్నిభావాల జోడించి మేళవించి పాడగల మేటి. ఆమె ఎలా త్రిప్ప గలిగితే అలా తిరిగే స్వరముండటము ఆమె పూర్వజన్మ సుకృతము. చిన్న పిల్లలకు కూడా స్వరమును ఎరువిచ్చి, పాడటంలో ఆమె స్వరలాలిత్యము నిరుపమానము. ఉదాహరణ చెంచులక్ష్మి చిత్రంలోని "పాలకడలిపై శేషతల్పమున పవళించేవా దేవా!...." భక్త ప్రహ్లాదలోని "కనులకు వెలుగువు నీవే కాదా!......." మొదలగునవి. తర్వాత లవకుశలో శ్రీమతి పి. లీలతో పాడిన రామాయణ గానములు "శ్రీరాముని చరితమును తెలిపెదమమ్మా" మొదలగునవి. పై పాటలలో భక్తి రసమును పూర్తిగా జోడించి భక్తి పారవశ్యమున ఓలలాడింప జేసినది. సతీసక్కుబాయిలోని "జయ పాండురంగ ప్రభో విఠలా!...." మొదలగు పాటలు కూడా ఉదాహరణలు.

ఆమె పాడిన "జోహారు శిఖి పింఛ మౌళీ...." "నీలమోహనా రారా...." మొదలగు నృత్య సంగీత గీతాలు మధుమధురమైనవి.

"పాడవేల రాధిక...." "ఏనాటికైనా ఈ మూగవీణ...." "మా యిలవేలుపు నీవేనయ్యా...." "వచ్చాడమ్మా నీదైవము...." "నీపేరు తలచినా చాలు...." "అందాల పసిపాప...." "మంగళ గౌరి మము కన్న తల్లి...." "మనసే అందాల బృందావనం...." "మదిలో వీణలు మ్రోగే...." "తల్లివి నీవె తండ్రివి నీవె వెంకట రమణ...." "పిల్లలు దేవుడు చల్లనివారె...." "కోడి ఒక కోనలో...." "హరి రిహ ముగ్ధ వధూనికరే...." ఎన్ని దశాబ్దాలు గడచినా మరపురానివి ఆమె పాడిన మనోజ్ఞమైన పాటలెన్నో ఆంధ్రుల హృదయ సౌధాలలో శాశ్వత స్థానాన్ని సంపాదించు కొన్నవంటే అతిశయోక్తి గాదు. సుశీల కేవలం తెలుఁగు పాటలే కాక దాదాపు అన్ని భాషలలోను పాడుతు అందరి హృదయాలలో మెదులుతూ తమిళ చిత్ర రంగంనుంచి "అఖిల భారత ఉత్తమ గాయని"గా ఖ్యాతి సంపాదించిందంటే ప్రతి ఆంధ్రుడూ గర్వించదగ్గ విషయము. ఇంతటి ఉత్తమ గాయని ఇప్పుడు పాడుతున్న పాటలు చూస్తుంటే ఆమెపై కోపము జాలి ఆవేదనా కలుగుతున్నవి. అంతటి ఉత్తమ గాయనిమీద ఇప్పటివరకున్న గౌరవాభిమానాలు "కరి మ్రింగిన వెలగ పండు" మాదిరిగా నానాటికి తగ్గిపోతున్నవి. ఏనోటవిన్నా సుశీలయేనా ఈ పాటలు పాడింది! ఖర్మ! అనే!!

తెలుఁగు చిత్ర రంగంలో ఏ క్లాసు పాటలు, ఏ వెరైటీకి ఆ వెరైటి పాటలు పాడే గాయనిలు ఉన్నారు. ఎక్కువగా నాయిక పాటలు శ్రీమతి సుశీల, భక్తి పాటలు లీల, హాస్యం పాటలు జమునారాణి, స్వర్ణలత, జానకి (కొన్ని). ఉపనాయిక పాటలు' వసంతి, కాంపిటిషన్ నృత్య గీతలు సుశీల-లీల సుశీల జానకి పాడుతున్నారు.

క్లబ్ డాన్సులు, సెక్సీ పాటలు నగ్న శృంగారం పాటలకు ఎల్. ఆర్. ఈశ్వరి దిట్ట. ఇప్పుడు సుశీలకూడా యీ వెరైటీ పాటలు పాడటంలో మేటి అనిపించు కొంటున్నది. అన్ని హావభావ ప్రకటనలలోనూ. "ఈశ్వరి"ని అనుకరిస్తున్నది! ఎల్. ఆర్. ఈశ్వరికంటే తానేమి తక్కువ అన్నట్లు, ఆమె అనవసరం నేనున్నాను అంటున్నట్లు పేరు పాడుచేసుకుంటున్నది.

ఆమె పాటలలో సున్నిత శృంగారపు యుగళ గీతాలు, సోలోలు ఎన్నో వున్నవి. "తీపిగా ఉందని పంచదారని చెడ బొక్కితే మొహము మొత్తినట్లు" వింటున్నారు గదా అని యిలా అసభ్య గీతాలు పాడితే రాను రాను యీ గౌరవం కూడా పోగొట్టుకుంటుంది ప్రజల్లో!

సుశీల పాడిన సెక్సీ పాటలలో కొన్ని "తాకినచోట ఎంతో చల్లదనం........" కొమ్మ కొమ్మ కలసినచోట నువ్వే...." "మరదలా బుల్లి మరదలా—" "వగ కాడ బిగువేలరా...." "సోగ్గాడే చిన్ని నాయినా...." "రారా కౌగిలి చేర రారా దొర...." "ఓరచూపు చూడకముందె.... ఎర్రని పెదవులు ఎర్రని బుగ్గలు ఏకం ఔనని పులకించె...." "తాళలేని తాప మాయెసామి నా సామి! ఉల్లిపూల పడవ గట్టిమాఁవ" మొదలగునవి ధర్మదాతలోని "హల్లో ఇంజనియర్........" "పాటల్లో ఎల్. ఆర్. ఈశ్వరి అనుకరణ చాల ఉన్నవి.

ఇక లేబర్ శృంగార గీతాలలో "చిన్న దాన్నిరా నే చిన్న దాన్నిరా...." "ఇంద ఇంద తీసికో...." "అట్లాగె ఉంటాది ఓ లబ్బి...." "పైట జారితేముంది కొంటె బుల్లోడా!...." గుర్రమెక్కి పోతున్న ఎర్ర బుగ్గల చిన్నోడ కుర్రదాని సంగతేమిరా...." "పిల్లకు పిల్లకు ఏమిటే ఈ వొళ్లంత తృళ్లింత లేమిటే...." "కన్నె పిల్ల అనగానె అందరికి అలుసె....పైట లాగివేసె నీపైట లాగివేసె...." మొదలగున వెన్నో!

"నువ్వు నేను ఇంకెవ్వరు లేరు...." "తాజాగ ఉందిలే సరోజ అందుకోవాలి.... చెక్కిలిమీద చెక్కిలి చేర్చి చుక్కలు చూడాలి..." "మొక్క జొన్న తోటలో..." అలా వుంటే యెలా...." "ము ము ము ముద్దంటే చేదా...." చక్కని పిల్లా పక్కని వుంది...." పడిన ముద్ర చెరిగి పోదు రా వన్నె కాడ ..." "కాలువేశావా కాటు వేస్తాను...." • • •

"మనసు ఉయ్యాల తనువు జంపాల.." మధువు కావాలా లేక మగువ కావాలా లేక మధువు మగువ కావాలా...."

"వయసు సొగసు నీదేలే...." ఇలాటివే చాలావున్నాయి.

ఆమె పూర్వం శృంగార గీతాలను పాడ లేదా అంటే పాడలేదనను కాని యిప్పటి సాహిత్యం కంటె అప్పటి సాహిత్యం ఉన్నత ప్రమాణాలలో ఉన్నది. ఇటువంటి తుచ్ఛపు హైన్యమైన శృంగారం అప్పటి పాటల్లోలేదు. ఏదైనా లిమిట్స్‌లో ఉంటేనే అందంగా వుంటుంది. ఎక్కువైతే వెగటిస్తుంది. సుశీలను అశేష ఆంధ్ర ప్రజలూ ఎంత గొప్పగా ఏ నోటితో కీర్తించేవారో ఆ నోటితోనే ఇప్పుడు యింతగా విమర్శిస్తున్నారు.

మా అభిమాన గాయని శ్రీమతి పి. సుశీల నేను పైన ఉదహరించిన అసభ్య అశ్లీల, ద్వంద్వార్థములు స్ఫురించే నగ్న శృంగార గీతాలు పాడ కుండా ఉండటానికి ప్రయత్నించి ఆచరణలో పెట్టి మా హృదయంలో ఆమెకుగల స్థానాన్ని (గౌరవం) కలకాలం నిలుపుకొనగలరని ఆశిస్తున్నాను.

—కె. పి. ఆనంద్.

ఆ నాటి సుశీలకూ నేటి సుశీలకూ ఎంత తేడా!

ఇప్పటికైనా మేలుకోకపోతే ఉన్న గౌరవం కోలుపోతుంది:



ఇది మగవాళ్ళకి అర్థంగాని కొత్త సంజ్ఞేమీ కాదుగాని జ్యోతిలక్ష్మి చూపించడంలోనే కొత్త సంగతులు గుబాళిస్తున్నాయి. పి. ఎస్. ఆర్ వారి "రౌడీలకు రౌడీలు"లో యిలా కూడా కవ్వించబోతోంది!

తెలుఁగు చిత్రసీమలో తొలుదొల్త పేర్గాంచదగ్గ గాయనీమణి శ్రీమతి పి. సుశీల. ఆమె పాడిన పాటలే అందుకు నిదర్శనము ఆమె గానంలో వెరైటీ, హావభావ ప్రకటనలో రసానుభూతి నాయికా స్వర అనుకరణములు మనకు తేటతెల్లమగును. ఆమె అన్ని రసాలలోను, అన్నిభావాలు జోడించి మేళవించి పాడగల మేటి. ఆమె ఎలా త్రిప్ప గలిగితే అలా తిరిగే స్వరముండటము ఆమె పూర్వజన్మ సుకృతము. చిన్న పిల్లలకు కూడా స్వరమును ఎరువిచ్చి, పాడటంలో ఆమె స్వరలాలిత్యము నిరుపమానము. ఉదాహరణ చెంచులక్ష్మి చిత్రంలోని "పాలకడలిపై శేషతల్పమున పవశించేవా దేవా!...." భక్త ప్రహ్లాదలోని "కనులకు వెలుగువు నీవే కాదా!........" మొదలగునవి. తర్వాత లవకుశలో శ్రీమతి పి. లీలతో పాడిన రామాయణ గానములు "శ్రీరాముని చరితమును తెలిపెదమమ్మా" మొదలగునవి. పై పాటలలో భక్తి రసమును పూర్తిగా జోడించి భక్తి పారవశ్యమున ఓలలాడింప జేసినది. సతీసక్కుబాయిలోని "జయ పాండురంగ ప్రభో విఠలా!...." మొదలగు పాటలు కూడా ఉదాహరణలు.

ఆమె పాడిన "జోహారు శిఖి పింఛమౌళి...." "నీలమోహనా రారా...." మొదలగు నృత్య సంగీత గీతాలు మదుమధురమైనవి.

"పాడవేల రాధిక...." "ఏనాటికైనా ఈ మూగవీణ...." "మా యిలవేలుపు నీవేనయ్యా...." "వచ్చాడమ్మా నీదైవము...." "నీపేరు తలచినా చాలు...." "అందాలా పసిపాప...." "మంగళ గౌరి మము కన్న తల్లి ...." "మనసే అందాల బృందావనం........" "మదిలో వీణలు మ్రోగే...." "తల్లివి నీవె తండ్రివి నీవె వెంకట రమణ...." "పిల్లలు దేవుడు చల్లనివారె...." "కోడి ఒక కోనలో ...." "హరి రిహ ముగ్ధ వధూనికరే...." ఎన్ని దశాబ్దాలు గడచినా మరపురానివి ఆమె పాడిన మనోజ్ఞమైన పాటలెన్నో ఆంధ్రుల హృదయ సౌధాలలో శాశ్వత స్థానాన్ని సంపాదించుకొన్నవంటే అతిశయోక్తి గాదు. సుశీల కేవలం తెలుఁగు పాటలే కాక దాదాపు అన్ని భాషలలోను పాడుతు అందరి హృదయాలలో మెదులుతూ తమిళ చిత్ర రంగంనుంచి "అఖిల భారత ఉత్తమ గాయని"గా ఖ్యాతి సంపాదించిందంటే ప్రతి ఆంధ్రుడూ గర్వించదగ్గ విషయము. ఇంతటి ఉత్తమ గాయని ఇప్పుడు పాడుతున్న పాటలు చూస్తుంటే ఆమెపై కోపము జాలి ఆవేదనా కలుగుతున్నవి. అంతటి ఉత్తమ గాయనిమీద ఇప్పటివరకున్న గౌరవాభిమానాలు "కరి మ్రింగిన వెలగ పండు" మాదిరిగా నానాటికి తగ్గిపోతున్నవి. ఏనోటవిన్నా సుశీలయేనా ఈ పాటలు పాడింది! ఖర్మ! అనే!!

తెలుఁగు చిత్ర రంగంలో ఏ క్లాసు పాటలు, ఏ వెరైటీకి ఆ వెరైటి పాటలు పాడే గాయనిలు ఉన్నారు. ఎక్కువగా నాయిక పాటలు శ్రీమతి సుశీల, భక్తి పాటలు లీల, హాస్యం పాటలు జమునారాణి, స్వర్ణలత, జానకి (కొన్ని). ఉపనాయిక పాటలు' వసంతి, కాంపిటిషన్ నృత్య గీతలు సుశీల-లీల సుశీల జానకి పాడుతున్నారు.

క్లబ్ డాన్సులు, సెక్సీ పాటలు నగ్న శృంగారం పాటలకు ఎల్. ఆర్. ఈశ్వరి దిట్ట. ఇప్పుడు సుశీలకూడా యీ వెరైటీ పాటలు పాడటంలో మేటి అనిపించుకొంటున్నది. అన్ని హావభావ ప్రకటనల లోనూ."ఈశ్వరి"ని అనుకరిస్తున్నది! ఎల్. ఆర్. ఈశ్వరికంటే తానేమి తక్కువ అన్నట్లు, ఆమె అనవసరం నేనున్నాను అంటున్నట్లు పేరు పాడుచేసుకుంటున్నది.

ఆమె పాటలలో సున్నిత శృంగారపు యుగళ గీతాలు, సోలోలు ఎన్నో వున్నవి. "తీపిగా ఉందని పంచదారని చెడ బొక్కితే మొహము మొత్తినట్లు" వింటున్నారు గదా అని యిలా అసభ్య గీతాలు పాడితే రాను రాను యీ గౌరవం కూడా పోగొట్టుకుంటుంది ప్రజల్లో!

సుశీల పాడిన సెక్సీ పాటలలో కొన్ని "తాకినచోట ఎంతో చల్లదనం........" కొమ్మ కొమ్మ కలసినచోట నువ్వే...." "మరదలా బుల్లి మరదలా—" "వగ కాడ బిగువేలరా...." "సోగ్గాడే చిన్ని నాయినా...." "రారా కౌగిలి చేర రారా దొర...." "ఓరచూపు చూడకముందె.... ఎర్రని పెదవులు ఎర్రని బుగ్గలు ఏకం జౌనని పులకించె...." "తాళలేని తాప మాయెసామి నా సామి! ఉల్లిపూల పడవ గట్టిమాఁవ" మొదలగునవి ధర్మదాతలోని "హల్లో ఇంజనియర్........" "పాటల్లో ఎల్. ఆర్. ఈశ్వరి అనుకరణ చాల ఉన్నవి.

ఇక లేబర్ శృంగార గీతాలలో "చిన్న దాన్నిరా నే చిన్న దాన్నిరా...." "ఇంద ఇంద తీసికో...." "అట్లాగె ఉంటాది ఓ లబ్బి...." "పైట జారితేముంది కొంటె బుల్లోడా!...." గుర్రమెక్కి పోతున్న ఎర్ర బుగ్గల చిన్నోడ కుర్రదాని సంగతేమిరా...." "పిల్లకు పిల్లకు ఏమిటే ఈ వొళ్ళంత తుళ్ళింత లేమిటే...." "కన్నె పిల్ల అనగానె అందరికి అలుసె....పైట లాగివేసె నీపైట లాగివేసె...." మొదలగున వెన్నో!

"నువ్వు నేను ఇంకెవ్వరు లేరు...." "తాజాగ ఉందిలే సరోజ అందుకోవాలి.... చెక్కిలిమీద చెక్కిలి చేర్చి చుక్కలు చూడాలి..." "మొక్క జొన్న తోటలో..." అలా వుంటే యెలా...." "ము ము ము ముద్దంటే చేదా...." చక్కని పిల్లా పక్కని వుంది...." పడిన ముద్ర చెరిగి పోదు రా వన్నె కాడ ..." "కాలు వేశావా కాటు వేస్తాను...." • • •

"మనసు ఉయ్యాల తనువు జంపాల.." మధువు కావాలా లేక మగువ కావాలా లేక మధువు మగువ కావాలా...."

"వయసు సొగసు నీదేలే...." ఇలాటివే చాలావున్నాయి.

ఆమె పూర్వం శృంగార గీతాలను పాడలేదా అంటే పాడలేదనను కాని యిప్పటి సాహిత్యం కంటె అప్పటి సాహిత్యం ఉన్నత ప్రమాణాలలో ఉన్నది. ఇటువంటి తుచ్ఛపు హైన్యమైన శృంగారం అప్పటి పాటల్లోలేదు. ఏదైనా లిమిట్స్‌లో ఉంటేనే అందంగా వుంటుంది. ఎక్కువైతే వెగటిస్తుంది. సుశీలను అశేష ఆంధ్ర ప్రజలూ ఎంత గొప్పగా ఏ నోటితో కీర్తించేవారో ఆ నోటితోనే ఇప్పుడు యింతగా విమర్శిస్తున్నారు.

మా అభిమాన గాయని శ్రీమతి పి. సుశీల నేను పైన ఉదహరించిన అసభ్య అశ్లీల, ద్వంద్వార్థములు స్ఫురించే నగ్న శృంగార గీతాలు పాడ కుండా ఉండటానికి ప్రయత్నించి ఆచరణలోపెట్టి మా హృదయంలో ఆమెకుగల స్థానాన్ని (గౌరవం) కలకాలం నిలుపుకొనగలరని ఆశిస్తున్నాను.

—కె. పి. ఆనంద్.

KAGADA 20—5—71 R. N. 8223/57 Regd. No.M. 7567

కాగడా

సి. ఎస్. రావుకు తిరిగి యం. ఎస్. రెడ్డి రిప్లయ్!

గాయని సుశీలకు ఒక ప్రేక్షకుని హెచ్చరిక:

కొత్త తారల కంటె పాతపొంగుల అంజలే బెటర్

నాగేశ్వర్రావు సృష్టించిన సరికొత్త కాంప్లికేషన్

ఎ. ఎన్ .ఆర్. మీద రామారావు గడుసుదనం:



అప్పుడప్పుడు చూస్తాం వెండి తెరమీద యిలాటి యీడూ జోడూ అయిన జంటల్ని! సాగర్ వారి 'భాగ్యవంతుడు'లో యింత నిండు జంట కనిపిస్తుందట మనకు!

ఆహ్వానాలకు విలువ లేదట:

నాగేశ్వర్రావు వ్యక్తిగత లేఖలు!

KAGADA 20—5—71 R. N. 8223/57 Regd. No.M. 7567

కాగడా

సి. ఎస్. రావుకు తిరిగి యం. ఎస్. రెడ్డి రిప్లయ్!

గాయని సుశీలకు ఒక ప్రేక్షకుని హెచ్చరిక:

కొత్త తారల కంటె పాతపొంగుల అంజలే బెటర్

నాగేశ్వరరావు సృష్టించిన సరికొత్త కాంప్లికేషన్

ఎ. ఎన్. ఆర్. మీద రామారావు గడుసుదనం:



అప్పుడప్పుడు చూస్తాం వెండి తెరమీద యిలాటి యీడూ జోడూ అయిన జంటల్ని! సాగర్ వారి 'భాగ్యవంతుడు'లో యింత నిండు జంట కనిపిస్తుందట మనకు!

ఆహ్వానాలకు విలువ లేదట:
నాగేశ్వరరావు వ్యక్తిగత లేఖలు!